జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 17 ఆగస్టు 2025 | సంపుటి: 18 | సంచిక: 162 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , శ్రావణ మాసము , దక్షణాయణము , వర్ష రుతువు , సూర్యోదయం : 06:06 AM , సూర్యాస్తమయం : 06:41 PM. దిన ఆనందాది యోగము : వజ్ర యోగము , ఫలితము:దృఢ సంకల్పముతో కార్యజయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com


## నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

### రేపు ప్రధాని మోడీతో భేటీ

న్యూఢిల్లీ,ఆగస్టు16(ప్రజాజ్యోతి): భారత వ్యోమగామి, గ్రూప్ కెప్టెన్ శుభాన్షు శుక్లా స్వదేశానికి బయల్దేరారు. నేడు భారత్‌లో ల్యాండ్ కానున్నారు. సోమవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని శుభాన్షు కలిసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. కాగా,

మిగతా1 2లో..

## క్రమశిక్షణా కమిటీకి రాజగోపాల్ వ్యవహారం

### కాంగ్రెస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్

హైదరాబాద్,ఆగస్ట్16(ప్రజాజ్యోతి): మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారం క్రమశిక్షణా కమిటీ చూసుకుంటుందని, ఆయన ఏ ఉద్దేశంతో అన్నారో తెలుసుకుంటామని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు.

మిగతా 2లో..



## అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

- సరదాగా మాట్లాడుకున్న ట్రంప్,పుతిన్
- సైనిక దర్పంతో ప్రదర్శించిన ట్రంప్

వాషింగ్టన్,ఆగస్ట్16(ప్రజాజ్యోతి): ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించడమే లక్ష్యంగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో భేటీ అయ్యారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. అలాస్కా వేదికగా జరిగిన ఈ అరుదైన సమావేశం

మిగతా 12లో..

# ఉద్యమకారులనుకునే వాళ్లకు వేలకోట్లు ఎక్కడివి?

- అసలైన ఉద్యమకారులు తాము ఉద్యమకారులమని చెప్పుకోలే
- కొందరు గాలి ప్రణాళికలతో దేశాన్ని ఏలాలని చూశారు
- వ్యక్తిగత కక్షలకోసం రాజకీయాలు వాడుకునే స్థాయిలో లేను
- అందెశ్రీ హసిత భాష్పాలు పుస్తకావిష్కరణలో సీఎం రేవంత్



హైదరాబాద్,ఆగస్టు16(ప్రజాజ్యోతి): తెలంగాణ ఉద్యమంలో ఆనాటి నుంచినేటి వరకు ...అసలైన ఉద్యమకారులు ఎవరు కూడా తాము ఉద్యమకారుణ్ణి అని చెప్పుకోలేదని, కొద్ది మంది ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకి టీవీలు, పేపర్లు, వేల కోట్లు ఎక్కడి నుంచి వచ్చాయో తనకు అర్థం కావడం లేదని సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. కొందరు గాలికి అనుకూలంగా ప్రణాళికలు వేసుకుని, దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో తెలంగాణ పేరు, పేగు బంధాన్ని తెంచుకున్నారని పరోక్షంగా కెసిఆర్‌ను ఉద్దేశించి అన్నారు. తాను ఎవరిని కూడా శత్రువుగా చూడనని, తాను శత్రువుగా చూడాలంటే వాళ్లకు స్థాయి ఉండాలని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రముఖ కవి అందెశ్రీ రచించిన హసిత భాష్పాలు పుస్తకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సమాజం కవులకు, పోరాటానికి స్ఫూర్తినిచ్చిన గడ్డ అని అన్నారు. ఉద్యమంలో ప్రజలకు స్ఫూర్తిగా

మిగతా 2లో..

## పోలవరంను కూలవరం అనగలరా?

### అక్కడో నీతి.. ఇక్కడో నీతా
### కాళేశ్వరంను ఎందుకు రిపేర్ చేయరు
### బీజేపీ, కాంగ్రెస్‌ల తీరుపై మండిపడ్డ కేటీఆర్



హైదరాబాద్,ఆగస్ట్16(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా? అని బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఆయన పలు ప్రశ్నలు సంధించారు. ఎన్నికల వేళ అనుమానాస్పదంగా కుంగిన మేడిగడ్డ పిల్లర్లపై విమర్శలు చేస్తున్నారు. 24 గంటల్లో భాజపా నేతలు ఎన్డీఎస్ఏను దించి భారత రాష్ట్ర సమితిపై బురదజల్లారు. కొట్టుకుపోయిన పోలవరం కాఫర్ డ్యామ్‌పై భాజపా నేతలు మౌనంగా ఉన్నారు. పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించట్లేదా అని ప్రశ్నించారు. మేడిగడ్డలో 2 పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్, భాజపా నేతలకు పోలవరాన్ని కూలవరం అనే ధైర్యం ఉందా అని కేటీఆర్ ప్రశ్నించారు.జాతీయ హోదా ఇచ్చి మరీ..

## శ్రీసత్యసాయి జిల్లాలో ఉగ్ర కదలికలతో ఉలిక్కిపాటు

- ధర్మవరంలో నూర్ మహ్మద్ షేక్ అరెస్ట్
- జేషే మహ్మద్ ఉగ్రవాదులతో లింకులు
- అరెస్ట్ చేసి జైలుకు తరలించిన పోలీసులు

శ్రీసత్యసాయి,ఆగస్టు16(ప్రజాజ్యోతి): జిల్లా కేంద్రంలో ఉగ్ర కదలికలతో తెలుగు రాష్ట్రాలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డాయి. అయితే.. ఇప్పటికే ఉగ్రవాది నూర్ మహమ్మద్ షేక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

మిగతా 2లో..

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### సమీక్షా సమావేశంలో మంత్రులు పొన్నం, తుమ్మల

హైదరాబాద్,ఆగస్టు16(ప్రజాజ్యోతి): జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని, అందుకు తగిన విధంగా పార్టీ శ్రేణులు సమాయత్తం కావాలని రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. అభ్యర్థి ముఖ్యం కాదని, అది పార్టీ చూసుకుంటుందని అన్నారు. మనమంతా ఐక్యంగా పోరాడి కాంగ్రెస్ సత్తా చాటాలని అన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ బూత్ ఇన్‌ఛార్జ్‌లు, ముఖ్య నేతలతో మంత్రులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. ఎర్రగడ్డ డివిజన్‌లో నేతలంతా ఐక్యంగా పని చేయాలని, అభ్యర్థి ఎవరైనా కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్ బూత్ కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు- చేసుకోవాలన్నారు. ఎర్రగడ్డ డివిజన్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరిస్తామన్నారు. బూత్‌ల వారీగా డివిజన్‌లో ఉన్న 46 బూత్‌ల పరిధిలో సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తామని వివరించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తే అది రాష్ట్ర అభివృద్ధికి సంకేతం అవుతుందన్నారు.



## లాపతా ఓట్ అంటూ రాహుల్ పోస్ట్

- నిమిషం నిడివితో ఎక్స్‌లో వీడియో
- నేటినుంచి బీహార్‌లో ఓట్ అధికార్ యాత్ర
- సెప్టెంబర్ 1 వరకు బీహార్ రాహుల్ పర్యటన

న్యూఢిల్లీ/పాట్నా,ఆగస్ట్16(ప్రజాజ్యోతి): ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్వూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఎన్నికల సంఘం బీహార్‌లో చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు వ్యతిరేకంగా, ప్రజల ఓటు- హక్కుపై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆదివారం 'ఓటు- అధికార్ యాత్ర'ను చేపట్టనున్నట్లు


మిగతా 2లో..

# అప్రమత్తంగా ఉండండి

- తెలంగాణకు భారీ వర్షసూచన
- వర్షాలతో పొంగిపొర్లుతున్న వాగులు వంకలు
- ఆదిలాబాద్ జిల్లాలో దంచికొడుతున్న వానలు
- భద్రాచలం వద్ద పెరుగుతున్న గోదావరి
- కిన్నరసానికి భారీగా వరదనీరు చేరిక
- శ్రీరాం సాగర్‌కు భారీగా వరదనీరు
- జలకళ సంతరించుకున్న ప్రాజెక్ట్

హైదరాబాద్,ఆగస్ట్16(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలోని నాలుగు జిల్లాలకు భారత వాతావరణ విభాగం ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. అతి భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. తెలంగాణలో భారీవర్షాలు కురుస్తున్నాయి. వారం రోజులుగా కురిసిన వర్షాలకు వాగులు.. వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో ఉద్యోగస్తులు వర్క్ ఫ్రం హోం చేస్తున్నారు. అవసరమైతే తప్ప జనాలను బయటకు రావద్దని హెచ్చరిస్తున్నారు. జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలకు ఐఎండీ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. మరో పదకొండు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్ జారీ చేసింది. మిగతా జిల్లాలకు ఎల్లో అలెర్ట్ జారీ చేసి.. మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈదురు గాలులు, ఉరుములు మెరుపులతో కూడిన వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉంది. అల్పపీడన ప్రభావంతో రాష్ట్రంలో 3రోజుల పాటు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఇదిలావుంటే ఆదిలాబాద్ జిల్లాలో కుండపోతగా వర్షం కురుస్తున్నది. జిల్లాలోని పలు జిల్లాల్లో

మిగతా 2లో..



## పాక్ వరద మృతులు 321కి చేరిక

లాహోర్,ఆగస్ట్16(ప్రజాజ్యోతి): పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని పలు ప్రాంతాల్లో వరదలకు మృతి చెందిన వారి సంఖ్య 321కు చేరుకుంది. ఈ విషయాన్నిఅక్కడి అధికారులు వెల్లడించారు. గల్లంతయిన వారి కోసం గాలిస్తున్నారు. గత మూడు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఆకస్మిక వరదల కారణంగా రెండు రోజుల్లోనే 321 మంది మరణించినట్లు- అధికారులు వెల్లడించారు. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోనే 307 మంది చనిపోయినట్లు- ఆ రాష్ట్ర విపత్తు

మిగతా 12లో..

## రేవంత్ తీరుతో నిర్మాణరంగం కుదేలు

### కేసీఆర్ వైభవం కల్పిస్తే.. రేవంత్ దెబ్బతీసారు
### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దాసోజ్ శ్రవణ్ విమర్శలు

హైదరాబాద్, ఆగస్టు16(ప్రజాజ్యోతి) :తెలంగాణలో నిర్మాణ రంగం కుదేలవటానికి ముఖ్య కారణం రేవంత్ రెడ్డి అని దాసోజు శ్రవణ్ ఆరోపించారు. బ్రాండ్

మిగతా 12లో..

## మేడిగడ్డను కూల్చే కుట్రలు

### కేసు నమోదయినా ఎందుకు పురోగతి లేదు
### సీబీఐ విచారణ జరిపిస్తే నిజాలు వెల్లడవుతాయి
### బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్



హైదరాబాద్,ఆగస్టు16(ప్రజాజ్యోతి): కాళేశ్వరం ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపయోగంగా పెట్టిందని బిఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆరోపించారు. కావాలనే అక్కడ రిపేర్లు చేయకుండా, నీటిని ఎత్తపోయకుండా పడావుపెట్టారని అన్నారు. మేడిగడ్డ ఆనకట్ట వద్ద శబ్దాలు వినిపించాయని ఏఈఈ రవికాంత్ ఫిర్యాదు చేశారని, అక్టోబర్ 2023, 21న సాయంత్రం 6.30 గంటలకు మహదేవ్‌పూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైందని గుర్తు చేశారు. అసాంఘిక శక్తులు ఉన్నాయని ఏఈఈ ఫిర్యాదుతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు- చెప్పారు. అయినప్పటికీ.. ఈ కేసు విచారణపై ఎలాంటి పురోగతి లేదన్నారు. పేలుళ్లు జరిగిన ప్రాంతాన్ని సీజ్ చేసి,

మిగతా 12లో..

# సంపాదకీయం

## రక్తి కట్టని నేతల రాజకీయ డ్రామాలు !

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడివడ్డాక లెక్కలు తీస్తే రెండు రాష్ట్రాల్లోనూ అప్పులు విపరీతంగా పెరిగాయి. ఒకరిపై ఒకరు బురదజల్లుకుంటున్నారే తప్ప..సమస్య గురించి మాట్లాడడం లేదు. అప్పులు తీర్చే విధమేమిటో చెప్పడం లేదు వేలకోట్లు వడ్డీలకు చెల్లిస్తున్నారు తప్ప, దుబారా అరికట్టే ప్రయత్నం చేయడం లేదు. దుబారా నేతల జీతాలు, విమానాలు, హెలికాప్టరల్ ఖర్చు కింద ఉంది. అలాగే ఉచిత పథకాల కిందా పద్దు ఉంది. ఇవన్నీ అరికట్టకుండా ఐదేళ్లు పాలించినా అప్పులుపెరుగుతాయే తప్ప తగ్గవని గుర్తించాలి. ప్రజలు కూడా ఉచితాలకు అలవాటు పడితే మనమీదే భారం పడుతుందని గమనించాలి. ఇకపోతే ఎపిలో చంద్రబాబు అమరావతి, పి-4 అంటూ పరుగులు తీస్తున్నారు. అమరావతిలో ఉన్న భూమి చాలదన్నట్లు మరో 45 వేల ఎకరాలకు టెండర్ పెట్టారు. జగన్‌ను విమర్శిస్తూ...మరిన్ని అప్పులు చేసేస్తున్నారు. వడ్డీల భారం ప్రజలకు తప్పడం లేదు. గమ్మత్తు ఏంటంటే రెండు రాష్ట్రాల్లో కూడా ఇదే పద్దతి కొనసాగుతోంది. అప్పులు తేవడం, వడ్డీలు కట్టడం ఇదే పాలనగా సాగుతోంది. సకాలంలో జీతాలు చెల్లించడం కూడా ఘనకార్యంగా చెప్పుకుంటున్నారు. మరోవైపు రాజకీయంగా ఎదురుదాడితో నిరంతరం విమర్శలకు పదను పెడుతున్నారు. ఎపిలో జగన్‌ను విమర్శించడంతోనే టిడిపి నేతల కాలం గడిచిపోతోంది. పెన్షన్లు పెంచాం, స్త్రీశక్తి పథకం అమలు చేశాం, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేసాం అన్న నినాదం మార్మోగుతోంది. పులివెందుల విజయంతో బ్రహ్మాండం ద్దలు అయినట్లుగా ప్రచారం చేసుకుంటున్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్ తమపై కేసులు పెడతామని బెదిరించారని సింగపూర్ ప్రభుత్వ నేతలు తన పర్యటన సందర్భంలో చెప్పినట్టు చంద్రబాబు నాయుడు మంత్రివర్గ సమావేశంలో వివరించారని సమాచారం. జగన్‌ను రాజకీయంగా అణగదొక్కితేనే టిడిపి నిలుస్తుంది. అందుకే పులివెందులలో నానా డ్రామాలు ఆడారు. జగన్ అధికారంలో ఉండగా అంతకుమించి అన్నట్లుగా వ్యవహరించారు. ఇప్పుడు టిడిపికి సమయం వచ్చింది. ఈ క్రమంలో సింగపూర్ పర్యటన తరవాత తాను వారిని బాబు దువ్వి, క్షమాపణలు కూడా చెప్పాననన్న రీతిలో చంద్రబాబు వివరణ ఇచ్చుకున్నారు. వారు మళ్లీ అమరావతికి రావడానికి విముఖంగా వున్నారని, ఆఖరుకు పెట్టుబడిదారుల సమావేశానికి రావడానికి కూడా బలవంతంగా ఒప్పించానని కూడా చంద్రబాబు చెప్పుకొచ్చారు. అయితే జగన్‌పై తాము కేసులు పెడతామని చెప్పినట్టు- ఆయన సింగపూర్‌లో వుండగానే టిడిపి అధికారిక ట్విటర్‌లో పేర్కొన్నారు. ఇంతకూ ఎవరి మీద ఎవరు కేసులు పెడతామన్నారనేది త్వరలో తేలనుంది. అయితే జగన్ వర్సెస్ కూటమి అన్నట్లుగా ఎపి రాజకీయాలు సాగుతున్నాయి. చెల్లి షర్మిల కూడా సమయం చిక్కినప్పుడల్లా అన్న జగన్‌పై చిర్రున లేస్తున్నారు. మొత్తంగా జగన్‌కుకాలం కలసి రావడం లేదు. ఇదిలావుంటే ఇక తెలంగాణలో బిసి రిజర్వేషన్ల రాజకీయం నడుస్తోంది. స్థానిక ఎన్నికలు ముగిసే వరకు ఇదే నడుస్తుంది. తెలంగాణ రాజకీయాల్లో ఒక విచిత్రం ఏమంటే కీలకమైన మూడు పార్టీలూ మిగిలిన రెండు పార్టీలూ కుమ్మక్కు అయ్యాయని పరస్పరం ఆరోపించుకుంటున్నాయి. బిసి బిల్లు గట్టెక్కక పోవడానికి బిఆర్ఎస్, బిజెపిలు కుమ్మక్కయ్యాయని కాంగ్రెస్ ఆరోపిస్తుంది. కాంగ్రెస్, బిఆర్ఎస్ కుమ్మక్కయ్యిందని బిజెపి ఆరోపిస్తోంది. కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కయ్యిందని బిఆర్ఎస్ ఆరోపిస్తోంది. మొత్తంగా తమాషా రాజకీయాలు నడిపిస్తున్నారు. బిజెపి, బిఆర్ఎస్ ఒకటేనని కాంగ్రెస్ అంటుంటే...కాంగ్రెస్ బిజెపితో కుమ్మక్కయిందని బిఆర్ఎస్ తిట్టిపోస్తుంటుంది. నేనేం తక్కువ అన్నట్టు కాంగ్రెస్, బిఆర్ఎస్ 'మ్యాచ్ ఫిక్సింగ్' అంటుంటుంది బిజెపి. మొత్తంగా రాజకీయంగా మైలేజీ కోసం మూడు రాజకీయ పార్టీలు నానా తంటాలు పడుతున్నాయి. బిసి రిజర్వేషన్ లెక్కలు తేలేలా లేవు. స్థానిక ఎన్నికలకు కేవలం పార్టీపరంగా రిజర్వేషన్లను అమలు చేసుకోక తప్పదు. ఇదిలావుంటే పానకంలో పుడకలా తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రేవంత్‌పై బాహాటంగా తిరుగుబాటు ప్రకటించారు. మునుగోడే ముఖ్యం అంటూనే తన మంత్రి పదవి కోరికనుపదేపదే వల్లె వేస్తున్నారు. తనకు మంత్రి పదవి ఇస్తానని మాట తప్పారని ఆరోపిస్తున్నారు. వచ్చే పదేళ్లు నేనే ముఖ్యమంత్రిగా వుంటానని రేవంత్ చెప్పడంలో రాజకీయంగా దాడి ప్రారంభంచారు. రాజగోపాల్ గతంలో బిజెపిలో చేరి, మునుగోడులో చతికిల పడి, మళ్లీ ఎన్నికల ముందే కాంగ్రెస్‌లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచారు. కాంగ్రెస్‌లో రాడానికి మంత్రి పదవిని డిమాండ్ చేసినట్లు చెబుతున్నారు. ఇప్పుడు మంత్రి పదవి లేకుంటే ఆయన రాజకీయ మనుగడ కష్టంగా మారనుందన్న రీతిలో మాట్లాడుతున్నారు. అయితే మంత్రి పదవి అన్నది రాహుల్ పెట్టే భిక్ష. ఆయన ఒకే చేస్తేనే ఇక్కడ పదవి వస్తుంది. ఇది జగమెరిగిన సత్యం. రాజగోపాల్ ఏదయినా రాహుల్‌తో తేల్చుకోవాలి. కాకా పట్టాల్సింది అక్కడే. ఇక తెలంగాణ రాజకీయాల్లో మరో తమాషా ఏమంటే బిజెపిలో కేంద్రమంత్రులు బండి సంజరు, కిషన్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్‌లు మూడు శిబిరాలైతే బిఆర్ఎస్‌లో కెసిఆర్ గాక కెటిఆర్, కవిత, హరీశ్‌ల మధ్య ప్రత్యక్ష పోటీనే నడుస్తున్నది. తమ పార్టీని బిజెపిలో కలిపేందుకు కొన్ని దయ్యాలు పని చేస్తున్నాయని కవిత అంటుంటే, ఆమె వెనక అదృశ్య శక్తులు చేరి ఇలా మాట్లాడిస్తున్నాయని విధేయ నేతల ఆరోపణ. కాంగ్రెస్‌లో సరే ఎలాగూ వేర్వేరు నేతలు పోటీ పడుతూనే వుంటారు. ఈ రాజకీయ మాయాజాలంలో ఎవరు ఏమిటో ప్రజలకు బాగా తెలుసు. వారు దగ్గరనుంచి అన్నీ గమనిస్తున్నారని ఆయా పార్టీల నేతలు గుర్తించాలి. తమ డ్రామాలను ప్రజలు గుర్తిస్తున్నారని కూడా గమనించాలి. ఇలాగే రాజకీయ డ్రామాలు ఆడితే ఏదో ఒకరోజు ఓప్పుడో ఒకప్పుడు వారు తమ అక్కసు వెళ్లగక్కగ తప్పదు.

## లాపతా ఓట్ అంటూ రాహుల్ పోస్ట్

మొదటిపేజీ తరువాయి..

కాంగ్రెస్ సీనియర్ నేత అఖిలేష్ ప్రసాద్ సింగ్ తెలిపారు. ఆయన శనివారం పాట్నాలో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. బీహార్‌లో ఓటు- అధికార్ యాత్రను ససారం నుంచి రాహుల్ గాంధీ ప్రారంభించనున్నారు. ఈ యాత్ర బహుశా సెప్టెంబర్ 1న ముగియనుంది. ఈ యాత్ర ముగిసేవరకు రాహుల్ రాష్ట్రంలోనే ఉండనున్నారు. ఈ యాత్ర కోసం ముందుగానే అనుమతులు తీసుకున్నాము. ఈ యాత్ర రాష్ట్రంలోని 25 జిల్లాలను కవర్ చేస్తుంది. ఆగస్టు 20, 25, 31 తేదీల్లో యాత్రకు విరామం. సెప్టెంబర్ 1 పాట్నాలో జరిగే ర్యాలీతో ఈ యాత్ర ముగుస్తుంది. ఈ యాత్రలో బీహార్ అసెంబ్లీ ప్రతిపక్షనేత తేజస్వియాదవ్ పాల్గొంటారు. ఆర్‌జెడితోపాటు- ఇండియా బ్లాక్‌లోని ఇతర పార్టీలైన వామపక్ష పార్టీల నేతలు కూడా పాల్గొనున్నారని ఆయన అన్నారు.



బిహార్ ఓటర్ల జాబితాలో లోపాలపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. దీనికి వ్యతిరేకంగా 'లాపతా ఓటు-' అనే -టైటిల్‌తో వీడియోను ఎక్స్‌లో శనివారం విడుదల చేశారు. నిమిషం నిడివి ఉన్న ఆ వీడియోలో.. పోలీసు స్టేషన్‌లో ఓ వ్యక్తి తన ఓటు- చోరీ చేశారని, ఇంకా లక్షల ఓట్లు- చోరీ అయ్యాయని అధికారులకు ఫిర్యాదు చేస్తారు. పోలీసు సిబ్బంది చెక్ చేసి అందులో తమ ఓట్లు- కూడా గల్లంతుకావడంతో నిర్ఘాంతపోతారు. అలా ఆ వీడియా ముగుస్తుంది. దీనిని రాహుల్ తన అధికారిక ఎక్స్‌లో పోస్టు చేస్తూ.. ఓటర్లందరూ చైతన్యంతో ఓ ఉద్యమంలా ముందుకు సాగాలి. మీ ఓటు- చోరీ అయితే మీ ప్రాథమిక హక్కు చోరీ అయినట్లే అని పేర్కొన్నారు. దీనికి వ్యతిరేకంగా మనమందరం ఉద్యమంగా పోరాడి మన హక్కులను కాపాడుకుందామన్నారు. ఓట్ల చోరీ అనేది 'డూ ఆర్ డై' సమస్యగా కాంగ్రెస్ పేర్కొంది. ఓట్లు- గల్లంతైన వారి కోసం ఓ వెబ్ పోర్టల్‌ను కూడా ప్రారంభించింది. అందులో పోల్ ప్యానెల్ నుంచి ఓట్ల గల్లంతుకు వ్యతిరేకంగా నమోదు చేసుకోవడానికి, అధికారుల నుంచి జవాబుదారీతనం కోరడానికి, డిజిటల్ ఓటరు జాబితాల డిమాండ్‌కు మద్దతు తెలియజేయడానికి ఆ వెబ్ పోర్టల్‌ను ప్రారంభించింది.

## పోలవరంను కూలవరం అనగలరా?

మొదటిపేజీ తరువాయి..

సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న పోలవరం కాఫర్ డ్యామ్, రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏకు కనిపించడం లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. కాళేశ్వరంలోని మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అని కారుకూతలు కూసిన కాంగ్రెస్, బీజేపీ నేతలకు 'పోలవరంను.. కూలవరం' అనే దమ్ము ధైర్యం ఉందా..? అని అడిగారు.తెలంగాణకు వరప్రదాయిని అయిన కాళేశ్వరం ప్రాజెక్టుకు ఒక నీతి.. పోలవరం ప్రాజెక్టుకు మరో నీతా..? అని ప్రశ్నించారు. ఏకంగా 10 అడుగుల వెడల్పు.. 7 నుంచి 8 అడుగుల లోతుకు కుంగిన పోలవరం కాఫర్ డ్యామ్‌ను గుట్టుచప్పుడు కాకుండా ఏపీలో యుద్ధప్రాతిపదికన రిపేర్ చేస్తుంటే.. తెలంగాణలో మాత్రం 20 నెలలు కావస్తున్నా మేడిగడ్డ బ్యారేజీ వద్ద తట్టెడు సిమెంట్‌కు దిక్కులేకపోవడానికి ప్రధాన కారణం ముఖ్యమంత్రి మూర్ఖత్వమే అని కేటీఆర్ మండిపడ్డారు. 2020లో పోలవరం డయాఫ్రం వాల్ రెండేండ్లకే కొట్టుకుపోయినా ఇప్పటికీ ఉలుకు లేదు, పలుకూ లేదు. మరోసారి ఏపీలో పోలవరం కాఫర్ డ్యామ్ గోదావరిపాలైనా, ఇటు- తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలి 8 మంది మరణించినా ఇప్పటికీ ఎన్డీఎస్ఏ అడ్రస్ లేదు. పంజాబ్‌నే తలదన్నే స్థాయిలో తెలంగాణలో వ్యవసాయ విప్లవాన్ని సృష్టించి, దేశానికే అన్నం పెట్టే స్థాయికి తెలంగాణ రైతును తీర్చిదిద్దిన కేసీఆర్‌పై కక్షతో కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్, బీజేపీ పార్టీలు సాగిస్తున్న మూకుమ్మడి కుట్రలను కాలరాస్తాం.. తెలంగాణకు జీవనాడి అయిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటాం అని కేటీఆర్ స్పష్టం చేశారు. జై తెలంగాణ.. జై కాళేశ్వరం.. అని కేటీఆర్ నినదించారు.

## ఉద్యమకారులనుకునే వాళ్లకు వేలకోట్లు ఎక్కడివి?

మొదటిపేజీ తరువాయి..

గూడ అంజన్న, దాశరథి, కాళోజీ, అందెశ్రీ, గద్దర్, గోరెటి వెంకన్న లాంటి కవులు నిలిచారని గుర్తు చేశారు. తనపై తనకు సంపూర్ణ నమ్మకం కలిగించి, కార్యోన్ముకిన్ని చేసి యుద్ధ రంగానికి సిద్ధం చేసిన వ్యక్తి శ్రీకృష్ణుడు అని అన్నారు. తాను కొంచెం ఓపెన్‌గా మాట్లాడు తానని, ఎక్కువ టైమ్ రాజకీయ కార్యక్రమాలకు ఇస్తానని, ఎందుకుంటే అక్కడ తాము మాట్లాడేదే ఫైనల్ ఉంటుందని అన్నారు. కానీ ఈ పుస్తకావిష్కరణలకు రావాలంటే పదంపదం ప్రిపేర్ అయ్యి రావాలని అన్నారు. కింది స్థాయి నుంచి ఈ స్థాయికి వచ్చానని, ఇంత గొప్ప అవకాశాన్ని నాలుగు కోట్ల తెలంగాణ ప్రజలు ఇచ్చారని అన్నారు. ఇలాంటి గొప్ప అవకాశాన్ని, తనకు వాళ్ల మీద ప్రయోగిస్తే తనకంటే మూర్ఖుడు మరోకరు ఉండరని అన్నారు. తాను కర్మసిద్ధాంతాన్ని నమ్ముతానని, వాళ్ల పాపాన వాళ్లేపోతారని భావిస్తానన్నారు. తన గెలుపుతో గిట్టని వాళ్లకు దుఃఖం వచ్చిందని, తాను సంతకం పెడుతుంటే వాళ్లకు గుండెల్లో రాసినట్టు అయ్యిందని అన్నారు. అందాల పోటీల్లప్పుడు 109 దేశాల సుందరీమణులతో జయ జయహే తెలంగాణ పాటను పాడించామని, వాళ్లను తెలంగాణ తల్లి ముందు మొకరించామని అన్నారు. కట్టడాలు ఎవరైనా కట్టొచ్చని, అందమైన భవనాలు అభివృద్ధి కాదని, పేదలకు సొంత ఇళ్లు ఇచ్చి ఆత్మగౌరవం నిలబెడుతున్నామని అన్నారు. ఒకనాడు సీఎంను చూడాలంటే గొప్ప సన్నివేశం. కానీ ఇప్పుడు ఎప్పుడైనా, ఎవరైనా కలవచ్చని అన్నారు. తాను జడ్పీటీసీ కాగానే కౌన్సిల్ వచ్చిందని, తర్వాత ఎమ్మెల్సీ అయ్యానని, తెలంగాణకి రెండో సీఎం అయ్యానని అన్నారు. 2040 వరకు క్రియాశీలక రాజకీయాల్లో ఉంటానని సీఎం అన్నారు. తనకు రాజకీయాల్లో శత్రువులెవరూ లేరన్నారు సీఎం రేవంత్ రెడ్డి. తాను శత్రువుగా చూడాలన్నా ఆ వ్యక్తికి అంతటి స్థాయి ఉండాలని చెప్పారు. వ్యక్తిగత పగకోసం తన పదవిని అడ్డం పెట్టుకుంటే తనకన్నా మూర్ఖుడు ఇంకొకరు ఉండరని చెప్పారు. శత్రువులకు తన గెలుపే అసలైన శిక్ష అని అన్నారు. తాను కర్మ సిద్ధాంతాన్ని నమ్ముతానన్న సీఎం రేవంత్.. ఎవడి పాపాలకు వాడే బలైపోతారని చెప్పారు. .తనకు అన్ని చట్ట సభల్లో పనిచేసిన అనుభవం ఉందన్నారు. అద్దాల మేడలు అభివృద్ధి కాదని.. సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరినప్పుడే అసలైన విజయం అని అన్నారు. నిజమైన ఉద్యమకారులెవరూ ఉద్యమకారుడినని చెప్పుకోరని..సర్వం కోల్పోయినా లక్ష్యం వైపు వెళ్తారని చెప్పారు రేవంత్. ఉద్యమకారులని చెప్పుకునే వాళ్లకు అన్ని వేల కోట్లు- ఎలా వచ్చాయని ప్రశ్నించారు. తెలంగాణతో పేగు బంధం,పేరు బంధం అన్ని తెంచుకున్నారని విమర్శించారు. దేశానికి నాయకత్వం వహించాలనే దురాశతో అన్నీ కోల్పోయారని అన్నారు.

## అప్రమత్తంగా ఉండండి

మొదటిపేజీ తరువాయి..

శనివారం తెల్లవారుజాము నుంచి ఎడతెరపిలేకుండా వాన పడుతున్నది. దీంతో వాగులు ఉధృతంగా ప్రవహిస్తు న్నాయి. సిరికొండ మండలం లో చికమాగన్ వాగు ఉప్పొంగింది. దీంతో పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. నార్నూర్, గాదిగూడ మండలాల్లో లోతట్టు ప్రాంతాలు, పంట పొలాలలో వర్షపునీరు చేరి జలమయమయ్యాయి. గాదిగూడ మండలంలోని ఖడ్కి, లోకారికే, అర్జుని, దాబా, మేడిగూడ, చిత్తగూడ, నార్నూర్‌లోని బాబేఝరి ప్రధాన రహదారులపై లో లెవల్ కల్వర్టులపై వరద నీరు ప్రవహించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి ఉమ్మడి మండలంలోని జనం ఇండ్లకే పరిమితమయ్యారు. అత్యవసర సమయంలోనే బయటికి రావాలని, సమస్యలుంటే నేరుగా సంబంధిత శాఖ లేదా డయల్ 100కి సమాచారం అందించాలని నార్నూర్ సీఐ పేందూర్ ప్రభాకర్ తెలిపారు.

ఉట్నూరు మండలం దంతనపల్లి వద్ద రోడ్డుపై చెట్లు- కూలిపడిపోయింది. దీంతో ఉట్నూరు నుంచి జన్నారం వైపు రాకపోకలు నిలిచిపోయాయి. ఇదిలా ఉండగా మెదక్ జిల్లాలో సింగూరు ప్రాజెక్ట్ కు భారీగా వరద చేరడంతో గేట్లు- ఎత్తారు. వరద తాకిడితో ఏడుపాయల వనదుర్గా అమ్మవారి దేవాలయాన్ని మూసేశారు. మెదక్ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గా మాత ఆలయాన్ని పూజారులు, అధికారులు మూసివేశారు. సింగూరు ప్రాజెక్టు గేట్లు- ఎత్తడంతో అమ్మవారి ఆలయం వద్ద మంజీరా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద ఉధృతి తగ్గిన తర్వాత ఆలయాన్ని తెరుస్తామని అధికారులు తెలిపారు. అప్పటి వరకూ రాజగోపురంలో అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పూజలు కొనసాగుతాయని వెల్లడించారు. ఏటా భారీ వరద పో-టె-త్తడంతో అమ్మవారి ఆలయాన్ని ఇలా మూసివేస్తారు. గోదావరి పరివాహకంలో కురుస్తున్న వర్షాలతో భద్రాచలం(ఇఠశసశ-ఠశశెప) వద్ద గోదావరి నీటిమట్టం క్రమేపీ పెరుగుతోంది. నీటిమట్టం శుక్రవారం ఉదయం 6 గంటలకు 23.6 అడుగులకు చేరింది. 12 గంటలకు 25.4, 4గంటలకు 26.3అడుగులకు చేరగా.. రాత్రికి 28 అడుగుల వరకు చేరే అవకాశం ఉన్నట్టు- అధికారులు అంచనా వేస్తున్నారు. కాగా భద్రాచలం గోదావరి స్నానఘట్టాలపై నుంచి నీరు ప్రవహిస్తోంది. భక్తులు, పర్యాటకులకు తెలిసేందుకు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు- చేశారు. పాల్వంచ మండలంలోని కిన్నెరసాని జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరదనీరు చేరుతోంది. 404.70 అడుగులకు నీటి మట్టం పెరిగింది. మహబూబాబాద్ జిల్లాలోని పాకాల కొత్తగూడం నుంచి గుండాల, ఇల్లెందు, టేకులపల్లి, కొత్తగూడెం అటవీ ప్రాంతాల నుంచి జలాశయానికి 1,700 క్యూసెక్కుల చొప్పున నీరు చేరడంతో డ్యాం అధికారులు అప్రమత్తమయ్యారు. డ్యాం సామర్థం 407 అడుగులు కాగా 404.70 అడుగులకు నీరు చేరడంతో లోతట్టు- ప్రాంతాల ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేశారు. జలాశయం దిగువ ప్రాంతంలో ఉన్న లోతట్టు- గ్రామాల ప్రజలు వాగులు దాటొద్దని హెచ్చరికలు జారీ చేశారు. ఉత్తర తెలంగాణ వరప్రదాయనిగా పేరుగాంచిన శ్రీ రామసాగర్ ప్రాజెక్టు కు భారీగా వరదనీరు చేరుతోంది. ఎగువన గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు మహారాష్ట్ర బాబ్లీ, విష్ణుపురి, మాలేగావ్ ప్రాజెక్టుల నుండి ఎస్సారెస్పీ ప్రాజెక్టులోకి 89,466 వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతోందని ప్రాజెక్టు అధికారులు తెలిపారు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు 80.501 టిఎంసిలు ఉండగా శనివారం మధ్యాహ్నాం వరకు 1082.30 అడుగులు 51.659 టిఎంసిలుగా ఉందని ప్రాజెక్టు ఎ.ఇ.ఇ.రవి తెలిపారు. ప్రధాన కాలువ కాకతీయ ద్వారా 4,625 వేల క్యూసెక్కులు, మంచి నీటి అవసరాలకు మిషన్ భగీరథ ద్వారా 231 క్యూసెక్కులు, అలీ సాగర్ ఎత్తిపోతల పథకానికి 180 క్యూసెక్కులు, ఆవిరి రూపంలో 541 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నామన్నారు. గత ఏడాది ఇదే రోజున ప్రాజెక్టు నీటిమట్టం 1081.10 అడుగులు 48.071 టిఎంసిలుగా ఉందని.. జూన్ 1 నుండి ఇప్పటివరకు 46.930 టిఎంసిల నీరు వచ్చి చేరిందని వివరించారు. జూన్ 1 నుండి ఇప్పటివరకు 8.937 టిఎంసీ ల నీరు విడుదల చేశామని అధికారులు తెలిపారు.గోదావరి నదిలో భారీగా వరద నీరు పెరిగే అవకాశం ఉన్నందున గోదావరి నదీ పరిసర ప్రాంతాలలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అలాగే పశువుల కాపర్లు, గొర్ల కాపరులు, చేపలు పట్టేవారు, రైతులు మరియు సామాన్య జనం గోదావరి నదిని దాటే ప్రయత్నాలు చేయవద్దని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.చక్రపాణి తెలిపారు.



## భారీ వర్షాల నేపథ్యంలో అప్రమత్తం కండి

### వాగులు వంకలు పొంగే ప్రమాదం ఉంది
### కలెక్టర్లు క్షేత్రస్థాయికి వెళ్లి సమాచారం సేకరించాలి
### సహాయ బృందాలతో సమన్వయం చేసుకోవాలి
### అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

హైదరాబాద్,ఆగస్టు16(ప్రజాజ్యోతి): భారీ వర్షాల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. వాతావరణ శాఖ సమాచారం ప్రకారం.. జగిత్యాల మినహా 15 జిల్లాల్లో అధిక వర్షపాతం, మిగతా జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదైందని సీఎం తెలిపారు. నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందనే వాతావరణ శాఖ సూచనల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం ఉదయం ఉన్నతాధికారులతో మాట్లాడారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో ఎస్‌డీఆర్ఎఫ్, ఎన్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించామని, వారు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ సహాయక చర్యలు చేపడతారని సీఎం తెలిపారు. వాగులు, వంకలు పొంగే ప్రమాదం ఉన్నందున జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు- ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని సీఎం ఆదేశించారు. నీటి పారుదల శాఖ అధికారులు, సిబ్బంది రిజర్వాయర్లు, చెరువులు, కుంటల నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నీటి విడుదలపై ముందుగానే కలెక్టర్లు, క్షేత్ర స్థాయి సిబ్బందికి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని సీఎం ఆదేశించారు. రోడ్లపై నీరు నిలిచిన ప్రాంతాల్లో, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని.... పోలీసులు, రెవెన్యూ అధికారులు వాటి సమీపంలో బారికేడ్లు ఏర్పాటు- చేసి పర్యవేక్షణ చేయాలన్నారు. నిరంతరాయంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు, ఇతర క్రిమికీటకాలు విజృంభించి అంటు-వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉన్నందున నగర, పురపాలక, గ్రామ పారిశుద్ధ్య సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైద్యారోగ్య శాఖ తగినంత మందులు అందుబాటు-లో ఉంచుకోవాలని... అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ప్రాణనష్టం, ఆస్తినష్టం,పశు నష్టం చోటుచేసు కోకుండా జాగ్రత్తలు వహించాలని సీఎం తెలిపారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో సాగాలని సీఎం సూచించారు. హైదరాబాద్ నగరంలో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు.

## క్రమశిక్షణా కమిటీకి రాజగోపాల్ వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

తనకు మంత్రి పదవి రాకుండా అడ్డుకుంటున్నారని మునుగోడు నియోజక వర్గం అభివృద్ధికి నిధులు ఇవ్వకుండా వివక్ష చూపిస్తున్నారని రాజగోపాల్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మహేశ్ కుమార్ గౌడ్ స్పందించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. రాజగోపాల్ రెడ్డి వ్యవహారం పరిశీలించాలని క్రమశిక్షణ కమిటీని ఆదేశించామని, రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని క్రమశిక్షణ కమిటీ చూసుకుంటుందని తెలియజేశారు. బిసి రిజర్వేషన్ల విషయంలో త్వరలో స్పష్టత వస్తుందని, మార్వాడీలు మనలో ఒకరని, వారిని వెళ్లగొట్టే హక్కు ఎవరికీ లేదని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇదిలావుంటే తెలంగాణ ప్రాజెక్టుల గురించి టిడిపి ఆలోచించడం లేదని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ తెలిపారు. కూటమి ప్రభుత్వం నుంచి టిడిపి బయటికి రావాలని అన్నారు. అద్దంకి మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతోందని మండిపడ్డారు. తమ వాట కోసం.. తాము కొట్లాడితే మీకు వ్యతిరేకం ఎలా అవుతుందని ప్రశ్నించారు. ఆంధ్రా నీటి పంపకాల్లో బిజెపి నష్టం కలిగిస్తోందని అద్దంకి దయాకర్ విమర్శించారు.

## నేడు భారత్‌కు రానున్న శుభాన్షు శుక్లా

మొదటిపేజీ తరువాయి..

ఆక్సియం-4 మిషన్ ద్వారా శుభాన్షు ఇటీవలే అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి వెళ్లి వచ్చిన విషయం తెలిసిందే. ఐఎస్ఎస్ యాత్ర తర్వాత ఆయన తొలిసారి భారత్‌కు వస్తున్నారు. విమానంలో చిరునవ్వులు చిందిస్తూ దిగిన ఫొటోను శుభాన్షు సోషల్ మీడియాలో పోస్టు చేశారు. స్నేహితులు, కుటుంబ సభ్యులను కలిసేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు- తన పోస్టులో రాసుకొచ్చారు. ఆగస్టు 23న జరిగే జాతీయ అంతరిక్ష దినోత్సవ వేడుకల్లో పాల్గొననున్నట్లు- పేర్కొన్నాయి. యాక్సియం-4 మిషన్‌లో భాగంగా శుక్లా బృందం ఈ ఏడాది జూన్‌లో ఐఎస్ఎస్‌కు వెళ్లిన విషయం తెలిసిందే. ఈ మిషన్‌కు శుక్లా చీఫ్ పైలట్‌గా వ్యవహరించారు. ఐఎస్ఎస్‌లో 18 రోజుల పాటూ గడిపిన ఆయన 60కిపైగా శాస్త్రీయ పరిశోధనల్లో పాల్గొన్నారు. శుభాన్షు బృందం జులై 15న క్షేమంగా భూమికి తిరిగి వచ్చింది. ఇక అంతరిక్షంలోకి వెళ్లిన రెండో భారత వ్యోమగామిగా శుభాన్షు శుక్లా రికార్డు క్రియేట్ చేశారు. 1984లో సోవియట్ యూనియన్‌కు చెందిన ఇంటర్‌కాస్మోస్ మిషన్ కింద సూయజ్ టీ--11 వ్యోమనౌకలో భారత వ్యోమగామి రాకేశ్‌శర్మ తొలిసారిగా అంతరిక్షంలోకి వెళ్లి ఎనిమిది రోజులపాటు- ఉండి తిరిగి వచ్చారు. తాజా ప్రయోగంతో 41 ఏండ్ల తర్వాత రోదసిలోకి వెళ్లి వచ్చిన రెండో భారతీయుడిగా శుభాన్షు రికార్డు సృష్టించారు. ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చిన తొలి భారతీయుడు కూడా ఇతనే కావడం విశేషం.

## శ్రీసత్యసాయి జిల్లాలో ఉగ్ర కదలికలతో ఉలిక్కిపాటు

మొదటిపేజీ తరువాయి..

ఈ మేరకు ఏపీలో ఉగ్ర కదలికలపై నిఘావర్గాలు, ఏపీ పోలీసులు ఫోకస్ పెట్టారు. ధర్మవరంలో నూర్ మహమ్మద్ షేక్‌ను అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. మహమ్మద్‌కు పాకిస్థాన్‌కు చెందిన జైషే మహమ్మద్ అనే ఉగ్రవాద సంస్థతో లింకులు ఉన్నట్లు ఇంటెలిజెన్స్ బ్యూరో(ఐబీ) గుర్తించింది. భారతదేశంలో నిషేధించిన ఉగ్రవాద సంస్థలకు చెందిన వాట్సప్ గ్రూపుల్లో సభ్యుడిగా ఉన్నట్లు- ఐబీ అధికారులు పేర్కొన్నారు. ముస్లిం యువతను అతడు ఉగ్రవాదం వైపు మళ్లిస్తున్నట్లు- అధికారులు చెబుతున్నారు. ఆన్‌లైన్ కాల్స్ ద్వారా పాకిస్తాన్‌లోని జైషే మహమ్మద్, ఇతరులతో మాట్లాడినట్టు- వివరించారు. అలాగే.. ఏపీలో ఇస్లామిక్ మూవ్‌మెంట్ ఆఫ్ ఇండియా(సిమి) ఉగ్రవాద సంస్థతో సంబంధాలు ఉన్న స్టూడెంట్స్‌ను గుర్తించినట్లు- అధికారులు చెప్పారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద సంస్థలతో ఫోన్‌లో చాటింగ్ చేస్తున్న శ్రీసత్యసాయి జిల్లా ధర్మవరం యువకుడు నూర్ మహ్మద్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎన్ఐఏ, కౌంటర్ ఇంటెలిజెన్స్ నుంచి కీలక సమాచారం అందడంతో అప్రమత్తమైన ధర్మవరం పోలీసులు గత కొద్ది రోజులుగా అతనిపై నిఘాపెట్టారు. గత రాత్రి నూర్ మహమ్మద్ ఇంటి పరిసరాల్లో రెక్కీ నిర్వహించారు. తెల్లవారుజామున డీఎస్పీ నర్సింగప్ప ఆధ్వర్యంలో పోలీసుల బృందం నిందితుడి ఇంటికి వెళ్లి సోదాలు చేశారు. అతను ధర్మవరం మార్కెట్ సమీపంలోని సల్మాన్ బిర్యానీ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. నిందితుడిని పోలీసులు అరెస్టు చేయడంతో అక్కడి ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.నూర్.. పాకిస్థాన్ ఉగ్రవాద సంస్థల ప్రభావానికి లోనైనట్టు- పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. నిందితుడు పాక్‌లోని ఉగ్రసంస్థలతో నిత్యం వాట్సాప్ చాటింగ్ చేస్తూ.. సుమారు 30 ఉగ్రవాద సంస్థల్లో సభ్యుడిగా ఉన్నట్టు- గుర్తించారు. నిందితుడి ఇంట్లో కొన్ని సిమ్ కార్డులు, ఉగ్రవాదాన్ని ప్రేరేపించే పుస్తకాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిని విశ్లేషిస్తున్నారు. సిమ్ కార్డులు ఎక్కడ కొనుగోలు చేశాడు? ఎలా వినియోగిస్తున్నాడు? ఒక్కో సిమ్ కార్డుతో ఎన్ని వాట్సాప్ గ్రూప్‌ల్లో సభ్యుడిగా ఉన్నాడు? ఏయే విషయాలపై చాటింగ్ చేశాడన్న విషయాలను పరిశీలిస్తున్నారు. ఫోన్ కాల్స్‌కు సంబంధించిన సమాచారం కోసం ఆయా సిమ్ నెట్ వర్క్ సంస్థల నుంచి సేకరించేందుకు అధికారికంగా మెయిల్స్ పెడుతున్నారు. సింధూర్ ఘటన తరువాత పాకిస్థాన్‌లోని తీవ్రవాద సంస్థలతో నూర్ మహమ్మద్ ఎక్కువ సార్లు మాట్లాడినట్టు సమాచారం. నిందితుడు నూర్ మహమ్మద్‌ను పోలీసులు ఉదయం నుంచి సాయంత్రం వరకు విచారించారు. నిందితుడి కుటుంబంలో తగాదాల కారణంగా భార్య.. నూర్ మహమ్మద్‌ను వదిలి వేరుగా ఉంటున్నట్టు- పోలీసులకు సమాచారం అందింది. ఈ క్రమంలోనే తాడిపత్రిలో ఓ మహిళతో ఇతనికి వివాహేతర సంబంధం ఉన్నట్టుగా గుర్తించిన పోలీసులు.. ఆమె గురించి మధ్యాహ్నం వరకు విచారించారు. పాకిస్థాన్ తీవ్రవాద సంస్థలతో ఆ మహిళకు కూడా ఏమైనా సంబంధాలు ఉన్నాయా?అన్న కోణంలో ప్రశ్నించారు.

## ఆగస్టు 18న అతిథి ఉపాధ్యాయ, అధ్యాపకుల ఎంపిక




**వాంకిడి, ఆగస్టు 16(ప్రజాజ్యోతి) :** కొమురం భీం ఆసిఫాబాద్ మహాత్మ జ్యోతిబాపూలే ఆగస్టు 18 సోమవారం రోజున గురుకుల పాఠశాల %ఇ% కళాశాలలో ఆంగ్ల మాధ్యమంలో బోధించుటకు సాంఘిక శాస్త్రం పీజీటీ (మహిళా)1 భౌతిక శాస్త్రం జెఎల్ (మహిళ)1 గణితశాస్త్రం జేఎల్ (మహిళ) 1 రసాయన శాస్త్రం జేఎల్ (జనరల్)1 ఆసక్తి కలిగిన అభ్యర్థులు పీజీ,బి.ఇ డి.టీఇటీ కు సంబంధించిన ఒరిజినల్ 1 సెట్ జిరాక్స్ సర్టిఫికెట్స్‌తో హాజరుకావాలని సూచించారు. ఈ పోస్టుల కోసం జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలుర పాఠశాలల/కళాశాలలో తేదీ 18 ఆగస్టు 2025 ఉదయం 10 గంటలకు డెమోలు నిర్వహిస్తారని మహాత్మ జ్యోతిబాపూలే గురుకులాల డిస్టిక్ కన్వీనర్ బి శ్వేతా ఒక ప్రకటనలో తెలిపారు.

## మండల సీనియర్ సిటిజన్ నూతన కమిటీ ఎన్నిక



**జన్నారం,ఆగస్టు16(ప్రజాజ్యోతి) :** జన్నారం మండల సీనియర్ సి టిజన్ నూతన కమిటీని సీనియర్ సిటిజన్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సైన్ల మొండయ్య ఆధ్వర్యంలో శనివారం రోజున ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీనియర్ సిటిజన్స్ మండల అధ్యక్షుడిగా గోపి సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా పిట్ట రాజారావు, రామకృష్ణ, ప్రధాన కార్యదర్శిగా దుర్గం రాజలింగం, సహాయ కార్యదర్శిగా గాబ్రియల్, కోశాధికారిగా యాద పుల్లయ్య, కార్యవర్గ సభ్యులుగా రాజ లింగయ్య కాసు లచ్చయ్య పల్లె లచ్చన్న తిరుపతిరెడ్డి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గోపి సత్యనారాయణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పజెప్పిన అందరికీ రుణపడి ఉంటానని, సీనియర్ సిటిజన్స్ కి ఏ సమస్య వచ్చినా సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు అడ్డగూరి భూమన్న, ప్రధాన కార్యదర్శి కస్తూరి నాగేశ్వర్, మూల భాస్కర్ గౌడ్, గుర్రాల మురళి తదితరులు పాల్గొన్నారు

## గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకి వినతి పత్రం



**జన్నారం, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** గల్ఫ్ కార్మికుల సమస్యల పరిష్కారానికి వారి కుటుంబాల ఆర్థిక భద్రతకు ప్రత్యేకంగా గల్ఫ్ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని శనివారం రోజున తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు కళ్లడ భూమయ్య ఆధ్వర్యంలో శనివారం రోజున ఎమ్మెల్యే బొజ్జు పటేల్ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కల్లెడ భూమయ్య మాట్లాడుతూ గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం గల్ఫ్ బోర్డులో పలు అంశాలు చేర్పించి త్వరలోనే గల్ఫ్ బోర్డు ప్రకటించేలా కృషి చేయాలని, 2024 ముందు గల్ఫ్ లో మృతి చెందిన కార్మిక కుటుంబాలకు ధన సహాయం అందేలా చూడాలని ,గల్ఫ్ నుండి తిరిగి వచ్చిన గల్ఫ్ కార్మికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేలా చూడాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు శేపూరు గోపాల్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పెరుగు మల్లికార్జున్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి మహమ్మద్ హసన్, జిల్లా ఇంచార్జ్ పెట్టం రమేష్, జిల్లా అధ్యక్షులు ఎరుకల రమేష్ గౌడ్, మండల అధ్యక్షులు మగ్గిడి తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శి దుమల్ల ఎల్లయ్య రెడ్డి, మండల నాయకులు మెరుగు సత్తి గౌడ్ ,కొండూకూరి ప్రశాంత్, నగేష్, మురుగుట్ల శేఖర్, కుదురుపాక రాజన్న, సంపత్ ,మల్లేష్, గంగాధర్,, సాట్ల సత్యం, మల్లేష్ మరియు వివిధ గ్రామ నాయకులు, పాల్గొన్నారు.

## బుడగ జంగాల కాలనీ వాసులను పునరావాసాలకు తరలింపు




**జన్నారం, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** శనివారం ఉదయం కురిసిన భారీ వర్షానికి జన్నారం మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలోని వాగు పొంగి పొర్లుతుండడంతో వాగుని ఆనుకొని ఉన్న బుడగ జంగాల కాలనీవాసులను ఎస్.ఐ గొల్లపెల్లి అనూష,ఎంపీడీఓ ఉమర్ షరీఫ్,పొనకల్ పంచాయతీ కార్యదర్శి రేగొండ రాహుల్ గుప్తాలు సమీపంలో ఉన్న పిఆర్టియు భవన్, ఆశ్రమ పాఠశాలలకు కాలనీవాసులను తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు వాగు పొంగి పొర్లుతుందని,ముందు జాగ్రత్తలో భాగంగా కాలనీ వాసులను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు తెలిపారు.

## ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు విద్యుత్ పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఏడిఈ ప్రభాకర్ రావు



**జన్నారం, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు రైతులు విద్యుత్ పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఏడిఈ ప్రభాకర్ రావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు ఇనుప స్తంభాలను, సపోర్ట్ వైర్లను తాకరాదని, ఎక్కడైనా కరెంటు వైర్లు తెగిపడితే సంబంధిత విద్యుత్ సిబ్బందికి తెలియజేయాలని, వర్షాలు, మెరుపులకు విద్యుత్ పరికరాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇళ్లల్లో విద్యుత్ పరికరాల ను తడి చేతితో తాకితే షాక్ కొట్టే ప్రమాదం ఉందని, బట్టలు ఆరబెట్టుకునే తీగకు విద్యుత్ తీగలు కలగకుండా జాగ్రత్త పడాలని తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద శబ్దం వస్తే విద్యుత్ అధికారులకు తెలియజేయాలని, అనధికారికంగా ఫీజులు మార్చడం గాని, మరమ్మత్తులు చేపట్టడం వంటివి చేయొద్దని, అలాగే వర్షం పడుతున్న సమయంలో వ్యవసాయ మోటార్లు ఆన్ చేయవద్దని తెలిపారు. వీటిని పాటించడం వలన కొంతమేర విద్యుత్ ప్రమాదాలు అరికట్టవచ్చని ఏడికి ప్రభాకర్ తెలిపారు.

# జల దిగ్బంధంలో బాలికల గురుకుల పాఠశాల

- సందర్శించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ - అందరిని కడుపులో పెట్టి చూసుకుంటా అధైర్య పడొద్దు - ఎమ్మెల్యే అనిల్ జాధవ్ భరోసా







**ఇచ్చోడ, ఆగస్టు 16, (ప్రజాజ్యోతి) :** భారీ వర్షం కారణంగా ఇచ్చొడ మండల కేంద్రంలోని బాలికల రెసిడెన్షియల్ పాఠశాల జల దిగ్బంధంలో చిక్కుకుంది.

ఈ విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ దృష్టికి రాగానే భారీ వర్షాన్ని సైతం లె క్క చేయకుండా తక్షణమే పాఠశాలకు చేరుకొని పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థినీలకు ధైర్యం చెప్పారు. నియోజకవర్గంలో ఎక్కడ ఇబ్బందులు ఉన్నా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పటి కప్పుడు పరిస్థితులను తనకు అంద జేయాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే వెంట మండల నా యకులు ఏనుగు కృష్ణా రెడ్డి, నిమ్మల ప్రీతం రెడ్డి, లోక శీరీష్ రెడ్డి, నిమ్మల శివ కుమార్ రెడ్డి తదితరులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరద ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు విస్తృత పర్యటన

అండగా ఉంటాం అని భరోసా





**ఆదిలాబాద్ బ్యూరో, ఆగస్టు 16, (ప్రజాజ్యోతి) :**ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా పలు లోతట్టు ప్రాంతాలు నీట ముని గాయి. జిల్లా కేంద్రంలోని పలు కాలనీలు వరద నీళ్లల్లో మునిగిపోవడంతో వరద ముంపు ప్రాంతాల్లో ఎమ్మెల్యే పాయల్ శంకర్ పర్యటించారు. మహా లక్ష్మీ వాడ, తీర్పేల్లి, జి.ఎస్ ఎస్టేట్ తదితర కాలనీలో పర్య టించిన ఎమ్మెల్యే నడుమంటి నీళ్లలో నుండి నడుచుకుంటూ వెళ్లి ప్రజల ఇబ్బందులను తె లుసుకున్నారు. అదేవిధంగా ఆదిలాబాద్ రూరల్ మండ లంలోని యాపల్ గూడ, అంకొలి తంతోలి తదితర గ్రామా ల్లోని వరద ప్రాంతాల్లో సైతం ఎమ్మెల్యే పర్యటించారు. ప్రజ ల సమస్యలను అడిగి తెలు సుకున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా చర్య లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ కమి షనర్ రాజుతో పాటు పలువు రు బిజెపి పార్టీ నాయకులు ఉ న్నారు. నాయకులు విజయ్ రాము మహేందర్ సాయికిరణ్ రాకేష్ తదితరులున్నారు. ఇది లాఉండగా బోథ్ ఎమ్మెల్యే అని ల్ జాధవ్ సైతం స్పందించారు. బోథ్ నియోజకవర్గం లోని ఇచ్చోడ మండల కేంద్రము లో ఉన్న గిరిజన బాలికల గురు కుల పాఠశాల జల దిగ్బంధం లో చిక్కుకొని విద్యార్థులు తీవ్ర ఆందోళనకు గురి కావడం తో ఈ విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ హుటాహుటిన ఆ పాఠశాలకు చేరుకున్నారు. ఆ పాఠశాల కు వెళ్లడానికి నడుము మంటి నీళ్ళు ఉన్నప్పటికీ అందులో నడుచుకుంటూ వెళ్ళి పాఠ శా లకు చేరుకున్నారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని, అన్ని కష్టాలకు తాను తోడు, నీడై ఉంటానని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట స్థానిక బిఆర్ ఎస్ పార్టీ నాయకులు కృష్ణా రెడ్డి, గాడ్గేసబాష్, పాండు తదితరులు ఉన్నారు.

# నిర్మల్ పోలీస్ మీ పోలీస్

కడెం ప్రాజెక్టు దగ్గర కాపాలాగా శివంగులు, ప్రాజెక్టు రహదారి మూసివేత







**ఖానాపూర్ ఆగస్టు 16(ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఆదేశాల మేరకు, భారీ వర్షాల నేపథ్యంలో జిల్లాలోని ముఖ్య ప్రాజెక్టులు, ముఖ్యంగా కడెం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతాల్లో ఏవైనా విపత్కర పరిస్థితులు తలెత్తితే వెంటనే స్పందించేందుకు నిర్మల్ జిల్లా మహిళా ప్రత్యేక బృందం శివంగి పూర్తి స్థాయి సన్నద్ధతతో సిద్ధంగా శనివారం పనిలో నిమగ్నమై ఉన్నారు. కొద్ది కాలం క్రితమే ఈ శివంగి బృందానికి బాసర గోదావరి నదిలో ప్రత్యేక రెస్క్యూ శిక్షణ ఇవ్వబడిందని ఎస్పీ జానకి షర్మిల అన్నారు.

అలల మధ్య, గట్టిగా కొట్టే ప్రవాహం లోను ధైర్యంగా ప్రాక్టీస్ చేశారు. తాడు విసరడం, మునిగి పోయే వారిని పైకి లాగడం, బోట్ల సహాయంతో రక్షణ చేయడం, అత్యవసర సమయంలో ప్రథమ చికిత్స అందించడం వంటి అంశాల్లో వారిని నిపుణులుగా తీర్చిదిద్దారు. ఈ అనుభవం వల్ల శివంగి బృందం ఇప్పుడు మరింత ఆత్మవిశ్వాసంతో సహాయక చర్యలకు సిద్ధంగా ఉన్నారు.ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా కడెం ప్రాజెక్ట్ పరిసర ప్రాంతంల్లో ఎలాంటి ప్రమాదకర పరిస్థితులు ఏర్పడినా మేమున్నాం%లల% ప్రజల రక్షణ కోసం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నాంఅని ధైర్యంగా చెబుతున్నారు.

ఈ మేరకు ప్రాజెక్టు ముందు హెచ్చరిక బ్యానర్లను కట్టి ప్రజల్ని అప్రమత్తం చేస్తున్నారు.

**నిర్మల్ జిల్లా పలు ప్రాంతాల్లో ఎస్పీ స్వయంగా పర్యటన :** వర్షాల కారణంగా జిల్లా ఎస్పీ డాక్టర్ జి జానకి షర్మిల స్వయంగా రంగంలోకి దిగి నిర్మల్ పట్టణ తో పాటు పలు ప్రాంతాల్లో గల సిద్దాపూర్ వాగును స్వర్ణ కుంటాల కౌట్ల ఇతరత్త నీటి పరివాహక ప్రాంతాల గ్రామాలను సందర్శించి అక్కడ గల పురాతన ఇండ్లను గుర్తించి ఆ కుటుంబాలను కాలు చేయించి గ్రామపంచాయతీలకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు అలాగే ఎప్పటికప్పుడు స్వర్ణ కడెం ప్రాజెక్టుల ప్రాంతాల్లో ప్రజలు పశువుల కాపరులు అటువైపుగా ఎల్లరాదని సూచనలు చేస్తూ గ్లూకోల్డ్ పెట్రో కార్ల సిబ్బందిని నిరంతరం పోలీస్ అధికారుల బృందంలో గస్తీ చేపట్టాలని ఆదేశించారు ఎస్పీ వెంట నిర్మల్ ఎస్పీ రాజేష్ మీనా పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ రూరల్ కృష్ణ తోపాటు పట్టణ ఎస్సై సంజీవ్ గ్రామినా ఎస్ఐ లింబాద్రి తోపాటు సిబ్బందిని పెట్టేసుకొని ప్రమాదాలను అంచనా వేస్తున్నారు.

# దంచికొట్టిన జడివాన ఆసిఫాబాద్ జిల్లా ప్రజలు ఉక్కిరిబిక్కిరి జిల్లాను ముంచెత్తిన భారీ వర్షం...

జడివానతో ఇండ్లకే పరిమితమయిన రైతులు





**ఆసిఫాబాద్, (ప్రజాజ్యోతి) ఆగస్టు16 :** ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో శనివారం ఉదయం నుంచి కుండపోత జడివాన దంచికొడుతుంది.జిల్లా ప్రజలు కొండపోతా జడివాన కు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. దీంతో శనివారం వ్యవసాయ పనులకు వెళ్లాల్సిన రైతులు ఇండ్లకే శనివారం పూర్తిగా పరిమితం అయినట్లు జిల్లా రైతులు తెలిపారు. జిల్లాలోని,మండలాల్లోని పలు మార్గాల్లో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మరో రోజులపాటు జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణం విభాగం అధికారులు తెలిపారు.భారీ వర్షాలతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. పలు రైతుల పంటలు నీట మునిగాయి. కొందరి రైతుల పంటపొలాలు జవుకుకు తయారవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎడతెరిపి వర్షాలతో దౌరలు లేక కలపు పెరుగుతుందని పత్తి చెట్లు ఎదగకుండా ఉండిపోతున్నాయని వాపోతున్నారు. గ్రామాల్లోని వాగులు, వంకలు, ఒర్రెలు, కాలువలు, డ్రైనేజీలు ఉప్పొంగి పోతున్నాయి. వరుణ దేవుడు ప్రతాపాన్ని తగ్గించాలని రైతుల పంటలను కాపాడాలని రైతులు వేడుకుంటున్నారు.

**కొమురంభీం ప్రాజెక్టు గేట్లు తెరిచిన అధికారులు..:** ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా కొమరంభీం ప్రాజెక్టులోకి వరద నీరు భారీగా చేరుతోంది. దీంతో అధికారులు ప్రాజెక్టులోని మూడు గేట్లను 0.5 మీటర్ల మేర ఎత్తి 4,194 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. శనివారం ఉదయం నాటికి ప్రాజెక్టు నీటిమట్టం 237.10 మీటర్లకు చేరుకోవడంతో, మూడు గేట్లను ఎత్తి 3,029 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు మొత్తం నిల్వ సామర్థ్యం 10.393 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 5.461 టీఎంసీల నీరు నిల్వ ఉంది.

# జగమేలే దేవుడు.. నేడు బుడిబుడి అడుగుల బాలుడు

ఘనంగా శ్రీ మురళీకృష్ణని జన్మాష్టమి వేడుకలు





**వాంకిడి ఆగస్టు 16(ప్రజాజ్యోతి) :** మండల కేంద్రంలోని యాదవ సంఘం ఆధ్వర్యంలో దుష్ట శిక్షణ, శిక్ష రక్షణ కోసం ఈ భూమి మీద అవతరించిన అవతార పురుషుడు శ్రీకృష్ణ భగవానుడి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు, యాదవ కాలనీలో అడుగడుగునా పండుగ వాతావరణం నెలకొంది,,యాదవ సంఘం మండల అధ్యక్షులు పోర్ల శంకర్ జండా ను ఆవిష్కరించారు,యాదవ భక్తులు..భక్తి తొ., చేత వెన్న ముద్ద.. చెంగల్వ పూదండ,.. బంగారు మొలతాడు పట్టుదట్టి.. సందేతాయే తు ల ను.. సరిమువ్వ గజ్జలు.. చిన్ని కృష్ణ.. నిన్ను చేరి కొలతు... అనే సూక్తితో మనసారా ధ్యానించి , ప్రత్యేక పూజలు, అభిషేకాలు గా వించి, మనసారా చిన్నికృష్ణుని వేడుకున్నారు, గీతను బోధించి, మానవాళికి దిశా నిర్దేశం చేసిన ద్వారక మయుడి జన్మాష్ట వేడుకలకు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని, ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగిల్ విండో చైర్మన్ జాబోరే పెంటూ, పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు పొర్ల శంకర్, మాజీ వైస్ ఎంపీపీ దేవ గోని గొల్ల యాదవ్, మాజీ సర్పంచ్ బండే తుకారాం,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నారాయణ, నాయకులు దుర్గం ప్రశాంత్, దీపక్ ముండే, పెంటూ, జీవన్, బిజెపి నాయకులు సుచిత్, సదాశివ్, యాదవ సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## డేంజర్ జోన్‌లో కడెం ప్రాజెక్టు

- భారీగా చేరిన నీరు ఉధృతం
- ప్రాజెక్ట్ 17గేట్ల ఎత్తివేత





**ఖానాపూర్ ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలతో ఖానాపూర్ నియోజకవర్గంలోని కడెం ప్రాజెక్టులోకి వేల క్యూసెక్కుల వరద నీరు వచ్చి డేంజర్ జోన్‌లో ప్రాజెక్టు పడింది దీంతో అప్రమత్తమైన అధికారులు ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కడెం ప్రాజెక్టు గల 18 గేట్లలో 17 గేట్లను ఎత్తి దిగువన గోదావరిలోకి 1,56,376 క్యూసెక్కు నీటిని విడుదల చేసారు గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , మత్స్యకారులు గొర్ల, పశు కాపరులు గోదావరి పరివాహక ప్రాంతంలోకి వెళ్ళద్దని హెచ్చరికలు జారీ చేశారు. గోదావరి తీర ప్రాంతాలైన దేవునిగూడెం, రాంపూర్ బూత్కూర్, మున్యాల, గోడిసీర్యాల్ ,బుట్టాపూర్ గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల తాసిల్దార్ విశ్వాంబర్, నీటిపారుదల శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. దుగ ప్రాంతంలో నీరు వదలడం వల్ల పాండాపూర్ బ్రిడ్జ్ ఎడ్జ్ స్థాయికి చేరడంతో ఇరువైపులా పోలీసులు అప్రమత్తంగా కాపాలా కాస్తూ ప్రయాణికులకు వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా గస్తు నిర్వహిస్తున్నారు దీంతో ఆయా గ్రామాల ప్రజలు ఇప్పుడేం జరుగుతోని బిక్కుబిక్కుమంటూ భయాందోళనలో ఉన్నారు

## వాగులను తలపిస్తున్న రహదారి

- ప్రమాదాలకు నిలయంగా రోడ్డు
- ఇబ్బందులకు గురవుతున్న వాహనాదారులు
- డ్రైనేజీ వ్యవస్థ లేకే ఈ దుస్థితి



**ఖానాపూర్ ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** అధిక వర్షాలతో నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గంలో నీ వాగులు వంకలు చెరువులు ఉప్పొంగి పొగ గ్రామాల్లో సైతం గల రోడ్లు వాగులు, వంకలుగా తలపిస్తున్నాయి. పెంబి మండల కేంద్రానికి సత్తెనపల్లి మీదుగా వెళ్లే రహదారి వర్షాకాలంలో వాగుని తలపిస్తూ ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోంది. ఎడతెరిపి కురుస్తున్న వర్షాల కారణంగా డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో రోడ్డుపై వర్షపు నీరు నిలిచిపోతోంది. రోడ్డుపై నిలిచిపోయిన నీటిలో వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణం చేయాల్సి వస్తోంది. తరచూ వాహనాలు ఆగిపోవడంతో రాకపోకలు అంతరాయం కలుగుతున్నాయి. చిన్నపిల్లలు, వృద్ధులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకువెళ్లినా ఇప్పటివరకు ఎలాంటి చర్యలు చేపట్టకపోవడంతో ప్రజల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. వర్షాకాలం కొనసాగుతున్న నేపథ్యంలో రహదారి పరిస్థితి మరింత దారుణంగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.“తక్షణమే రహదారికి డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేసి నీరు వెళ్లే మార్గం కల్పించకపోతే ప్రమాదాలు తప్పవు” అని గ్రామ ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇక్కడ మండలంలోని మారుమూల అటవీ ప్రాంతాల్లో అయినా అల్లం పెల్లి గ్రామంలో వాగు ఉధృతంగా ప్రవహిస్తున్న తో రైతుల విద్యుత్ మోటార్లతోపాటు ట్రాన్స్ఫర్ లు వరద ఉధృతలకు రైతుల మోటార్లు ట్రాన్స్ఫార్మర్లు కొట్టుకుపోయాయి అల్లంపల్లి నుండి మంగళ సింగ్ తండా తదితర గోడలకు రాకపోకలు నిలిచిపోయి గ్రామస్తులు ఆందోళనకు గురవుతున్నారు

## మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి ఆశయాలను నెరవేరుస్తున్న నరేంద్ర మోదీ ప్రభుత్వం

- రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ సీనియర్ నాయకులు





**మంచిర్యాల, 16, ఆగస్ట్, (ప్రజాజ్యోతి) :** భారత రత్న ,మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి ఆశయాలను నరేంద్ర మోదీ ప్రభుత్వం నెరవేరుస్తున్నదని బీజేపీ సీనియర్ నాయకులు రఘునాథ్ వెరబెల్లి అన్నారు . భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజపేయి వర్ధంతి సందర్భంగా శనివారం బీజేపీ మంచిర్యాల జిల్లా కార్యాలయంలో వాజపేయి చిత్రపటానికి బీజేపీ రాష్ట్ర నాయకులు రఘునాథ్ వెరబెల్లి , బీజేపీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు .ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ, అటల్ బిహారీ వాజపేయి గారి జీవిత చరిత్ర అందరికీ స్ఫూర్తిదాయకమని,దేశరాజకీయ చరిత్రలో అన్ని రాజకీయ పార్టీల నేతలకు విలువలు నేర్పిన గొప్ప నాయకుడు వాజపేయి అని అన్నారు. వాజపేయి ప్రధాన మంత్రిగా ఉన్న సమయంలో పాకిస్థాన్ తో కార్గిల్ యుద్ధం సమర్ధవంతంగా ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. అటల్ బిహారీ వాజపేయి ఆశయాలను నరేంద్ర మోదీ ప్రభుత్వం నెరవేరు స్తుందని, పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడిన వ్యక్తి అటల్ బిహారీ వాజపేయి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు అమిరిశెట్టి రాజ్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేష్ గౌడ్, బియ్యాల సతీష్ రావు, తుల ఆంజనేయులు, జయరామ రావు, జోగుల శ్రీదేవి, ముదాం మల్లేష్, బెల్లంకొండ మురళి, మేడికొండ శ్రీనివాస్, బింగి సత్యనారాయణ, అవిడపు కుమార స్వామి, రాకేష్ రెన్వ, రెడ్డిమళ్ళ అశోక్, తరుణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# 33 వ రోజుకు చేరిన రైతుల రిలే దీక్షలు




**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** మక్తల్ నారాయణపేట కోడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు కోల్పోతున్న భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందే వరకు పోరాటం కొనసాగుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్ తెలియజేశారు. నారాయణపేట మున్సిపల్ పార్కు వద్ద భూనిర్వాశితుల చేపట్టిన రిలే దీక్షలు శనివారం తో 33 వ రోజుకు చేరుకున్నాయి. ప్రభుత్వం భూ నిర్వాసితుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఈ ఉ ద్యమం తీవ్రతరం అవుతుందని హెచ్చరించారు. ముఖ్యమంత్రి నియోజకవర్గం లగచర్లలో 20 లక్షలు పరిహారం అందిస్తూ ఒకరికి ఉద్యోగం ఇందిరమ్మ ఇల్లు తదితర బెనిఫిట్స్ కలగజేస్తున్న ప్రభుత్వం నారాయణపేట జిల్లా వాసుల పైన ఎందుకు కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. నెల రోజులకు పైగా వివిధ రూపాల్లో ఆందోళన చేస్తున్నప్పటికీ ప్రభుత్వం మొండిగా ఉండడం సరైన పద్ధతి కాదన్నారు. భూ నిర్వాసితులకు న్యాయమైన పరిహారం అందించేందుకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. భూ నిర్వాసితులు చేస్తున్న పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్రామిరెడ్డి, ధర్మరాజు, కుర్వ హన్మంతు, లక్ష్మీకాంత్, బలరాం, నరహరి, పవన్, తదితరులు పాల్గొన్నారు.

# 'సమాచార హక్కు చట్టంతో అవినీతిని నిర్మూలించాలి'



**గద్వాల ఆగస్టు16(ప్రజా జ్యోతి ప్రతినిధి):** సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి ప్రభుత్వంలో అవినీతిని ఎదుర్కోవడానికి ప్రజలను ప్రోత్సహించడం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ముఖ్య ఉద్దేశమని సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు డా.చంటి ముదిరాజ్ అన్నారు.గురువారం సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సభ్యులు ఏర్పాటు చేసిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా కార్యాచరణ సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ,సమాచార హక్కు చట్టం సాధన కమిటీ అనేది సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయడానికి,పౌరులకు సమాచారాన్ని పొందే హక్కును ఉపయోగించడంలో సహాయపడటానికి ఏర్పడిన కమిటీ అన్నారు.ఈ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని,సమర్థవంతంగా అమలు చేయడానికి, పర్యవేక్షించడానికి ప్రభుత్వంతో కలిసి కమిటీ పనిచేస్తుందన్నారు.ఈ సదస్సుకు గద్వాల్ జిల్లా అధ్యక్షులు మహేష్ గౌడ్ అధ్యక్షత వహించారు.ఈ కార్యక్రమంలో కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి వెంకటేశం, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎన్.దిలీప్ రావు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోపినాథ్ కట్టెకోల,రాష్ట్ర సంయుక్త కార్యదర్శి వై.కార్తీక్ రెడ్డి, నవీన్, శ్రీధరన్, ఎం ప్రతాప్, ఈరన్న గౌడ్, కాంచన వెంకటేష్, కాంచన లింగన్న, కే అశోక్ కుమార్ రెడ్డి,బోయ నాగరాజు,ఎం హనుమంతు,బి సిద్దయ్య, బోయ రామాంజనేయులు, డీలర్ కృష్ణ, రమేష్, శ్రీకాంత్, నరేష్, నాగేష్, అంజి, బషీర్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# సంగంబండ జలాశయంలోకి భారీ వరద ఉధృతి

## – 5 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్న అధికారులు



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):** ఎగువ కర్ణాటక,తెలంగాణ రాష్ట్రాల్లో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పెద్దవాగు ఉదృతంగా ప్రవహిస్తూ భారీగా వరద నీరు నారాయణపేట జిల్లా మక్తల్ మండలం సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి వచ్చి చేరుతుండడంతో అప్రమత్తమైన ఇరిగేషన్ అధికారులు డిఈ సురేష్,ఏఈలు సంజీవ్, భానుచంద్ 5 గేట్లు ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లోకి ఎగువ పెద్దవాగు నుండి 2500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండడంతో మూడు గేట్ల ద్వారా 2500 క్యూసెక్కుల వరదనీరు దిగువకు చేరుతుంది. సంగంబండ రిజర్వాయర్ పూర్తిస్థాయి నీటి నిలువ 3.317 టీఎంసీలు కాగా ప్రస్తుతం రిజర్వాయర్ లో 2.77 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. ఎగువ పెద్దవాగు నుండి వస్తున్న వరద నీటిని అధికారులు 5 ఐదు గేట్ల ద్వారా యధావిధిగా దిగువకు విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా డి ఈ సురేష్ మాట్లాడుతూ సంగంబండ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ దిగువ పెద్దవాగు పరివాహ ప్రజలు ఎవరు కూడా వాగులోకి వెళ్ళవద్దని అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కళ్యాణ్‌లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను అందించిన ఎమ్మెల్యే




**దేవరకద్ర ఆగస్టు 16 ప్రజా జ్యోతి** నియోజకవర్గంలో పలు మండలాలకు సంబంధించి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు శనివారము స్థానిక ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంపిణీ చేసిన చెక్కులను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎప్పుడు ముందంజలో ఉంటారని ఆయన అన్నారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు పేదింటి మహిళలకు ఒక వరం లాంటివని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## – విశ్వజన సంక్షేమమే విశ్వహిందూ పరిషత్ లక్ష్యం: విశ్వహిందూ పరిషత్ వి భీమ్ రెడ్డి



**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):** విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని నారాయణపేట రోడ్డు తిలక్ మార్గ్ నందు,అంబేద్కర్ చౌరస్తా యందు నేతాజీ మార్క్ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఓంకార కాషాయ ధ్వజాలను ఎగరవేసి శ్రీకృష్ణ జన్మాష్టమి పురస్కరించుకొని పట్టణంలోని అతి పురాతనమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలోస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విశ్వహిందూ పరిషత్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ నారాయణపేట జిల్లా గౌరవ సలహా సభ్యులు వి.భీమ్ రెడ్డి మాట్లాడుతూ విశ్వజన సంక్షేమమే విశ్వహిందూ పరిషత్ లక్ష్యం అని, హైందవ చైతన్యమే భారత సంక్షేమము దిశగా విశ్వహిందూ పరిషత్ పనిచేస్తుందని అన్నారు.1964 వ సంవత్సరంలో శ్రీకృష్ణ జన్మాష్టమి రోజుననే ముంబైలోని సాందీపని ఆవాసంలో పరమ పూజనీయ మాధవరావు సదాశివరావు గొల్వల్కర్ విశ్వహిందూ పరిషత్ ను స్థాపించారని సూచించారు. ప్రతి హిందువు హిందూ ధర్మ పరిరక్షణకు కంకణబద్ధులై హైందవ ధర్మాన్ని,సంస్కృతి సాంప్రదాయాలను, కాపాడాలని సూచించారు. భగవాన్ శ్రీకృష్ణుడు జీవితం సర్వ మానవాళికి ఆదర్శనీయమని, పూజనీయమని,ధర్మ పరిరక్షణకై శ్రీకృష్ణుడు చూపిన మార్గదర్శనములో ప్రతి ఒక్కరు ముందుకు నడవాలని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా సహా కాయదర్శి భాస్కర్ రెడ్డి, ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, వాకిటి భీమన్న, మల్లికార్జున రావు, తిరుపతి శ్రీను, బజరంగ్ దళ్ నారాయణపేట జిల్లా సహా సంయోజక్ పసుపుల భీమేష్, ప్రఖండ సంయోజక్ రాహుల్, సాహ సంయోజక్ శివ, పరశు రాం, నర్సింహా రెడ్డి, కృష్ణ మూర్తి,బజరంగ్ దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసుల హక్కులకై ఉద్యమిద్దాం

## – ఎమర్జెన్సీని మించిన ఆపరేషన్ కగార్‌ను నిలువరిద్దాం



**గద్వాల( ప్రజా జ్యోతి) ఆగస్టు 16:** భారతంలో గత ఏడు నెలలుగా మావోయిస్టుల ఏరివేతలో భాగంగా అమాయకులైన ఆదివాసీలను ఎన్కౌంటర్లకు హత్యలు చేసి వాళ్లకు డ్రస్సులు తొడిగించి మావోయిస్టులనిముద్ర వేయడంవల్లఆదివాసుల జీవించే హక్కుకు బంధం కలుగుతుంది.కావున భారత రాజ్యాంగం ప్రకారం జీవించే హక్కును కాపాడవలసిన ప్రభుత్వం,ఆదివసుల జీవితాలను చిద్రం చేస్తుంది కావున కేంద్ర ప్రభుత్వ బలగాలకు మావోయిస్టులకు మధ్య జరిగే పోరాటంలో ఆదివాసులు బలి చేయడందుర్మార్గం గతంలో ఆదివాసీ మహిళ ఆరు నెలల పాపకు పాలిస్తుండగా పోలీసుల కాల్పుల్లో ఆరు నెలల అమ్మాయి చనిపోయింది దీనిబట్టి ప్రభుత్వం నక్సలైట్ల పేరుతో ఆదివాసులను కూడా భయభ్రాంతులకు గురిచేసి అడవిని కాళీ చేయించి.పెట్టుబడుదారులకు అడవుల్లో ఉన్న అపారమైన ఖనిజ సంపద వారికి కట్టబెట్టాలని ప్రభుత్వం కుట్రపూరితంగా ఆపరేషన్ కగారు పేరుతో ఉద్యమకారు కారులను అంతం చేస్తామని ప్రకటించడం అంటే జీవించే హక్కు ఆర్టికల్ 21 ధిక్కరించడమే అవుతుంది.ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం మావోయిస్టుల పేరుతో గడ్చిరోలి ప్రాంతాలలో ఆదివాసుల జాతి హననం కొనసాగుతున్నది ఆ ప్రాంతాలలో 28 రకాల ఏడు లక్షల కోట్ల ఖనిజ సంపద ఇతర అడవి సంపదను దోచిపెట్టడానికి కార్పొరేట్ సంస్థలతో కేంద్ర ప్రభుత్వం చేసుకున్న 175 ఒప్పందాలను అమలు చేయడం కోసం ప్రజలపై చేస్తున్న కార్పొరేట్ యుద్ధమే అతర్యుద్ధం. మనదేశంలో 461 ఆదివాసి తెగలు ఉండగా 92 శాతం మంది అడవి పైనే ఆధారపడి జీవిస్తున్నారు.పాలకులు అధికారులు పోలీసు యంత్రాంగం కార్పొరేట్ సంస్థలు క్రిమినల్స్ కలిసి,కుమ్మక్కై ఆదివాసుల సంపదను దోపిడీ చేస్తున్నారు.దోపిడి నిరాఘ్టటంగా కొనసాగడానికి అక్కడున్న ఆదివాసీలను అక్కడినుండి ఖాళీ చేయించి వెళ్ళగొట్టాలి అందుకోసం మొత్తం ఆదివాసి సమాజాన్ని భీతావహనం చేయాలి. ఆదివాసీల 1996 పేసా చట్టం 2006 హక్కుల చట్టం రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్లో వారికి ఉన్న హక్కులను అడగకుండా చేయాలి అందుకే రెండు మూడు కిలోమీటర్ల చొప్పున వందలాది పోలీస్ క్యాంపులను నెలకొల్పి,లక్షలాది పోలీసు బలగాలను మోహరించి.ఆదివాసులు రోజువారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్న యుద్ధమే ఆపరేషన్ కగార్ ఈ మధ్యకాలంలో కేంద్ర ప్రభుత్వం ఒక కార్పొరేట్ సంస్థకు బస్టర్ లో900 ఎకరాలు భూమిని అప్పజెప్పి కేంద్ర పర్యావరణ శాఖ గడ్చిరోలిలో 1,20,000 చెట్లను కొట్టి వేయడానికి అనుమతించింది.పర్యావరణం దెబ్బతిని మానవజాతి,జంతువులుపక్షులు వాటి ఉనికికి తీవ్రమైన సంక్షోభానికిగురి కాబోతుంది. ఆదివాసి జీవించే హక్కుకు మాత్రమే కాదు.ఈ భూమిపై జీవిస్తున్న సకల మానవకోటికి జీవించే హక్కుకు పర్యావరణం వల్ల నష్టం జరుగు తోంది. కాబట్టి వెంటనే ప్రభుత్వం ఆపరేషన్ కంగార్ నిలిపివేసి శాంతి చర్చలు జరిపి అడవులను ఆదివాసుల జీవించే హక్కులను కాపాడుతూ పర్యావరణాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక నిర్వహిస్తున్న సభను విజయవంతం చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా శాఖ,కన్వీనర్,కే, గోపాల్,తెలంగాణ రైతాంగ వేదిక రాష్ట్ర కార్యదర్శి,చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కన్వీనర్ బి,జ్యోతి, గద్వాల జిల్లా కమిటీ నాయకురాలు వెంకటమ్మ,తెలంగాణ ప్రజ ఫ్రంట్ రాష్ట్ర కోకన్వీనర్,శంకర ప్రభాకర్,ఉమ్మడి జిల్లా ఉప అధ్యక్షుడు పి నాగరాజు,పౌర హక్కుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు,ఎండి సుభాన్, తెలంగాణ జన సమితి గద్వాల్ జిల్లా నాయకులు ఆలూరు ప్రకాష్ గౌడ్. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఇగ్బాల్, సిపిఐ పార్టీ గద్వాల జిల్లా కార్యదర్శి బి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రారంభమైన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

## – స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి




**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):** శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని నారాయణపేట జిల్లా మక్తల్ పట్టణంలోని అతీ పురాతనమైన శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పునర్నిర్మాణం తర్వాత శ్రీ వేణుగోపాలస్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన తర్వాత ఆలయంలో నిర్వహిస్తున్న తొలి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. అనాదిగా వస్తున్న సాంప్రదాయ ప్రకారం శ్రీకృష్ణ జన్మాష్టమికి ఒకరోజు ముందే కాలినడకన యువకులు పసుపుల గ్రామ సమీపంలో ప్రవేశిస్తున్న కృష్ణా నదికి వెళ్లి పుణ్య స్థానాలు ఆచరించి తీసుకువచ్చినటువంటి పవిత్ర కృష్ణ నది జలాలతో పాటు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ప్రతి ఏటా శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి ఆలయంలో నిర్వహించేటటువంటి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించే కార్యక్రమం నేటి నుంచి ఒక సాంప్రదాయంగా కొనసాగాలన్న ఉద్దేశంతో మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి లలిత స్వామివారికి పట్టు వస్త్రాలను ఆలయ కమిటీ సభ్యులు,భజన భక్తులు గ్రామ శివారు నుండి కురువ డోలు చప్పుడులతో భజన పాటల మధ్య ఊరేగింపుగా శ్రీ వేణుగోపాల స్వామి దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం మంత్రి వాకిటి శ్రీహరి సతీమణి లలిత స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం ఆలయ అర్చకులు నది జలాలతో శ్రీ వేణుగోపాల స్వామి వారికి అభిషేకం, పంచామృత అభిషేకం తో పాటు ప్రత్యేక అలంకరణ చేసి స్వామివారికి మహా మంగళహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వెంకటేష్ చారి మాట్లాడుతూ శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా శనివారం రాత్రి 11:51 నిమిషాలకు శ్రీకృష్ణుడు జన్మిస్తాడని అనంతరం ఉయ్యాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ఆదివారం సాయంత్రం ఆరు గంటలకు పాలఉట్ల కార్యక్రమం ఉంటుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు,భజన బృందం భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి విషయంలో రాజీ పడేది లేదు..

## – స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే.. సీసీ కుంట రూపురేఖలు మారుస్తా.. ఎంపీ డీకే అరుణమ్మ





**దేవరకద్ర ఆగస్టు 16 ప్రజాజ్యోతి** అభివృద్ధి విషయంలో తాను రాజు పడే లేదు అని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే సీసీ కుంట రూపులేఖలు మారుస్తామని పాలమూరు ఎంపీ డీకే అరుణమ్మ అన్నారు. శనివారము నియోజకవర్గ పరిధిలో చిన్నచింతకుంట మండల కేంద్రంలో రూ.18లక్షలతో ఎంపీ నిధులతో నిర్మించనున్న 2 కమ్యూనిటీ హాల్స్ పనులకు స్థానిక బీజేపీ నాయకులతో కలిసి డీజే అరుణమ్మ భూమి పూజ చేశారు. అంతకు ముందు వాల్మీకి దేవాలయం, మాతా గంగా భవాని ఆలయాల్లో ప్రత్యేక పుజలు చేశారు. తదుపరి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రూ. 18 లక్షల ఎంపీ నిధులతో 2 కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. అని ఆమె తెలిపారు.త్వరలో పూర్తి చేసుకొని వీటిని ప్రారంబించుకుంటాము అని ఆమె చెప్పారు. అభివృద్ధి విషయంకో రాజీపడేది లేదు అని ఆమె అన్నారు. నాకు ఎంపీ కోటా కింద వచ్చే నిధులలో ఒక్కో నియోజకవర్గానికి రూ.65 లక్షల చొప్పున నిధులు ఇస్తూ అభివృద్ధి పనులు చేస్తున్నాం అని ఆమె తెలిపారు. ఇప్పటికే సీసీ కుంటలో రూ. 2.05 లక్షల ఎంపీ నిధులతో హై మాక్స్ ఎల్ఈడి లైట్స్ ఏర్పాటు చేయడం జరిగింది అని ఆమె తెలిపారు. అవకాశం ఇవ్వండి.. అభివృద్ధి చేసి చూపిస్తాము అని ఆమె చెప్పారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రాలేదు గత పదేళ్ల బి ఆర్ఎస్ పాలన చూశారు, ఇప్పుడు మోసపూరిత కాంగ్రెస్ పాలననూ చూస్తున్నారు అని ఆమె చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈసారి బీజెపికి అవకాశం ఇవ్వండి ఈసారి సీసీ కుంట మండలంలో అన్ని గ్రామాల సర్పంచ్ లను గెలిపించండి అభివృద్ధి బాధ్యత నేను తీసుకుంటాను అని ఆమె తెలిపారు. కేంద్రం నుంచే ప్రతి రూపాయిని ప్రజలకు చేరవేసే బాధ్యత నాది అని ఆమె అన్నారు. కేంద్రం నుంచి వచ్చే పైసలతోనే ప్రజలకు లబ్ది చెందుతుందని లోకల్ బాడీ ఎన్నికల్లో గెలిస్తే కేంద్రం చేసే పనులు, పథకాలు తెలుస్తాయి అని ఆమె అన్నారు. ఇప్పుడు లోకల్ బాడీల్లో గెలిస్తేనే రేపు రాష్ట్రంలో మనం అధికారంలోకి వస్తాం అని ఆమె చెప్పారు. అభివృదధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి మోదీ వికసిత్ భారత్ లక్షనికి ప్రతి ఒక్కరు మద్దతుగా తెలపాలి అని ఆమె కోరారు. అభివృద్ధి అంతా మా నిధులతోనే. తెలంగాణలో జరిగే ప్రతి అభివృద్ధి కేంద్ర నిధులతోనే గ్రామాల్లో సీసీ రోడ్డులు, అంగన్వాడీ భవానాలు, మధ్యాహ్న భోజనం, వీడి దీపాలు, స్మశాన వాటికలు కేంద్రం నిధులతోనే. రేషన్ బియ్యం ఇస్తున్నాం ముద్ర విశ్వకర్మ లోన్స్ ఇస్తున్నాం, రైతులకు కిసాన్ సమ్మాన్ నిధులస్తున్నాం అని ఆమె తెలిపారు. పీఎం ఆవాస్ యోజన కింద నిరుపేదలకు ఇల్లు కట్టిస్తున్నాం అని ఆమె తెలిపారు. రైతులకు కిసాన్ సమ్మాన్ ఏడాదికి 12వేల చొప్పున నిదులు ఇస్తున్నాం అని ఆమె చెప్పారు. ఒక ఎకరాకు ఏడాదిలో 20 వేల చొప్పున ఎరువులపై సబ్సిడీ ఇస్తున్నాం అని ఆమె తెలిపారు.ఇచ్చిన మాటను తప్పుండా అన్ని వర్గాల అభివృద్దే లక్ష్యంగా కృషి చేస్తున్న ఘనత ప్రధాని మోదీ దే గ్రామాల్లోని పొలాల్లో మందులు పిచికారి చేసుకునేలా కేంద్రం సబ్సిడీపై రైతులకు డ్రోన్స్ ఇస్తోంది అని ఆమె తెలిపారు. బోయ వాల్మీకిలకు భరోసా బోయ వాల్మీకిలను ఎస్టి జాబితాలో చేర్చాలని ఇప్పటికే పార్లమెంట్ లో నేను కొరాను, ఇదే విషయమై కేంద్ర మంత్రిని కూడా కలిశాము అని ఆమె చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయంలో సానుకూలంగా ఉన్నది అని ఆమె తెలిపారు. ఈ విషమై ఇప్పటికే రాజ్యసభలో ఎంపీ లక్ష్మణ్ కూడా ప్రస్థావించారు అని ఆమె తెలిపారు. వాల్మీకిలను ఎస్టి జాభితలలో చేర్చేలా నా శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను అని ఆమె చెప్పారు. నా పార్లమెంట్ పరిధిలో ఉన్న బోయ వాల్మీకిలను ఎస్టి జాబితాలో చేర్చాలని మాట్లాడితే కొందరు అభ్యంతరం చెబుతున్నారు అని ఆమె అన్నారు. ఇలాంటి అపోహలు అన్ని పోయి మీ చిరకాల కల ఎస్టి జాభితాలో చేర్చేలా నా వంతు కృషి చేస్తాను అని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, పాలమూరు పార్లమెంట్ బిజెపి కన్వీనర్ పవన్ కుమార్ రెడ్డి, నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండ ప్రశాంత్ రెడ్డి, నంబిరాజు, రమేష్, బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద రెండు గేట్లు ఓపెన్

## – సందర్శకులు తాకిడి



**దేవరకద్ర ఆగస్టు 16 ప్రజాజ్యోతి** ఉమ్మడి జిల్లాలోని భారీ మధ్యతరః ప్రాజెక్ట్ అయిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు వద్ద వరద నీరు ఎక్కువగా రావడంతో అధికారులు శనివారం ఉ దయం రెండు గేట్లను ఓపెన్ చేసి దిగువకు నీటిని విడుదల చేశారు. దీంతో అక్కడ సందర్శకుల తాకిడి కూడా పెరిగింది.గత వారం రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు ప్రాజెక్టు దగ్గర 31 అడుగులకు నీరు చేరింది. మొత్తం 33 అడుగులకు గాను 31 ఫీట్ల వద్ద నీరు ఉన్నది. ఇన్ఫ్లో 1500 క్యూసెక్కుల నీరు ఉండగా ఔట్ ఫ్లో 1 500 క్యూసెక్కులు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 2.270 టిఎంసిలు ఉండగా ప్రస్తుతం నీటి నిలవ 2.2 టీఎంసీలు నీరు ఉన్నాయని అధికారులు తెలిపారు. చుట్టుపక్కల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు. రెవెన్యూ అధికారులు ఇరిగేషన్ అధికారులు కోయిల్ సాగర్ ప్రాజెక్ట్ డ్యాం సందర్శించారు. ఏవైనా అవసరం ఉంటే కంట్రోల్ రూములు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు చెప్పారు.

## మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించిన జన్నపురెడ్డి

**భీమదేవరపల్లి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** మృతుల కుటుంబాలను పరామర్శించిన బిజెపి నాయకులు వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి.హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం కొత్తకొండ గ్రామంలో ఇటీవల మరణించిన పొడపర్తి సరోజన, జోడుముంతల లింగయ్య, సిద్దమల్ల ఎల్లయ్య కుటుంబ సభ్యులను బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించారు.వారి మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. వారి మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసి వారి ఆత్మ కి శాంతి చేకూరాలని భగవంతుడు వారి కుటుంబానికి మనో ధైర్యాన్ని ప్రసాదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కంకల సదానందం, ముంజల నారాయణ,పొడపర్తి రమేష్,కోడం శివకృష్ణ,బొల్లవేని రాజు, సిద్ధమల్ల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ముష్కే రవి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి వివేక్



**భీమదేవరపల్లి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి గడ్డం వివేక్. మంత్రి గన్మెన్ ముష్కే రవి కుటుంబాన్ని రాష్ట్ర కార్మిక మైనింగ్ శాఖ మంత్రి జి.వివేక్ పరామర్శించారు. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూరులో తన గన్మెన్ ముష్కే రవి, ఏఆర్ సీఐ రజనీకాంత్ తల్లి లచ్చమ్మ సంవత్సరికం సందర్భంగా హాజరైన మంత్రి వివేక్ ఆమె చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చెన్నూరు కాంగ్రెస్ నాయకులు కరుణాసాగర్ రావు, హేమంత్ రెడ్డి, గజ్జల రమేష్,మంగ రామచంద్రం, జక్కుల అనిల్, మాడుగుల కృష్ణకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీని ఓడించడానికి మిత్రపక్షాలతో కలసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నా

**– సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జి ప్రభాకర్ రెడ్డి**



**హసన్‌పర్తి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** దేశంలో బీజేపీ పార్టీని ఓడించడమే సీపీఐ(ఎం) ప్రధాన లక్ష్యమని హనుమకొండ జిల్లా కార్యదర్శి జి.ప్రభాకర్ రెడ్డి అన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలో శనివారం జరిగిన సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి మండల కమిటీ సభ్యుడు పుల్ల అశోక్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన జి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే కార్పొరేషన్, గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీజేపీని ఓడించడానికి సీపీఐ(ఎం) కృషి చేస్తుందన్నారు. పార్టీ నిర్ణయించిన కొన్ని స్థానాల్లో పోటీ చేస్తామన్నారు. బీజేపీని ఓడించడానికి మిత్రపక్షాలు ముందుకు వస్తే వారితో కలసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.బీజేపీ అన్ని వర్గాల ప్రజలను అన్యాయానికి గురిచేసిందని, అదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆయన విమర్శించారు. ప్రజల్లో ఉండి వారి సమస్యలను తెలుసుకొని పోరాటం చేయాలని మండల కమిటీ సభ్యులను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మడిరాజుల రాములు, జిల్లా కమిటీ సభ్యురాలు వేలు రజిత, మండల కమిటీ సభ్యులు మంద సుచందర్, వేలు సుమన్, జి.సతీష్, ఎన్.మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సేవ చేయడమే శ్రీనివాస్ రెడ్డి లక్ష్యం

**– మండల బిఆర్ఎస్ పార్టీ కార్యదర్శి పూస మధు**



**గాయపర్తి ఆగస్ట్ 16 ప్రజాజ్యోతి :** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకుశనివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పేరికేడు గ్రామంలోబీఆర్ఎస్ పార్టీ నాయకులు గాదె ఆంజనేయులు ఇటీవల అనారోగ్యంతో మరణించగా, శనివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను అందజేసిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులుపరుపాటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కుటుంబ సభ్యులకు అందించిన రాయపర్తి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు,మండల పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు గుగులోత్ జాజు నాయక్, ఫౌండేషన్ ప్రతినిధి గజావెల్లి ప్రసాద్, మండల పార్టీ ముఖ్య నాయకులు సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, చందు లక్ష్మన్, ఐత జంపి, పిరని రాజుస్థానిక నాయకులు అయిన తాజా మాజీ సర్పంచ్ చిన్నల రాజబాబు, మాజీ ఎంపీటీసీ బండి రాజబాబు, పిఎసిఎస్ డైరెక్టర్ కుల్ల వెంకన్న, పార్టీ ముఖ్య నాయకులు ఆకుల సమ్మయ్య,ఎండీ అంజాద్, నిమ్మలా మధు, ఎండీ రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా కష్టాలు

**– గ్రోమోర్ షాపు తెరవక ముందే క్యూలైన్లో రైతులు**



**బయ్యారం, ఆగస్టు 16 ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో వర్షాల ఆధారంగా పోడు సాగు భూములలో ఏజెన్సీ రైతులు సుమారుగా 10 నుంచి 15 వేల ఎకరాలు మొక్కజొన్న పంటను సాగు చేస్తున్నారు.దీనికి రైతులు పంటకు యూరియా కోసం మండల కేంద్రంలోని గ్రోమోర్ ఎరువుల షాపు నందు షాపు తెరవకముందే ఉదయం నుండి రైతులు తమ చెప్పులను క్యూ లైన్ లో ఉంచి యూరియా కోసం రైతులు పెద్ద సంఖ్యలో పడిగాపులు కాస్తున్నారు. దీనిపై ఏవో రాంజీ వివరణ కోరగా కొంతమంది రైతులు,దళారి వ్యాపారులు తమకు కావలసిన యూరియా కంటే ఎక్కువ మొత్తంలో యూరియాను నిలువ చేస్తున్నారని,అలా నిల్వ చేసిన యూరియా దళారులు ఎక్కువ రేట్లకు అమ్ముతుండటం వలన యూరియా కృత్రిమ కొరత ఏర్పడుతుందని, యూరియా దొరకదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా కావలసినప్పుడు తీసుకుంటే ఏ ఇబ్బంది ఉండదని తెలిపారు. ఈ సందర్భంగా రైతులు నానో యూరియాను యూరియాకు ప్రత్యామ్నాయంగా వాడకంపై దృష్టి సారించాలన్నారు.

# వల్లభాపూర్ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభం





**ఎల్కతుర్తి ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామం శ్రీ పశుపతినాథ్ దేవస్థానం శివాలయంలో త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ, శివాలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలలో భాగంగా శనివారం ఉదయం 9 గంటలకు శ్రీకృష్ణ భగవాన్ వారి ప్రతిమను ప్రతిష్ఠించి పూజా కార్యక్రమాలు నిర్వహించామని ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శ్రీ శ్రీ శ్రీ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరుల స్వామివారు రచించిన త్రైత సిద్ధాంత భగవద్గీత గ్రంథంలోని శ్లోకాలను వచనాలను ప్రతి ఒక్కరికి సరళమైన భాషలో అర్థం అయ్యే విధానం గా రూపొందించడం జరిగింది అని అన్నారు. దైవ జ్ఞాన విశేషాల్లో భాగంగా దేవాలయం సంప్రదాయాల్లో ఆత్మజ్ఞానం,తెలుగు పండుగల విశిష్టత, మరియు తెలుగు నెలల విశిష్టత, త్రైత సిద్ధాంత భగవద్గీత శ్లోకముల సారముతో పాటు ప్రతి సమస్యకు పరిష్కార మార్గాలు ఉన్నాయని ప్రజలందరూ దైవ జ్ఞానం గ్రంథాలను చదివి ఆచరణలో తెచ్చుకొని దైవ సన్నిధి మోక్షం పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో త్రైత సిద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక ఎల్కతుర్తి కమిటీ అధ్యక్షులు సదానిరంజన్ సిద్ధాంతి సభ్యులు శివ నారాయణ సింగ్, వెంకటేష్, రాకేష్, కీర్తన్, సాకేత్, రేవతి కల్పన రాణి, శ్రీలత,స్రవంతి, తనుషా, దివిజ, క్షేత్రజ్ఞ, మోక్షజ్ఞ, ఋషి, భవిజ్ఞ, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## తోటి మిత్రునికి అంత్య క్రియల్లో సహాయం చేసిన స్నేహితులు

**స్నేహబంధానికి నిదర్శనంగా అంత్యక్రియల్లో పాల్గొని దహన కార్యక్రమం నిర్వహించిన క్లాస్ మేట్స్**



**ఆత్మకూరు, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** తమతో పాటు చదువుకున్న చిన్న నాటి స్నేహితుడు అనారోగ్యంతో మృతి చెందాడు. ఆర్థికంగా ఎంతో ఇబ్బందుల్లో ఉన్న వారి కుటుంబానికి దహన కార్యక్రమం చేసే స్తోమత లేదు. విషయం తెలుసుకున్న చిన్న నాటి స్నేహితులు ఒక్కటై తమ స్నేహితునికి దహన కార్యక్రమాలు నిర్వహించారు. పూర్తి ఖర్చులు భరించి తమ స్నేహానికి ఉన్న విలువను సమాజానికి చాటి చెప్పారు. వివరాల్లోకి వెళితే.. హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రం జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో 1996-97 సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న మేడిపల్లి రాజేష్ (40) శనివారం రోజున అనారోగ్యంతో మృతి చెందాడు. అతని కుటుంబ పరిస్థితి ఆర్థికంగా ఎంతో వెనుకబడింది. కనీసం దహన కార్యక్రమాలు నిర్వహించడానికి ఎంతో ఇబ్బంది పడుతున్న క్రమంలో రాజేష్ తో పాటు చదువుకున్న తోటి సహచర విద్యార్థులు అంతా ఒక్కటై కొంత డబ్బులు వేసుకొని దాహన కార్యక్రమాలు పూర్తి చేశారు. సహ విద్యార్థులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. మిత్రుడిని చివరి యాత్రలో తాము తోడుగా ఉండాలని భావించి, అతని అంత్యక్రియలకు హాజరై దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కన్నీటి కళ్లతో తాము చివరి వీడ్కోలు పలికిన సహవిద్యార్థి జ్ఞాపకాలు ఎల్లప్పుడూ తమతోనే ఉంటాయని స్నేహితులు తెలిపారు. పూర్వ విద్యార్థులు వంగాల భగవాన్ రెడ్డి, బూర బాలకృష్ణ, తోట దేవేందర్, లక్కర్స్ కుమార్ స్వామి, నంద్యాల రాజమౌళి, దండబోయిన రమేష్, కందికొండ మల్లికార్జున్, నామతాబాజీ సతీష్, బలభద్ర జితేందర్, ఓరుగంటి కరుణాకర్ రెడ్డి, తాళ్ల మహేందర్ తదితరులు దహన కార్యక్రమాలకు సహాయం అందచేశారు. భవిష్యత్తులో రాజేష్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. మృతునికి భార్య, కుమారుడు ఉన్నారు.

## మేడ్చల్‌లో జరిగే సిపిఐ పార్టీ రాష్ట్ర 4వ మహాసభలను జయప్రదం చేయండి



**బయ్యారం, ఆగస్టు 16. ప్రజాజ్యోతి :** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం ఈ నెల 20,21,22న మేడ్చల్‌లో జరగనున్న సిపిఐ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభల పోస్టర్లను శనివారం సిపిఐ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభలలో తెలంగాణలో జాతీయ రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై చర్చిస్తారన్నారు.రాష్ట్రంలో బిజెపిని అధికారంలోకి రానివ్వకుండా పోరాడాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారన్నారు. తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ఎక్కువ ఎమ్మెల్యే సీట్లలో పోటీ చేయడానికి ఇప్పటినుండే పార్టీ కార్యకర్తలను సన్నద్ధం చేస్తామ న్నారు. రాష్ట్రంలో రానున్న మున్సిపాలిటీ, జెడ్పిటిసి, గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలవడానికి కార్యకర్తలని సన్నద్ధం చేస్తారన్నారు.రాష్ట్ర మహాసభల్లో దేశంలో బిజెపి మోడీ అరాచకాలను ఎలా తిప్పి కోట్టాలో కార్యకర్తల్ని సన్నద్ధం చేస్తారన్నారు, తెలంగాణలో పార్టీని బలోపేతం చేయడానికి కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారన్నారు.ఈ మహాసభలలో జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా ముఖ్యఅతిథిగా పాల్గొంటారు.పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సిపిఐ బయ్యారం మండల కార్యదర్శి సారిక శ్రీనివాస్,నాదెండ్ల పద్మ,కలింగ రెడ్డి,వీరన్న, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మాల "శ్రీ లక్ష్మి నరసింహ స్వామి".. దర్శించుకున్న బానోత్ కిషన్ నాయక్ బృందం



**సంగెం, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** కొమ్మాల శ్రీ లక్ష్మీనరసింహస్వామిని శనివారం రోజున మండలంలోని బిక్కోజినాయక్ తండా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బానోత్ కిషన్ నాయక్ బృందం దర్శించుకున్నారు. అనంతరం గ్రామస్థులందరూ సుఖసంతోషాలతో ఉండాలని పాడి పంటలు మంచిగా పండాలని కోరుకున్నారు. దర్శించుకున్న వారిలో బానోతు రవి నాయక్,బానోతు రామ్ చందర్ నాయక్, జరుపల మహేష్ నాయక్,బానోతు శ్రీకాంత్, రాజేష్, భూక్య సంతోష్ నాయక్, భూక్యా వినయ్, బానోతు రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో నూతన రేట్ల పట్టిక అమల్లోకి ఆవిష్కరణ

**– నాయి బ్రాహ్మణ సేవా సంఘంమండల అధ్యక్షులు మేడిపెల్లి నరేష్**



**టేకుమట్ల ఆగస్టు 16 ప్రజాజ్యోతి :** టేకుమట్ల మండల నాయి బ్రాహ్మణుల జీవనోపాధి రక్షణను దృష్టిలో ఉంచుకొని శ్రీ లక్ష్మీనరసింహ నాయి బ్రాహ్మణ సేవా సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో నూతన రేట్ల పట్టికను ఆవిష్కరించి,రేట్ల పట్టికను అమల్లోకి తీసుకురానున్నట్టు మండల అధ్యక్షులు మేడిపెల్లి నరేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తరాలు మారినా కూడా కనీస జీవనోపాధి లేని పరిస్థితుల్లోఉన్న నాయి బ్రాహ్మణుల బాధలను దృష్టిలో ఉంచుకొని ఈ రేట్ల పెంపు నిర్ణయం తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. పెరిగిన ధరలు, సామాన్య ఖర్చులతో జీవితాన్ని గడపడం కష్టంగా మారిందని, అందువల్ల మండల ప్రజలు ఈ రేట్లను అర్థవంతంగా స్వీకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్, కోశాధికారి నీలిగొండ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు మేడిపెల్లి మొగిలి, మురహరి రవి, చెన్న సరోత్తం, మేడిపెల్లి సారయ్య,సోన్నాయిల మల్లయ్య,మురహరి సాంబయ్య, సారయ్య, సంతోష్,సుధాకర్,మేడిపెల్లి శివ కోటి, ముత్యాల రాజు మరియు మండల నాయి బ్రాహ్మణులు పాల్గొన్నారు.

## చింతలపల్లి(వాలునాయక్)తండా..లో ఘనంగా శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు...!

**– కృష్ణుని వేషాదరణలో అందరిని అలరించిన భూక్య నియన్ నాయక్ రాథోడ్**



**సంగెం, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** శ్రీ కృష్ణజన్మాష్టమిని పురస్కరించు కొని మండలంలోని చింతలపల్లి(వాలు నాయక్ తండా)గ్రామంలో భూక్యా నియన్ నాయక్ రాథోడ్ కృష్ణుని వేషాదరణతో అందరని అలరించాడు. నియన్ తల్లిదండ్రులు భూక్య ఝాన్సీ-వినోద్ నాయక్ తమ పిల్లోడిని కృష్ణునిగా అలకరించి స్థానిక దేవాలయంలో ప్రత్యేక పూజాలు నిర్వహించారు.

## హర్యానా మాజీ గవర్నర్ దత్తాత్రేయను మర్యాదాపూర్వకంగా కలిసిన మొల్గురి శ్రీనివాస్(చౌకిధార్)



**సంగెం, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా పర్యటనకు విచ్చేసిన మాజీ హర్యానా గవర్నర్ బీజేపీ సీనియర్ నాయకులు బండారు దత్తాత్రేయని బీజేపీ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిసి పూలబొకే ఇచ్చి శాలువాతో సన్మానించారు. అనంతరం పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు.

## గ్రీన్ వుడ్ స్కూల్లో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని గ్రీన్ వుడ్ పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు కన్నయ్య, గోపిక వేషధారణలో అలరించారు. చిన్నతనంలో కృష్ణుడు అల్లరి పిడుగుల వెన్నదొంగల ఉట్టి కొట్టే విధానం చిలిపి చేష్టలతో జీవిత పరమార్థాన్ని తెలిపిన తీరును చిన్నారులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం నిలిపే సామాజిక ఉత్సవమని మన దేశ సంస్కృతి సాంప్రదాయం ఆచార వ్యవహారాలు పండుగల రీతుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉట్టి కొట్టిన విజేత అయిన శ్రేయాస్ అను విద్యార్థికి 1016 రూపాయలు నగదు బహుమతిని పాఠశాల యజమాన్యం అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చీర్ల శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్ ఆకుతోట రాజ్ కుమార్,ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం





**దామెర, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :** రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. హనుమకొండ జిల్లా దామెర మండలంలోని లాదెళ్ల గ్రామంలో శనివారం ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ ఆధ్వర్యంలో గ్రామంలోని రూరల్ హెల్త్ సెంటర్ లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసి బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మరియు పాలకవర్గం మాట్లాడుతూ.. లాదెళ్ల గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించి బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి 90 మందికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. సీజనల్ వ్యాధులు రాకుండా పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు డా.జె.కిషన్ రావు, డా.మొహమ్మద్ తయార్ మసూద్, రెడ్ క్రాస్ సిబ్బంది గుల్లెపెల్లి శివకుమార్, ఎ.గంగాధర్, సతీష్, శ్రీకాంత్, నర్సింహ చారి, కిట్స్, వరంగల్ విద్యార్థి జి.వర్షిత్ మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## లహరి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**కరస్పాండెంట్ రవిచంద్ర**





**రాయపర్తి, ఆగస్టు 16, ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని లహరి ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ స్కూల్‌లో శనివారం శ్రీకృష్ణాష్టమి వేడుకలు విద్యార్థులతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ టీ. రవిచందర్ విద్యార్థులతో కృష్ణుడు, గోపికలు, యశోదల, వేషధారణలతో ఆట పాటలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కృష్ణుడిగా సిద్దార్థ్, దేవాన్ష్, వేదంష్, రిషివర్ధన్, యశోదగా వర్షిత, గోపికలుగా, వేద, నిత్య, రియాన్సికా, ఆధ్య, ఆశ్రిత, శ్రీవిద్య, స్నితిక, సహన్య, రశ్మిత, నిత్యశ్రీ, నిధి, రిషిక, త్రిపురేశ్వరి, మనుశ్రీలు వేషధారణతో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ రవిచందర్, ప్రధానోపాధ్యాయులు ఉమారాణి, ఉపాధ్యాయులు సబితా, భాగ్యలక్ష్మి, జ్యోతి, శ్వేత, స్వాతి, అన్నపూర్ణ, స్రవంతి, రవళి, స్వర్ణలత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 1వ తరగతి విద్యార్థులకు టై బెల్టులు పంపిణీ

**పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్**



**రాయపర్తి ఆగస్టు 16 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న విద్యార్థి తల్లిదండ్రులు అయిన తేవాసి రావుజి శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మన పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు టై బెల్ట్ బ్యాడ్జి ఇవ్వడం జరిగింది. వారికి పాఠశాల తరుపున ధన్యవాదములు తెలియచేసి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్ కుమార్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారె కృష్ణమూర్తి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయ బృందం స్వాతి శ్రీదేవి ,మురళి ,నరేష్, వివేక్ రాజేంద్రప్రసాద్, ఉర్దూ మీడియం పాఠశాల ఉపాధ్యాయులు సహస్త తఫీమ్ లు పాల్గొనడం జరిగింది.?

## భవన నిర్మాణ కార్మిక సంఘ మండల మహాసభలను జయప్రదం చేయండి

**-సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం**

మునగాల ఆగస్టు 16 (ప్రజా జ్యోతి):- భవన నిర్మాణ కార్మిక సంఘం మునగాల మండల 5వ. మహాసభలు ఈనెల 18న సోమవారం నాడు జరుగు మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం సుందరయ్య భవనంలో షేక్



దస్తగిరి అధ్యక్షతన జరిగిన భవన నిర్మాణ కార్మిక సంఘం సమావేశంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మిక సంఘం గత మండల మహాసభ నుంచి నేడు జరగబోతున్న మండల మహాసభ వరకు గత కార్యక్రమాల సమీక్ష పై చర్చించుకుని భవిష్యత్తు కర్తవ్యాలను ఈ నెల 18న సోమవారం నాడు జరుగు 5వ మండల మహాసభలో రూపొందించుకొని కార్మికుల న్యాయమైన కోరికలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారం కొరకు నిరంతరం పని చేస్తామని తెలియజేస్తూ కార్మికులందరూ ఈ మహాసభలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరినారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు షేక్ దస్తగిరి మండల కార్యదర్శి నాగేంద్రబాబు మండల సహాయ కార్యదర్శి అల్లి నాగరాజు సెంట్రింగ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షులు కోలా ఆంజనేయులు ఉపాధ్యక్షులు షేక్ సైదా షేక్ జాన్ పాషా షేక్ కాజా, జి కనకయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి...!

**టూ టౌన్ పోలీసుల అవగాహన**

మిర్యాలగూడ, ఆగస్టు 16,(ప్రజాజ్యోతి): సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలని మిర్యాలగూడ పట్టణ టూ టౌన్ ఏఎస్ఐ మట్టయ్య



అన్నారు. శనివారం మిర్యాలగూడలోని ఎన్ఎస్పి క్యాంప్ మహిళా క్యాంటీన్ వద్ద సైబర్ నేరాలు,ప్రజలు సులువుగా మోసం పోవడంపై అవగాహన కల్పించారు. మీ ఫోన్లకు వచ్చే అనవసర మెసేజ్ ల పట్ల అప్రమత్తంగా ఉండా లని సూచించారు. సులువుగా డబ్బులు సంపాదించడం,తక్కువ కాలంలో ఎక్కువ డబ్బులు ఇస్తాం అనే వారి పట్ల జాగ్రతగా వుండాలని కోరారు. విద్యార్థులు పెడత్రోవ పట్టకుండా తల్లిదండ్రులు జాగ్రతలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా గంజాయి,డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమం హెడ్ కానిస్టేబుల్ బిక్కునాయక్, కానిస్టేబుల్ సైదులు, రామయ్య,రాంజీ నాయక్ బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, నర్సయ్య,రామావతారం, మంగ్తనాయక్,జయరాజు,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామానికి ఐమాక్స్ లైట్స్ మంజూరు

నాగారం ఆగస్టు 16 ప్రజా జ్యోతి. నాగారం మండలం ఫణిగిరి గ్రామానికి స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్



సహకారంతో గ్రామానికి మూడు ఐమాక్స్ లైట్లను దాదాపు 5 లక్షల వ్యయంతో మంజూరు చేయగా ఎస్సీ కాలనీలో, సంత జరిగే ప్రదేశంలో, మ్యూజియం పక్కన ఏర్పాటు చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, యువజన సంఘాల నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎర్ర యాదగిరి, జిల్లా నాయకులు పానుగంటి నరసింహారెడ్డి, మాజీ ఎంపీటీసీ నాతి పద్మ వీరమల్లు గౌడ్, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ,తిరుమలగిరి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జంపాల రవి, గుడి చైర్మన్ లక్ష్మీకాంత్, పిఎసిఎస్ డైరెక్టర్లు అవిలయ్య, రావుల సత్తయ్య, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు బత్తుల కరుణాకర్, శేఖర్ రెడ్డి, నాతి వెంకన్న, మందుల వెంకన్న, యాట భాస్కర్, చుక్క మల్లేష్, ఆకారపు సోమయ్య, వెంకటయ్య, కొమురె శీను, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యా వాలంటరీ 7500 అందజేత

నార్కట్ పల్లి, ఆగస్టు 16 ( ప్రజా జ్యోతి ): చిన్న నారాయణపురం ప్రభుత్వ పాఠశాలలో విద్యా వాలంటరీగా సేవలందిస్తున్నటువంటి రేణుకకి పాఠశాల పూర్వ విద్యార్థి మెరుగు శ్రవణ్ కుమార్ ఒక నెల జీతం 7500 అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పాన్ ఫౌండర్ మామిళ్ల సత్తిరెడ్డి, నరాల నరసింహ, వంగూరి స్వామినాథ, నూకల జానయ్య, గుండెబోయిన వెంకన్న, సిగ బిక్షం, మెరుగు మహేష్, కొత్త సురేష్ పాల్గొన్నారు.



# ఆపదలో ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్

**మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి**

గరిడేపల్లి,ఆగస్టు 16(ప్రజా జ్యోతి): ఆపదలో ఆపన్న హస్తం సీఎం రిలీఫ్ ఫండ్ అని మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మూలగుండ్ల సీతారాంరెడ్డి అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన ఏడుగురు అనారోగ్య కారణల వాళ్ళ హాస్పిటల్ లో జాయిన్ అవ్వగా ఆర్థిక సహాయం కింద 2,84,500 రూపాయలను గ్రామ శాఖ అధ్యక్షుడు యోహాన్ ఆధ్వర్యంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సీతారాంరెడ్డి,మాజీ జెడ్పిటిసి బచ్చలకూరి మట్టయ్య అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అనేకమంది నిరుపేద కుటుంబాలను ఆదుకోవడం జరిగిందన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహాయ సహకారాలతో గ్రామం అభివృద్ధి పథంలో నడుస్తుదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని కాపాడుకుంటుందన్నారు. భవిష్యత్‌లో కూడా మండలంలో ఆరోగ్య సమస్యలతో సతమతమవుతున్న నిరుపేదలకు అండగా ఉంటామన్నారు. అంతేకాకుండా వారికి కార్పొరేటు వైద్యం అందించడం



జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆరె.కృష్ణారెడ్డి,మాజీ ఎంపీటీసీ గుండ్ల సత్యనారాయణ రెడ్డి,పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మూలగుండ్ల సుధాకర్ రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బచ్చలకూరి కృష్ణప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యం

వలిగొండ ఆగస్టు 16 ప్రజా జ్యోతి అర్హులైన ప్రతి పేదవారికి ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తుందని స్థానిక శాసనసభ్యులకు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని దేవిశ్రీ గార్డెన్స్ లో ఆహార భద్రత పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులతో పాటు జాతీయ కుటుంబ ప్రయోజన పథకం కింద మండల పరిధిలో 52 మంది వితంతువులకు చెక్కులు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ వలిగొండ మండల పరిధిలో దాదాపు 3000మందికి రేషన్ కార్డులు పంపిణీ చేస్తున్నామని. గత కేసీఆర్ ప్రభుత్వం 10ఏండ్లలో ఏ ఒక్కరికి ఒక్క రేషన్ కార్డు ఇయ్యలేదని అన్నారు. నాడు వైయస్.ఆర్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని మల్లీ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నామని అన్నారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో దొడ్డు బియ్యంకి బదులుగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని,గత కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు



చేసిందని అయినా అప్పులు కట్టుకుంటూ అన్ని అభివృద్ధి పనులు, అన్ని పథకాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల ఆశిస్సులు కాంగ్రెస్ పార్టీపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ఉండాలని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి, మండల తహసిల్దార్ జి దశరథ, మండల అభివృద్ధి పరిషత్ అధికారి జలంధర్ రెడ్డి, డిప్యూటీ తహసిల్దార్ పల్లవి రెడ్డి,రెవెన్యూ ఇన్స్పెక్టర్ కరుణాకర్ రెడ్డి, ఐలాపురం నాగేష్, సీనియర్ అసిస్టెంట్ మనోహర్, సబ్ ఇన్స్పెక్టర్స్ వి.యుగంధర్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో శనివారం రోజున





శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కృష్ణుడు గోపికల వేషధారణలో కనుల విందుగా కనిపించారు. అలాగే పాఠశాలలో ఉట్లు కొట్టారు. అనంతరం సాంస్కృతిక నృత్యాలు చేసి సరదాగా గడిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చెరుకు లింగస్వామి ఉపాధ్యాయ బృందం కళావతి, ఉమా, అర్చిత, కుసుమాంజలి, స్పందన, సంధ్యారాణి, స్వప్న, భానుచంద్రిక, పావని, సంతోష, మేఘమాల, దీపన, శిల్ప,పూజ,నందిని, అంజలి, రమ్య, కీర్తన తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన ఎన్నారై రాజిరెడ్డి

**ప్రథమ, ద్వితీయ శ్రేణి విద్యార్థులకు ఎన్నారై రాజిరెడ్డి ప్రోత్సాహక, బహుమతులు అందజేత**

ఆలేరు, ఆగష్టు 15(ప్రజా జ్యోతి): ఆలేరు మండలం టంగుటూరు



గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడం రమాదేవి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు దేశభక్తి గీతాలతో దేశవాళీ తీరులో గ్రామంలో కలియతిరిగారు. ఈ సందర్భంగా పాఠశాల శ్రేయోభిలాషి, ఎన్ఆర్ఐ కట్ట రాజి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, పాఠశాల అభివృద్ధికి ఎల్లప్పుడూ తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పదోతరగతిలో ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణుడైన విద్యార్థులు గజరాజు ప్రణయ్‌కి పది వేలు, ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణుడైన మహంకాళి ఉదయ్‌కి ఐదు వేల నగదు, బహుమతులు అందజేశారు. విద్యార్థుల కృషిని ప్రశంసిస్తూ, మరింత శ్రద్ధతో చదువుకోవాలని ప్రోత్సహించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు కోడం రమాదేవి మాట్లాడుతూ పాఠశాలలో ఇటీవల చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఇటీవల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అందజేసిన షూస్‌ను అన్ని విద్యార్థులకు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి నృత్యాలు, పాటలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి కుమార్, శ్రీనివాసు, కుమారస్వామి, ఖాజా అలీ, లింగయ్య గార్లు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, మహిళా సంఘాల సభ్యులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా నల్లపోచమ్మ దేవాలయ ప్రథమ వార్షికోత్సవం

భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి): పట్టణ కేంద్రం పోచమ్మవాడలోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ దేవాలయం ప్రథమ వార్షికోత్సవం వేడుకలు శనివారం రోజున



శాస్త్రోక్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం గణపతి హోమం,శ్రీ నల్ల పోచమ్మ దేవి అభిషేకం, దైవ యజ్ఞం, మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కట్కూరి పాండురంగం గౌడ్ గౌరవాధ్యక్షులు కోయడ నరసింహ గౌడ్,గునిగంటి మల్లేష్ గౌడ్, తండా వెంకటేష్ గౌడ్ ఉపాధ్యక్షులు డబ్బికా సాయిష్, భోగచంద్రశేఖర్, మంగళపల్లి రాజా రమేష్ ప్రధాన కార్యదర్శి బుడుగు లింగం గౌడ్ కోశాధికారి మాటూరి రామకృష్ణ, బుడిగే బాబు గౌడ్, శెట్టి శ్రీనివాస్, కీర్తి భాస్కర్, కుక్క కుమార్ భక్తులు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మునుగోడు కోసం కాదు... కాంట్రాక్టు బిల్లుల కోసమే రాజగోపాల్ రెడ్డి రాజీనామా డ్రామాలాట

సంస్థాన్ నారాయణపురం, ఆగస్టు 16, (ప్రజాజ్యోతి) : కాంట్రాక్టుల కోసమే కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రాజీనామా, మంత్రి పదవి డ్రామా లాడుతున్నాడని మునుగోడు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఎద్దేవా చేశారు. కాంట్రాక్టు నిధుల కోసం అంటే ప్రజలు చీదరించుకుంటారనే భయంతో మంత్రి పదవి కోసం రాజీనామా అంటూ కొత్త డ్రామాలకు తెరతీసాడని ఎద్దేవా చేశారు. మునుగోడు అభివృద్ధి కోసం మంత్రి పదవిని అడగడం లేదని గతంలో బిజెపి ఇచ్చిన 18 వేల కోట్ల కాంట్రాక్టు బిల్లుల కోసమే మరో మారు రాజీనామా, మంత్రి పదవి డ్రామాలు ఆడుతున్నాడని ధ్వజమెత్తారు. సంస్థాన్ నారాయణపురం మండలం కంకణాలగూడెం గ్రామంలో శనివారం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విలేకరులతో మాట్లాడారు. గతంలో 18 వేల కోట్ల కాంట్రాక్టు కోసమే బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని పడగొట్టాలని దుష్ట బుద్ధితో రాజీనామా చేసి ఉప ఎన్నికలను తెచ్చారని ప్రభాకర్ రెడ్డి గుర్తు చేశారు. ఆ ఉప ఎన్నికల్లో ప్రజలు రాజగోపాల్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పారన్నారు. 18 వేల కోట్ల కాంట్రాక్ట్ ను దక్కించుకున్న రాజగోపాల్ రెడ్డి మళ్ళీ కాంగ్రెస్ లోకి వచ్చి మునుగోడు ప్రజలపై ప్రేమ ఉన్నట్లు నాటకాలు ఆడుతున్నాడన్నారు. బిజెపి నుంచి మళ్లీ కాంగ్రెస్ లోకి రావడంతో ఆ 18 వేల కోట్ల కాంట్రాక్టు డబ్బులను బిజెపి నిలిపి వేసిందని తెలిసిందన్నారు. బిజెపి



నిలిపివేసిన కాంట్రాక్టు డబ్బుల కోసమే మళ్లీ రాజీనామా డ్రామాలను మొదలుపెట్టాడని ఎద్దేవా చేశారు. నిజంగా మంత్రి పదవి కోసమైతే అధిష్టానాన్ని అంతర్గతంగా అడుగుతారు కానీ బహిరంగంగా సభలలో సమావేశాలలో పదవి కోసం డ్రామాలు ఆడరని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం లేదన్నావు ఇప్పుడు నీ ప్రభుత్వమే ఉంది కదా నిధులు ఎందుకు తెచ్చి అభివృద్ధి చేయడం లేదని నిలదీశారు. ఐదేళ్లు ఎంపీగా మూడున్నర ఏండ్లు ఎమ్మెల్సీగా నాలుగేళ్లు ఒకసారి ఎమ్మెల్యేగా మరో రెండేళ్ల నుంచి ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ఈ 14 ఏళ్లలో ఈ ప్రాంతానికి ఒక్క రూపాయి నిధులైన తెచ్చావా అని నిలదీశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రిది ఒక బాట, మంత్రులది మరో మాట, ఇక్కడ రాజగోపాల్ రెడ్డి ది కాంట్రాక్టుల బాటని ఎద్దేవా చేశారు. సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా ఏవో పనులు చేస్తున్నట్లు ప్రచారం ప్రచారం చేసుకుంటున్నా మీరు ఆ నిధులు ఎక్కడి నుంచి వస్తున్నాయో చెప్పగలవా అని ప్రశ్నించారు. రోడ్ల మంత్రిగా ఉన్న మీ అన్నను ఏనాడైనా మునుగోడు నియోజకవర్గం అని నిలదీశారు. మునుగోడు ప్రజలు ఇచ్చిన ఎమ్మెల్యే పదవిని అడ్డుపెట్టుకొని కాంట్రాక్టర్లను తెచ్చుకోవడానికి మంత్రి పదవి డ్రామాలు, రాజీనామా డ్రామాలు ఆడుతున్నారని వాటిని ప్రజలు గమనిస్తున్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెబుతారని ప్రభాకర్ రెడ్డి హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు నర్రి నరసింహ, నాయకులు జక్కిడి ధన్వంత రెడ్డి, చిలువేరు కృష్ణయ్య, నరసింహ నాయక్, మురిదొడ్డి జంగయ్య, మరుదొడ్డి అంజయ్య, రాచకొండ గిరిబాబు, రవీందర్, కద్దాల కిషన్, గాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు బుక్స్ ప్లేట్లు పంపిణీ

మునుగోడు ఆగస్ట్ 16,( ప్రజా జ్యోతి ): మండల పరిధిలోని కొంపల్లి గ్రామంలో ప్రైమరీ స్కూల్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనానికి కావలసిన 60 ప్లేట్లను, బుక్స్ గాను మరియు జెడ్పిఎస్హెచ్ స్కూల్ కు 10000 రూపాయలు డొనేషన్ చేశారు మానవత దృక్పథంతో గోలి అనిల్ విద్యార్థులకు అందజేశారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ. విద్యార్థులకు సేవ చేయడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో. వెదిరే పూలమ్మ ఫౌండేషన్ చైర్మన్ విజయేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## భారీ వర్షంతో నీట మునిగిన సిర్నపల్లి బ్రిడ్జి వంతెన

– చెరువుల తలపిస్తున్న బ్రిడ్జ్







**ఇందల్వాయి, మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండల కేంద్రంలోని సిర్నపల్లి గ్రామ శివారులోని ఎడతెరిపిలేని భారీ వర్షాల నేపథ్యంలో సిర్నపల్లి గ్రామ బ్రిడ్జి నీటితో మునిగిపోయింది. దీంతో అప్రమత్తమైన మండల పరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు, తహసిల్దార్ వెంకట్రావు, పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు ట్రాక్టర్లను రోడ్డుకు అడ్డంగా పెట్టి రాకపోకలను నిలిపివేశారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు,గ్రామస్తులు సూచించారు.వర్షాలు తగ్గుముఖం పట్టే వరకు ప్రజలు బయట ప్రయాణాలను కొనసాగించవద్దని కోరారు. అత్యవసర పరిస్థితుల ఉంటేనే వేరే రోడ్డు మార్గం ద్వారా వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి గ్రామస్తులు గ్రామ అభివృద్ధి కమిటీ తదితరులు పాల్గొన్నారు. శిథిలవస్థలో ఉన్న కుటుంబాలను సురక్షిత ఇళ్లలోకి తరలించిన పంచాయతీ కార్యదర్శి అశోక్ మండల కేంద్రంలోని నల్లవెల్లి గ్రామంలో శిథిలవస్తా ఇల్లాలో నివసిస్తున్న కుటుంబాలను సురక్షిత ఇళ్లలోకి తరలించారు. భారీ వర్షాలు తగ్గేవరకు ఇక్కడి నుండి తమ సొంత ఇళ్ళలకు వెళ్ళవద్దని సూచించారు.

## 10మంది పేకాటరాయుళ్లు అరెస్ట్

– 10 ఫోన్లు, 11 ద్విచక్రా వాహనాలు, రూ. 43,150 నగదు స్వాధీనం



**ఎల్లారెడ్డి ఆగస్టు- 16(ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డి మండలంలోని వెలుట్ల గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో ఎల్లారెడ్డి ఎస్సై మహేష్ తన సిబ్బందితో కలసి వెల్లుట్ల గ్రామ శివారు ప్రాంతంలో పేకాట ఆడుతున్న 14 మందిలో నలుగురు పరారు కాగా, పది మందిని అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్సై మహేష్ తెలిపారు. పేకాట ఆడుతున్న వారి నుంచి రూ.43,150 నగదు, 11 ద్విచక్ర వాహనాలు, 10 మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. చట్టవ్యతిరేక కార్యకాలాపాలకు పాల్పడితే ఎలాంటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## వాగు ప్రవాహాన్ని పరిశీలించిన తహసిల్దారు, ఎంపీడీవో

– తాసిల్దార్ ఉమలత – ఎంపీడీవో నాగేశ్వర్





**రామారెడ్డి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి లో వర్షపాతం జిల్లాలో అతి భారీ వర్షం నమోదు కావడం జరిగింది. ఈ కారణంగా శుక్రవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి కన్నాపూర్ నుండి గర్గుల్ వరకు గల సర్వీస్ రోడ్డు పై ఉన్న వాగు ఉప్పొంగి ప్రవహించడంతో తాసిల్దార్ ఉమలత, ఆర్ఐ రవికాంత్, ఎంపీడీవో నాగేశ్వర్, ఎంపీ ఓ తిరుపతిరెడ్డి, పరిశీలించారు. అనంతరం స్థానికులకు రాకపోకలను నిలిపివేసి ప్రత్యామ్నాయం కలిగిన రోడ్డు నుండి ప్రజలు వెళ్లవలసిందిగా తెలపడం జరిగింది. అదేవిధంగా భారీగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో శిథిలావస్థలో ఉన్న కుటుంబాలు వదిలి పునరావస కేంద్రానికి చేరుకోవాలని తెలిపారు. అదేవిధంగా వర్షం కారణంగా కూలిపోయిన, లేదా పాక్షికంగా, నష్టం జరిగిన ఇండ్ల కు సంబంధించి రెవెన్యూ కార్యాలయంలో బాధితులు వారి వివరాలు అందించాలని అన్నారు. వరద వృద్ధితి భారీగా ఉండటంతో స్థానిక పోలీస్ సిబ్బంది కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రాకపోకలను నిలిపివేశారు.

### మహాలక్ష్మి పథకంతో పెరిగిన
## రద్దీని తగ్గించేందుకు కొత్త బస్సులు

– ఎక్స్ప్రెస్ బస్సు సర్వీసులను పచ్చ జెండా ఊపి ప్రారంభం





**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 16.** బాన్సువాడ టీజీ ఎస్ఆర్టిసి డిపోకు కెటాయించిన రెండు కొత్త ఎక్స్ప్రెస్ బస్సు సర్వీసులను నిజామాబాద్ నుండి జహీరాబాద్ (వయా బోధన్, బాన్సువాడ, నిజాంసాగర్ )బాన్సువాడ నుండి నారాయణఖేడ్ (వయా పిట్లం, నిజాంపేట్) సర్వీసు బస్సులను శనివారం డిపో వద్ద జెండా ఊపి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు తెలంగాణలో మహాలక్ష్మీ పథకం అమల్లోకి తెచ్చి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళలు, విద్యార్థినుల ప్రయాణాలు బాగా పెరిగాయి. మహాలక్ష్మి పథకంతో పెరిగిన రద్దీని తగ్గిం చేందుకు అందుబాటులో కొత్త బస్సులు పాల్గొన్న బాన్సువాడ డిపో మేనేజర్ ఆర్ సరిత దేవి, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### నిజాంసాగర్ డ్యాం సందర్శించిన
## తెలంగాణ రాష్ట్ర ఆగ్రో చైర్మన్ కాసుల బాలరాజ్



**బాన్సువాడ టౌన్ ప్రజా జ్యోతి ఆగస్టు 16.** నిజాంసాగర్ డ్యామ్ ని సందర్శించిన రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ ఛైర్మన్ కాసుల బాలరాజు వరద పరిస్థితి గూర్చి ఏ ఈ సాకేత్ కి అడిగి వివరాలను తెలుసుకున్నారు వరద తీవ్రతను బట్టి ప్రణాళిక చేసుకోవాలని సూచించారు కార్యక్రమంలో నాయకులు జిల్లా మైనారిటీ అధ్యక్షులు కాలేక్,మధుసూదన్ రెడ్డి,గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఇందల్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మాత్తుగా తనిఖీ చేసిన డాక్టర్ నరేంద్ర కుమార్





**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండలంలోని వైద్య విధాన పరిషత్ కమిషనర్ డాక్టర్ అజయ్ కుమార్ డైరెక్టర్ ఆఫ్ మెడికల్ అండ్ ఎడ్యుకేషన్ డాక్టర్ నరేంద్ర కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మందులు వివరాలను ఫార్మసిటి విజయలక్ష్మి అడిగి తెలుసుకున్నారు. ఎమర్జెన్సీ మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. శ్రీధర్ వ్యాధులు ప్రబలుతున్న దృశ్య సీజన వ్యాధులకు ఉపయోగపడే మందులను అందుబాటులో ఉంచాలని ఫార్మసిస్ట్ ను విజయలక్ష్మిని ఆదేశించారు. పాము కాటు కుక్క కాటు మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ భువనను రక్తహీనతకు హెూమియోలో గల మందులు ప్రజలకు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. సెల్ కౌంటర్లు రక్తానికి సంబంధించిన పూర్తి పరీక్షలు చేస్తున్నారా టీహబ్ ను పూర్తిగా వినియోగించుకోవాలని ల్యాబ్ టెక్నీషియన్ అనిత రాథోడ్ ను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయ్ ఆసుపత్రి ని పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక వైద్యాధికారిని డాక్టర్ క్రిస్టినా ను ఆదేశించారు. డెంగ్యూ కేసుల వివరాలను స్థానిక ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ ను అడిగి తెలుసుకున్నారు. ఇన్ పేషెంట్ సేవలను స్టాఫ్ నర్స్ గంగమని, ప్రకాష్ ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ రాజశ్రీ,జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ జిల్లా ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ అంజన, జిల్లా సర్వలిన్స్ ఆఫీసర్ డాక్టర్ నాగరాజు, జిల్లా ఎంక్వస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ రాజు అత్యవసరంగా ఎపిడమిక్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ వెంకటేష్, పాల్గొన్నారు.

## స్థానిక ఎమ్మెల్యే ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన

– ఎమ్మెల్యే మదన్మోహన్ రావు





**రామారెడ్డి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం లో ఎమ్మెల్యే పర్యటనలో భాగంగా మండలంలోని కన్నాపూర్, కన్నాపూర్ తండా, పోసానిపేట్ మరియు ఉప్పల్వాయి గ్రామలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. నేరుగా లబ్దిదారులతో మాట్లాడుతూ సమస్య ఉన్న దగ్గర అధికారులతో మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించారు. ఇంకేమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. పేదోడు ఇల్లు కట్టి గృహప్రవేశం చేసిన రోజే విజయం సాధించిన వాళ్ళం అవుతామణి అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ కాలనీ లు ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్ ని కలిసి నియోజకవర్గానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరినట్లు తెలిపారు.రాష్ట్రంలోనే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎల్లారెడ్డి నియోజకవర్గాన్ని ప్రథమ స్థానం లో నిలిపెందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.అనంతరం ఏకదటిగా కురుస్తున్న వర్షానికి కన్నాపూర్ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో బ్రిడ్జి పై నుండి రాకపోకలు నిలిచిపోతే ఎమ్మెల్యే గ్రామస్థులతో కలిసి బ్రిడ్జి ని సందర్శించి సంబంధిత అధికారులతో మాట్లాడారు.


## విక్రయానికి సిద్ధంగా ఉన్న గణనాథుడు

– బిజీబిజీగా తయారీదారులు – అడ్వాన్సులు చెల్లిస్తున్న ఉత్సవ కమిటీలు



**ఎల్లారెడ్డి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి** వినాయక చవితి ఉత్సవాలను గణనాథులు విక్రయానికి సిద్ధమవుతుంన్నాయి. జిల్లాలోని గణనాథుడి తయారీ కేంద్రాల్లో వినాయక విగ్రహాలను తయారుదారులు ఇప్పటికే వందల వేల సంఖ్యలో రంగురంగులతో తయారుచేసి మార్కెట్లో అమ్మడానికి సిద్ధం చేశారు. ఎల్లారెడ్డి పట్టణంలోని వంగపల్లి కాంప్లెక్స్ ఏరియాలో గత నాలుగు సంవత్సరాలుగా వినాయక విగ్రహం తయారుచేసి వివిధ ప్రాంతాలను తరలిస్తున్నారు. ఒక అడుగు ఎత్తు విగ్రహాలను మొదలుకొని 10 ఫీట్ల ఎత్తు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు తయారుచేసి వాటికి రంగులు అద్భుతుని అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. పట్టణంలో వినాయక చవితి సంబరం అప్పుడే మొదలైంది గతంలో ఎప్పుడో ఒక గల్లీలో వినాయక మండపం ఏర్పాటు చేస్తే అక్కడే పండుగ వాతావరణం ఉండేది కానీ ప్రస్తుతం ప్రతి గల్లీ గల్లి గల్లి లో వినాయక విగ్రహాలు కొలువు తీరుతున్నాయి. మండపాలు విగ్రహాలు అవసరమైన వస్తువులను ఇప్పటినుంచి సమకూర్చుకోవడంలో ఉత్సవ కమిటీ సభ్యులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే కొందరు ఉత్సవ కమిటీ సభ్యులు అడ్వాన్సుగా వినాయక విగ్రహాలను బుకింగ్ చేసుకుంటున్నారు. ఈనెల 27న వినాయక చవితి సందర్భంగా మండలంతోపాటు వివిధ గ్రామాల్లో వినాయక మండపాలను ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేయడం మొదలుపెట్టారు. మట్టి విగ్రహాలు తయారీ మేలు పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను ప్రతిష్టించి పూజలు నిర్వహించాలని పర్యావరణ పరిరక్షకులు శాస్త్రాలు చెబుతున్నప్పటికీ ఏటా ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ప్రతిమాల సంఖ్య పెరుగుతుంది. ఈ విగ్రహాలు ఆకాశనయంగా ఉండటంతో వాటిపై ఎక్కువ మంది ఉత్సవ కమిటీ సభ్యులు ముగ్గు చూపుతున్నారు. ముందస్తు ఆర్డర్లు ఎల్లారెడ్డి, లింగంపేట్, నాగిరెడ్డిపేట్, నిజాంసాగర్ నుంచి ముందస్తుగా ఆర్డర్లు వస్తున్నాయని ప్రతి మాల తయారీదారులు చెబుతున్నారు. ఏడు నెలల ముందు నుంచే విగ్రహాలు తయారు చేస్తున్నారు తయారీకి అవసరమైన మూడుసార్లు కొబ్బరి పీచు మాస్టర్ ఆఫ్ పారిస్ రంగులు తదితర ధరలు మార్కెట్లో బాగా విరిగిపోయాయి తయారీదారులు చెబుతున్నారు. అడ్వాన్సు తీసుకోవడంతో ఒప్పందరికి ప్రతిమలు అందజేస్తున్నామని చెబుతున్నారు. వినాయక విగ్రహాలను భక్తులను ఆకట్టుకునేలా విగ్రహాలను తయారు చేస్తున్నామని చెబుతున్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**సదాశివనగర్ ఆగస్టు 16 (ప్రజాజ్యోతి)** సదాశివనగర్ మండలంలోని తిర్మాన్ పల్లి, కల్వరాల్, పద్మాజీవాడి, మోడేగా%శీ%, ధర్మరావుపేట, అమర్లబండ గ్రామాలలో లబ్ధిదారులు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఆరా తీశారు. లబ్ధిదారులు స్పందిస్తూ, పనుల నాణ్యత, పురోగతి పట్ల సంతృప్తిగా ఉన్నట్టు తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ.. పేదోడు ఇల్లు కట్టి గృహప్రవేశం చేసిన రోజే విజయం సాధించిన వాళ్ళం అవుతమణి అన్నారు. గ్రామాలలో ఇందిరమ్మ కాలనీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఇటీవల గృహ నిర్మాణ శాఖ ఎండీ గౌతమ్ ని కలిసి నియోజకవర్గానికి మరిన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జూకంటి సంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సంగ్య నాయక్, ఎంపీడీవో సంతోష్ కుమార్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు లింగ గౌడ్, మద్దెల బాగయ్య వడ్ల రాజేందర్, స్థానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

### కమ్మర్‌పల్లి ఎస్సైకి
## కాంగ్రెస్ నాయకుల సన్మానం




**కమ్మర్‌పల్లి ఆగస్టు16, ప్రజా జ్యోతి** కమ్మర్పల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహించిన ఎస్ ఐ జి అనిల్ రెడ్డీ కి శుక్రవారం జరిగిన పంద్ర ఆగస్టు వేడుకలో ఉత్తమ ఎస్సై అవార్డును అందుకున్న సందర్భంగా శనివారం రోజున పోలీస్‌స్టేషన్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి,అభినందనలు తెలిపారు.ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి, శాంతి భద్రతల పరిరక్షణలో విశేష కృషి చేస్తున్న అనిల్ రెడ్డి సేవలను నాయకులు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్ట స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు, సామా మహేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జైడి శ్రీనివాస్ చెంగల్ అశోక్,శేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

### భారీ వర్షాల దృశ్య సిరికొండలో
## ఆర్డిఓ రాజేంద్ర కుమార్ సమీక్ష సమావేశం



**సిరికొండ ఆగస్టు 16( ప్రజా జ్యోతి)** భారీ వర్షాల కారణంగా శనివారం ఆర్డిఓ రాజేంద్ర కుమార్ సిరికొండ తాసిల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవిన్యూ సమస్యలను అడిగి తెలుసుకుని, ఎంపీడీవో ఎమ్మార్వో తో మీటింగ్ ఏర్పాటు చేసి, మూడు రోజులు భారీ వర్షాలు ఉన్నందున ప్రభుత్వ యంత్రాంగం హెడ్ క్వార్టర్ లో ఉండాలని వారికి తగుచూచనలు సలహాలు ఇచ్చారు. ఎంపీ ఓ, పంచాయతీ సెక్రటరీలు వారి వారి గ్రామపంచాయతీలో ఉండాలని ఎప్పటికప్పుడు సమస్యలను తెలుసుకుని పరిష్కారం చూపాలని అన్నారు. ఈ సమీక్ష సమావేశంలో తహసిల్దార్ ఆర్ రవీందర్ రావు, ఎంపీడీవో కె.ఆర్ మనోహర్ రెడ్డి ఉన్నారు.

## గుంటలో పడి పురేందర్ గౌడ్ మృతి

**ఇందల్వాయి మండల ప్రజా జ్యోతి న్యూస్** ఇందల్వాయి మండలంలోని సిర్నాపల్లి గ్రామానికి చెందిన నాగపురి



పురేందర్ గౌడ్ తండ్రి గంగాధర్ గౌడ్ వయసు 52 సంవత్సరాలు వృత్తి కూలి పని గ్రామంలో కల్లు దుకాణంలో లేబర్ పని చేస్తూ జీవిస్తారు ఆ పని గురించి ఈ రోజు ఉదయం ఇంటి నుంచి బయలుదేరి నడుచుకుంటూ గన్నారం గ్రామానికి వస్తుండగా మార్గమధ్యలో రోడ్డు పక్కన మూత్రానికి వెళ్లే సమయంలో కాలు జారీ బండపై పడి తలకు గాయమై వర్షపు నీరుతో ఏర్పడిన చిన్న గుంటలో పడి లేవలేని స్థితిలో ఉండి ఊపిరాడక చనిపోయినాడు అని భార్య నాగపురి భాగ్య ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇందల్వాయి ఎస్సై సందీప్ తెలిపారు.

## కాలభైరవ ఆలయంలో భైరవ హెూమం





**రామారెడ్డి ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)** శ్రీ కాలభైరవ స్వామి దేవస్థానం ఇసన్నపల్లి- రామారెడ్డి లో వెలిసిన కాలభైరవ స్వామి వారికి బౌలాష్టమి సందర్భంగా భైరహెూమం భక్తుల ద్వారా నిర్వహించడం జరిగింది. మరియు స్వామివారిని సందర్శించుకొనుటకు నీలిమ ప్రధాన జిల్లా జడ్జ మెదక్,దశరథ రామయ్య సీనియర్ సివిల్ జడ్జ్ చేవెళ్ల , డాక్టర్ సుర సుమలత సీనియర్ సివిల్ జడ్జ్ కామారెడ్డి,రామ్ రెడ్డి ఐపీఎస్ ఎస్పీ సిఐడి హైదరాబాద్, స్వామివారిని దర్శించుకున్నారు.తదుపరి వారికి సన్మాన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ యొక్క కార్యక్రమంలో అర్చకులు, ఆలయ సిబ్బంది,కార్యనిర్వాహణాధికారి, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కోసం పడిగాపులు

- తెల్లవారుజాము నుంచే క్యూలో రైతులు
- రోజంతా నిల్చున్నా సరిపడా దొరకని యూరియా బస్తాలు
- నిరాశతో వెనుదిరిగి వెళ్తున్న అన్నదాతలు
- రెండు మండలాల్లో యూరియా కొరతపై ఆందోళన







**రాయపోల్ ఆగస్టు16 ప్రజా జ్యోతి** రైతులకు యూరియా కష్టాలు తప్పడం లేదు. తెల్లవా రుజాము నుంచే కొనుగోలు కేంద్రాల వద్ద క్యూలో నిల్చున్నా సరిపడా బస్తాలు దొరకక అన్నదాతలు నరకయాతన అనుభవిస్తున్నారు. యూరియా దొరకకపోవడంతో రైతులు నిరాశతో వెనుదిరిగి వెళు తున్నారు. ఈ క్రమంలో శనివారం రాయపోల్. దౌల్తాబాద్ మండలాల రైతులు యూరియా కోసం అనేక ఇబ్బందులు పడుతున్నారు. యూరియా వస్తున్నదన్న సమాచారంతో పలు గ్రామాల రైతులు రాయపోల్ మండల కేంద్రానికి చేరుకొని అగ్రోస్. ఫర్టిలైజర్ ఎదుట వివిధ గ్రామాల రైతులు సుమారు 500 మంది ఉదయం 6 గంటల నుంచే వర్షంలో గొడుగులు పట్టుకొని బారులు తీరారు. క్యూలైన్లో నిల్చొని ఇబ్బందులు పడ్డారు. అయినప్పటికీ ఒక్కో రైతుకు 2 బస్తాల చొప్పున పంపిణీ చేయడంతో దాదాపు చాల మంది రైతులు యూరియా దొరకక పోవడంతో వెనుదిరి వెళ్తున్నారు . యూరియా కోసం రైతులు ఉదయం నుంచే గంటల తరబడి క్యూలో నిల్చున్నారు. అయినప్పటికీ యూరియా దొరకకపోవడంతో రైతులు తీవ్ర అసంతృప్తిలో వర్షంలో వారి గ్రామాలకు వెళ్లిపోయారు. యూరియా సరఫరా సరిగా లేకపోవడంతో పంటలపై ప్రభావం పడుతున్నదని, తక్షణం అందించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని రైతులు హెచ్చరించారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాన్ని సైతం లెక్కచేయకుండా ఫర్టిలైజర్ షాప్ల ముందు రైతులు లైన్లో నిలబడి కూడా ఉన్నవారికి యూరియా దొరకకపోవడంతో రైతులు నిరాశ చెంది ఆవేదనతో పంటలు ఎలా పడతాయో అని రైతులు అంటున్నారు. ప్రభుత్వం తక్షణం రైతులకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# గట్ల మల్యాలలో రంగు బ్రదర్స్ ప్రోత్సాహం



**నంగునూరు (ప్రజా జ్యోతి)** నంగునూరు మండలంలో గట్లమల్యాల హైస్కూల్లో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు యువ నాయకులు రంగు చింటు గౌడ్, టింకు గౌడ్, ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా వారు పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఒక్కొక్కరికి ఐదు వేల రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. గ్రామంలో విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా వారిలో చదువు పట్ల మరింత ఆసక్తిని పెంచవచ్చని, భవిష్యత్తులో వారు ఉన్నత స్థానాలకు చేరుకోవడానికి ఇది ఉపయోగపడుతుందని రంగు బ్రదర్స్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపడమే కాకుండా, గ్రామ యువతకు స్ఫూర్తినిస్తుందని స్థానికులు ప్రశంసించారు.

# విద్యార్థులకు పెన్నులు బహుకరించిన దానం పల్లికనకయ్య



**నంగునూరు, ఆగస్టు 16** నర్మెట గ్రామానికి చెందిన దానంపల్లి కనకయ్య పూర్వ విద్యార్థి నర్మెట ఉన్నత పాఠశాల విద్యార్థులందరికీ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పెన్నులు అందించారు. వృత్తిరీత్యా హైదరాబాదులో నివాసం ఉంటున్న కనకయ్య శుక్రవారం తాను చదివిన పాఠశాల అయిన నర్మెట ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో చదువుతున్న 300 మంది విద్యార్థులకు పెన్నులు అందించారు. గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, కేజీబీవీ ఉపాధ్యాయులకు డైరీలు, పెన్నులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్మెట మాజీ ఎంపీటీసీ శనిగరం బాబు, లింగంపల్లి రాజు ముష్మీర్ పరశురాములు, పూర్వ విద్యార్థులు చేర్యాల నాగేంద్రబాబు, దాచవరం రాజశేఖర్, నందగిరి శేఖర్ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ సమస్యలను ఆర్థికముతో ముడి పెట్టవద్దు

– డీటీఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బాకీ చంద్రభాను



**సిద్దిపేట (ప్రజా జ్యోతి)** సిద్దిపేటలో అంబేద్కర్ చౌరస్తాలో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లాఉపాధ్యక్షులు బాకీ చంద్రభాను మాట్లాడుతూ ప్రభుత్వము ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క సరైన సమస్యలను పరిష్కారం చేయకుండా తత్సారం చేస్తున్నందున తీవ్ర నిరసనను వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయ ఉద్యోగ లకు రావలసిన పి.ఆర్.సిని మరియు డి.ఏ లను పెండింగ్ బకాయిలను అన్నింటిని వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వము ప్రతి అంశాన్ని ఆర్థికముతో ముడిపెట్టి వారికి రావలసినటువంటి న్యాయమైన డిమాండ్లను కాలయాపన చేస్తూ తీవ్ర నిరాశకు గురి చేస్తున్నందున ప్రభుత్వం వెంటనే వారి సమస్యలను సహృదయంతో పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ప్రభుత్వంలో ఉద్యోగ ఉపాధ్యాయుల యొక్క పాత్ర చాలా కీలకమైనందున వారి యొక్క సమస్యలను తత్సారం చేయకుండా వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పరిష్కారం చేయలేని ఎడలో రాష్ట్ర వ్యాప్త ఉద్యమాలను చేస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్రభాను జిల్లా కార్యదర్శి మల్లయ్య ఏ మనీష్ కుమార్ ఆడిట్ కమిటీ కన్వీనర్ జే శ్రీనివాస్ డిటిహెచ్ సీనియర్ నాయకులు జి సత్తయ్య సిహెచ్ నరసింహులు కే ఉపేందర్ పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు వాగును పరిశీలించిన తాసిల్దార్ మాలతి



**చిన్నశంకరంపేట(ప్రజా జ్యోతి)** చిన్నశంకరంపేట మండలం ధర్పల్లి వద్ద హల్దీ వాగు ను శనివారం తాసిల్దార్ మాలతి పరిశీలించారు. అలాగే మండల పరిధి సర్వన్ తాండ లో పర్యటించారు. గుడిసెలలో నివసించే వారి వద్దకు వెళ్లి అప్రమతంగా ఉండాలని అవసరమైతే వేరే ఇంట్లో ఉండాలని సూచించారు. పాత ఇండ్లలో ఉండదాదని వర్షాల వల్ల ఇల్లు కూలిపోతున్నాయని ముందే అప్రమతంగా ఉండి ప్రాణాలు దక్కించుకోవాలని సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని వర్షాల సమయంలో దోమల ద్వారా వ్యాధులు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, చెరువు,కుంటల వద్దకు చిన్నారులు వెళ్లకుండా తల్లిదండ్రులు చూసుకోవాల్సిన బాధ్యత ఉందని సూచించారు. వీరి వెంట రెవెన్యూ ఇన్స్పెక్టర్ రాజు ఉన్నారు.

# దేశభక్తి శౌర్యగాతల అభివృద్ధి యాదవుల చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



**నంగునూరు( ప్రజా జ్యోతి)** నంగునూరులో ఇండియన్ ఆర్మీలో అహిర్ రెజిమెంట్ను ఏర్పాటు చేయాలని అఖిల భారత యాదవ మహసభ డిమాండ్ చేస్తుంది. 1962 నవంబర్ 18న చైనాతో జరిగిన యుద్ధంలో 114 మంది యాదవ సైనికులు అమరులయ్యారని వారి త్యాగాలకు సరైన గుర్తింపు లభించలేదని నంగునూరు మండల యాదవ సంఘం అధ్యక్షులు వడితం కిరణ్ కుమార్ యాదవ్ అన్నారు.రేజంగ్ల రాజ్ కళాశాయాత్ర 1962 భారత్ చైనా యుద్ధంలో వీరమరణం పొందిన 114 మంది యాదవ శౌర్య యోధులను స్మరించుకుంటూ అఖిల భారత యాదవ మహసభ నంగునూరు మండల యాదవ సంఘం ఆద్వర్యంలో యాదవ కుల భాందవులందరం కలిసి స్వాగతం పలుకడం జరిగింది వారు మాట్లాడుతూ అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో రేజంగ్ల రాజ్ కళాశాయాత్ర 2025 ఏప్రిల్ 13న బీహార్ రాష్ట్రంలోని చాప్రా జిల్లా నుండి ప్రారంభమైంది ఈ యాత్ర 1962 భారత్ చైనా యుద్ధంలో వీరమరణం పొందిన 114 మంది యాదవ శౌర్య యోధులను స్మరించడమే ప్రధాన ఉద్దేశం గా కొనసాగుతుంది బీహార్ నుండి ప్రారంభమైన యాత్ర ఝూరAండ్ పశ్చిమబెంగాల్ ఛత్తీస్గడ్ ఒడిశా ఆంధ్రప్రదేశ్ తమిళనాడు కేరళ పుదుచ్చేరి కర్ణాటక తెలంగాణ మహారాష్ట్ర గుజరాత్ మధ్యప్రదేశ్ రాజస్థాన్ ఉత్తర ప్రదేశ్ హర్యానా రాష్ట్రాలలో కొనసాగుతుంది ఈ కళాశాయాత్ర నవంబర్ 18 వ తేదీన ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద ముాయనుంది అక్కడ దేశం నలుమూలల నుండి వచ్చిన నాయకులతో కలిసి అహిర్ యాదవ రెజిమెంట్ పున స్థాపన కోసం డిమాండ్ చేయబడుతుంది యాత్ర దేశభక్తి శౌర్య గాతల అభివృద్ధి యాదవుల మలుపు తిరిగిన చరిత్రను ప్రజల్లోకి తీసుకెళ్లే మహత్తర కృషిగా నిలుస్తుంది. అని అన్నారు. ఈ కార్యక్రమంలో నంగునూరు మండల యాదవ సంఘం అధ్యక్షులు వడితం కిరణ్ కుమార్ యాదవ్ గుండెలి రాజయ్య యాదవ్ వర్దోల్ వేణుచక్రవర్తి యాదవ్ ఎల్పుల ఐలయ్య యాదవ్ బొల్లు తిరుపతి యాదవ్ చెలికాని మల్లేశం యాదవ్ పరశురాములు యాదవ్ ఆంజనేయులు యాదవ్ మల్లేశం యాదవ్ వెంకటేష్ యాదవ్ శ్రీనివాస్ యాదవ్ వివిధ గ్రామాల యాదవ కుల భాందవులు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల గోస

- రోజుల తరబడి ఎదురుచూసిన యూరియా బస్తాలు దొరకని వైనం
- రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం విఫలం






**రాయపోల్ ఆగస్టు 16 ప్రజా జ్యోతి** సకాలంలో యూరియా అందుబాటులో లేక రైతులు అరిగోస పడుతున్న యూరియా మాత్రం దొరకడం లేదు.వానాకాలం సీజన్ లో విత్తనాలు వేసిన తర్వాత వర్షాలు కురుస్తుండడంతో పంటలకు యూరియా అవసరమవుతుంది. కానీ పంటల సాగుకు అవసరానికి తగ్గట్టు సరిపడు యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు పడరాని పాట్లు పడుతున్నారు.వాన కాలం సీజన్ ప్రారంభమై పంటలు సాగుచేసిన రైతులు యూరియా కొరత ఏర్పడడంతో ప్రతిరోజు యూరియా కోసం రైతులు నాన్న ఇబ్బందులు పడుతున్నారు. శనివారం రాయపోల్ మండల కేంద్రంలోని ఆగ్రోస్ సెంటర్ కు యూరియా రావడంతో ఉదయం నుంచి రైతులు క్యూ లైన్ కట్టి యూరియా కోసం తిప్పలు పడ్డారు. యూరియా రావడంతో మండలంలోని చుట్టుపక్క గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో రావడంతో కొంతమందికే యూరియా అందింది. మండలంలోని మొక్కజొన్న, పత్తి పంటలకు యూరియా అవసరం ఉండడంతో వ్యవసాయ అధికారులు అందుకు తగ్గట్టుగా యూరియాను అందించాలని పలు గ్రామాల రైతులు పేర్కొంటున్నారు. ఒక రైతుకు కేవలం రెండు బస్తాలు యూరియా ఇస్తే తమకు ఎలా చాలుతుందని రైతులు వాపోయారు. మండలంలో వానాకాలంలో అధిక శాతం రైతులు మొక్కజొన్న పంటను సాగు చేశారు. ప్రస్తుతం యూరియా అవసరం ఉండడంతో రైతులు ప్రతిరోజు యూరియా కోసం ఎదురుచూస్తున్నారు. కాగాహా కొద్దిమందికే యూరియా అందడంతో పలు గ్రామాలకు చెందిన రైతులు క్యూ లైన్ లో ఉన్నప్పటికీ యూరియా అందకపోవడంతో రైతులు నిరాశతో వెనుతిరిగి వెళ్ళిపోయారు. పలుమార్లు రైతులు గొడవ పడడంతో యూరియా ఇవ్వడం నిలిపి వేసి గొడవ సద్దుమణి తరువాత మళ్ళీ పంపించేశారు. ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు స్పందించి పంటల సాగుకు తగ్గట్టు యూరియాను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రైతులు పేర్కొంటున్నారు.

# ఘనంగా న్యాల్ కల్ మండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు




**జహీరాబాద్,ఆగష్టు 16( ప్రజా జ్యోతి న్యూస్ )** శనివారం న్యాల్ కల్ మండలంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా న్యాల్ కల్ మండలం కుర్మసంఘం అధ్యక్షులు గొల్ల నర్సింలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథులుగా జహీరాబాద్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ జక్కుల హనుమంత్, హద్నూర్ పాల్గొన్నారు. గోపికలు శ్రీకృష్ణ వేశాధారణతో చిన్నారులతో కృష్ణ భగవానునికి పూజలు నిర్వహించారు. అనంతరం ఉట్టి కొట్టు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం శ్రీకృష్ణ భగవానుని జీవిత చరిత్ర గురించి విశ్వాహిందు పరిషత్ మండలం అధ్యక్షులు రాంచందర్ పవార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు జరుపుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్గి మాజీ సర్పంచ్ జట్టుగొండ మారుతీ ఓంకార్ యాదవ్ మల్గి ఎంపీటీసీ శివానంద శ్రీపతి మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ శివరాజ్ మాజీ ఎస్. ఎం.సీ. చేర్మెన్ నర్సప్ప అశోక్ చల్కి దత్తు గొల్ల దిలీప్ కుమార్ యాదవ్ శ్రీనివాస్ పెద్దగొల్లా శ్రీనివాస్ గొల్ల రాములు మారుతీ మహేష్ సిద్దు సునీల్ మొగుళప్ప రాకేష్ ఆకాష్ విట్టల్ గొల్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# కర్బుజా కాయమీద అద్భుత శ్రీకృష్ణుని చిత్రం

– భక్తితో చిత్రించిన ఆవిష్కరించిన రామకోటి రామరాజు
– భగవన్నామ స్మరణనే శాశ్వతం





**రాయపోల్ ఆగస్టు 16 ప్రజా జ్యోతి** శ్రీకృష్ణాష్టమి సందర్భంగా శ్రీకృష్ణుని అద్భుత రూపాన్ని కర్బుజ కాయమీద అద్భుతంగా చిత్రించి ఆవిష్కరించి తనకున్న అపారమైన భక్తిని చాటుకున్నాడు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆ బాల బాలుడే నందగోపాలుడు మురిపాల ముద్దుల యశోదనందనుడన్నారు. భక్తితో ప్రతి సంవత్సరం ఎన్నో చిత్రాలను ఎన్నో రకాలుగా చిత్రించానన్నారు. భగవంతినికి మించిన సేవా మరొకటి లేదన్నారు. ఆ భగవంతుని ఆశీస్సులతో గత 30 సంవత్సరాలనుండి నానారకాలుగా చిత్రాలను రూపొందించనన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా కూడా లెక్క చేయకుండా భగవంతుని చిత్రాలు వేశానన్నారు. గత సారి చిత్రాలు 10 అడుగులతో అవాల శ్రీకృష్ణుని చిత్రం, నల్లని ఉలవాలతో శ్రీకృష్ణుని చిత్రం తర్మాకోల తో శ్రీకృష్ణుని చిత్రాలు వేశానన్నారు. ప్రేమను కాస్త అందిస్తే ప్రాణమే ఇస్తాను, భక్తితో నువ్వు పూజిస్తే తాను భగవంతుండని మరచి పోతాడు. నల్లని రూపమున్నోడు, మల్లెవంటి తెల్లని మనసున్నోడు, మధురంగా సేవిస్తే పరవశించిమనస్సంతా నిండిపోతాడన్నాడు.

# ఎమ్మెల్సీ నిధులతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి



**వర్గల్ ఆగస్టు 16 ప్రజా జ్యోతి** ఎమ్మెల్సీ నిధులతో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్సీ డాక్టర్ వంటేరు యాదవ రెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం వర్గల్ మండలం శేరిపల్లిలో హైమాస్ట్ లైట్లు ప్రారంభించడంతోపాటు సిసి రోడ్డు పనులకు నిధులు మంజూరు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కుంటు పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని స్పష్టం చేశారు. అయితే గత ప్రభుత్వంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ సీసీ రోడ్ల నిర్మాణం, మురికి కాల్వల ఏర్పాటు, పల్లె ప్రకృతి వనాలు, పంచాయతీ భవనాలు, వైకుంఠధామాలు, పారిశుద్ధ్య కార్యక్రమంలో భాగంగా చెత్త సేకరణకు ట్రాక్టర్లు కేటాయించినట్లు స్పష్టం చేశారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాలకు నిధులు కేటాయించి గత ప్రభుత్వంలో చేపట్టిన పనులను యధావిధిగా కొనసాగించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో టివైఆర్ ఫౌండేషన్ చైర్మన్ రాజు, తాజా మాజీ జెడ్పిటిసి బాలు యాదవ్, తాజా మాజీ సర్పంచ్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుని విగ్రహ ఊరేగింపు శోభాయాత్ర



**చిన్నశంకరంపేట(ప్రజా జ్యోతి)** చిన్నశంకరంపేటలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలకృష్ణుడి జన్మదిన వేడుకకు తరలివచ్చిన చిన్నారులు శ్రీకృష్ణ గొల్లభామల వేషధారణలో ఆలరించారు. శ్రీకృష్ణుని విగ్రహ ఊరేగింపు సంకీర్తన ర్యాలీ శోభాయాత్రతో యాదవ సంఘం ఆధ్వర్యంలో సంకీర్తన ర్యాలీ నిర్వహించారు. ప్రధాన కూడలి వద్ద ఏర్పాటుచేసిన ఉట్టి కొట్టే కార్యక్రమం తరలి వచ్చిన చిన్నారులు ఉట్టి కొట్టి వేడుకలు జరుపుకున్నారు. అనంతరం ఆలయ నిర్వాహకులు పూలపల్లి యాదగిరి యాదవ్ ఆధ్వర్యంలో కృష్ణునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అక్కడే అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయగా భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొన్నారు

# పొంగి పొర్లుతున్న వాగు వంకలు



**మునిపల్లి ఆగస్టు 16ప్రజా జ్యోతి** ఇటీవల గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు ముని పల్లి మండలములో గల వాగులు,వంకలు, పొంగిపొర్లుతున్నాయి. వర్షాకాలము ప్రారంభమై రెండు నెలలు గడిచినప్పటికి సరైన వర్షాలు కురువకా వగుల్లో ఎక్కడ కూడా చుక్కనీరు కనిపించలేదు.దీంతో అడవుల్లో పశువులు త్రాగడానికి త్రాగు నీరు దొరకలేదు.ఆలాగే పశువులకు మేత కూడా దొరకలేదు. దీంతో పశుపోషకులు తీవ్ర ఇబ్బందులకు లోనయ్యారు.ప్రస్తుతము,వరుసగా కురుస్తున్న వర్షాలకు పశు గ్రాసం,త్రాగునీరు పుష్కలంగా ఉంటుందని పశుపోషకులు అంటున్నారు.

## యువత వ్యాపార రంగాల్లో రాణించాలి

– బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్

శేరిలింగంపల్లి,ఆగస్టు 16 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని హఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని యూత్ కాలనీ లో బీజేపీ మైనార్టీ మోర్చా నాయకులు ఎండి సలీం నూతన ఎస్. ఏ. ఏ. ట్రేడర్స్ బయర్%ఇ%సప్లయర్ నూతన ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ ప్రారంభోత్సవంలో ముఖ్య అతిథిగా బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ బోయిని అనూష మహేష్ యాదవ్ పాల్గొని వారి చేతుల మీదుగా ట్రేడర్స్ ను ప్రారంభించడం జరిగింది. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన వ్యాపార రంగంలోకి అడుగుపెట్టిన ఈ యువకులను ఆశీర్వదించి, ఆదరించాలని ప్రజలను కోరారు.రాబోవు రోజుల్లో యువత వ్యాపార రంగాల్లో రాణించాలని ఈ సందర్భంగా ఆకాక్షించారు.ఈ కార్యక్రమంలో మైనార్టీ నాయకులు,కాలనీ వాసులు,తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ విద్యార్థికి హోప్ ఫౌండేషన్ ప్రోత్సాహం

– కొండ విజయకుమార్

– హోప్ ఫౌండేషన్ సేవలను కొనియాడిన స్టేట్ బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ భాస్కర్ చందానగర్




శేరిలింగంపల్లి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) : సేవే లక్ష్యంగా 10 సంవత్సరాల క్రితం ఏర్పాటు కాబడ్డ హోప్ ఫౌండేషన్ సేవలు నిరంతరం కొనసాగడం పట్ల భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అసిస్టెంట్ మేనేజర్ భాస్కర్ పేర్కొన్నారు.శనివారం చందానగర్ హోప్ ఫౌండేషన్ కార్యాలయం లో 7 వ తరగతికి చెందిన కార్తీక్ చదువులో రాణించడంతో పాటు క్రీడల్లో సైతం రాణిస్తూ ఇతర విద్యార్థులకు ఆదర్శంగా ఉంటునందుకు హోప్ ఫౌండేషన్ ద్వారా రూ 20 వేల రూపాయలు నగదును చైర్మెన్ కొండ విజయ్ కుమార్ బ్యాంక్ అధికారుల చేతుల మీదుగా అందజేశారు హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం వేలాది మంది కీ భోజనాలు తో పాటు.క్రీడరంగంలో, వీద్యాలో రాణిస్తున్నా విద్యార్థులకు సహాయం అందచేయడంతో పాటు వైద్య ఖర్చుల విషయంలో సహాయం చేయడం తదితర సేవలను బ్యాంక్ అధికారులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు అశోక్,అన్నె సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

విద్యార్థులు రాధా, కృష్ణుల వేషధారణలో సాంప్రదాయ నృత్యాలు అలరించిన సంస్కృతిక కార్యక్రమాలు







మహేశ్వరం, ఆగస్టు 16, (ప్రజాజ్యోతి) : మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్‌లో సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో శ్రీ కృష్ణాష్టమి ఉత్సవాలు శనివారం నాడు సాంప్రదాయబద్ధంగా ఉత్సాహభరితంగా నిర్వహించబడ్డాయి ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థులు రాధా, కృష్ణుల వేషధారణలో సాంప్రదాయ నృత్యాలు, పాటలతో ఆకట్టుకున్నారు. చిన్నారుల ప్రదర్శనలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను ముగ్ధులను చేశాయి. చిన్న చిన్న బాలకృష్ణులు మఖాలల్లో, మోరలతో వేషధారణలో సందడి చేశారు.సంస్థ ప్రిన్సిపాల్ శేఖర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి సంస్కృతిక కార్యక్రమాలు పిల్లలలో భారతీయ సాంప్రదాయాల పట్ల అవగాహనను పెంచుతాయని ప్రతి సంవత్సరం కృష్ణాష్టమి వేడుకలను ఉత్సాహంగా జరుపుకుంటున్నాం” అని తెలిపారు.

## భారీ వర్షం కారణంగా వరదనీరు సమస్యను పరిష్కరించిన ఎన్ఎంసి అధ్యక్షులు



కుత్బుల్లాపూర్ ఆగష్టు 16(ప్రజాజ్యోతి) : నిన్న కురిసిన భారీ వర్షం కారణంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రగతి నగర్ లో అపార్ట్మెంట్లలో వరద నీరు చేరుకున్న సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి దృష్టికి తీసుకురాగా వెంటనే సమీక్షించి సదురు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. అనంతరం అపార్ట్మెంట్ వాసులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో షేక్ రఫీయా బేగమ్, సురేందర్ యాదవ్, నారాయణ రెడ్డి, వీరబాబు, షేక్ బిక్కన్ షా, ప్రశాంత్, ఆది రెడ్డి, విజయ్, సందీప్ పాల్గొన్నారు.

## కృష్ణతత్వం మానవుని మనసులో ఆత్మస్థైర్యాన్ని పెంపొందిస్తుంది

– టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్



కూకట్ పల్లి, ఆగస్ట్ 16 (ప్రజాజ్యోతి) : కృష్ణ తత్వం మానవుని మనసులు ఆత్మహత్యన్ని పెంపొందింపజేస్తుందని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్, ఇందిరానగర్ (ఐడిపిఎల్ గుడిసెలు) శ్రీ నంద గోకుల యాదవ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మెన్ లక్ష్మయ్య, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, మేకల సుదర్శన్, శివ చౌదరి, వలకొండ ప్రభాకర్ రావు, గెంటే నరసింహ, గజ్జెల శివ, వాసు చౌదరి పాల్గొన్నారు.

## తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలి

- పిల్లలు పక్కదారి పట్టకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలి
- నేటి యువత మద్యం డ్రగ్స్‌కు బానిసగా మారుతున్న వైనం
- రావిరాల గ్రామంలో వాహనాల తనిఖీ
- రావిరాల గ్రామ పెద్దలకు యువకులకు అవగాహన కల్పించిన ఆదిభట్ల సీఐ రవికుమార్







మహేశ్వరం, ఆగస్టు 16, (ప్రజా జ్యోతి) : తమ పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ఆదిభట్ల సీఐ రవి కుమార్ అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో ఆదిభట్ల సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో వాహనాలను తనిఖీ చేశారు. పిల్లల తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని దానివల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని దానికి బాధ్యత తల్లిదండ్రులు వహించాల్సి ఉంటుందని సిఐ రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా రావిరాల గ్రామ ప్రజలు గ్రామ పెద్దల యువకులకు ఆదిభట్ల సీఐ రవి కుమార్ అవగాహన కల్పిస్తూ గ్రామంలో యువత పెడదారి పడుతున్నారని మద్యం డ్రగ్స్ గంజాయికి అలవాటు పడి తల్లిదండ్రులకు సమాజానికి చెడ్డపేరు తెచ్చే అవకాశం ఉంటుందని తమ పిల్లలు ఏం చేస్తున్నారో తల్లిదండ్రులు గమనించాలని రవికుమార్ సూచించారు. తల్లిదండ్రులు పిల్లల పట్ల బాధ్యత వహిస్తూ వారు ఏం చేస్తున్నారో గమనించాలని నేటి యువత సమాజంలో అందరికీ ఆదర్శంగా నిలిచే విధంగా మంచితనం మానవత్వం ఎదుటివారికి సహాయం చేసే విధంగా ఉండాలని కానీ నేడు అలా జరగకుండా మద్యం డ్రగ్స్ బానిసై సమాజంలో ఇతరులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని దానివల్ల తమతో పాటు ఇతరులకు ఇబ్బందులు పాటు తల్లిదండ్రులకు సమాజానికి చెడ్డ పేరు తెస్తున్నారని ఆయన అన్నారు. గ్రామంలో ఎవరైనా తప్పుగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ హెచ్చరించారు. గ్రామంలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్ఐ సత్యనారాయణ ఆదిభట్ల పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పటేల్ యువజన సంఘం రావిరాల కమిటీ ఎన్నిక

- సర్దార్ పటేల్ యువజన సంఘం అధ్యక్షుడిగా
- పులియోజు వెంకటాచారి ఎన్నిక
- సర్దార్ పటేల్ యువజన సంఘం అభివృద్ధి కోసం కృషి చేస్తా





మహేశ్వరం, ఆగస్టు 16,(ప్రజా జ్యోతి) : సర్దార్ పటేల్ యువజన సంఘం అధ్యక్షుడిగా పులియోజు వెంకటాచారి ని ఎన్నుకోవడం జరిగింది. మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపల్ రావిరాల గ్రామంలో సర్దార్ పటేల్ యువజన సంఘం అధ్యక్షుడిగా పులియోజు వెంకటా చారి,ఉపాధ్యక్షుడుగా లింగం తిరుమలేష్ ,ప్రధాన కార్యదర్శి పాల్వాయి నవీన్ కుమార్, సంయుక్త కార్యదర్శి ఉప్పునుతుల వెంకటేష్,కోశాధికారి లింగం వికాస్, సాంస్కృతిక కార్యదర్శి పాల్వాయి సత్యనారాయణ,ఉత్సవ కార్యదర్శి తూళ్ళు ఉదయ్ కర్ణ,కార్యనిర్వాహక కార్యదర్శి కందిరీగల విజయ్ కుమార్,క్రీడా కార్యదర్శి' కాసుల శివకుమార్,వ్యాయామ కార్యదర్శి గున్నాల మలేష, మీడియా కన్వీనర్ గున్నాల శ్రీనివాస్,భవనం ఇంచార్జి పోలెమోని వెంకటేష్,లోన్స్ ఇంచార్జి లింగం రాజు కుమార్, బహుమతుల ఇంచార్జి కాసుల అనిల్, కార్యవర్గ సభ్యులు కర్రె శ్రీకాంత్, యేరుకల హరిప్రసాద్, అనేమోని అకిల్ లింగం వేణు,ఉప్పునుతుల దినేష్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు వెంకటాచారి మాట్లాడుతూ సర్దార్ పటేల్ యువజన సంఘం 1984లో ప్రారంభ మైందని వ్యవస్థాపకులు నోముల దామోదర్ 10 మందితో ప్రారంభమైన సంఘం నడుస్తుందని 200 మంది,ఒక ఎకరం క్రీడా మైదానం, ఒక వ్యాయామ శాల, క్రీడా సామగ్రి జిమ్, సమావేశాల హాల్ సదుపాయాలు ఉన్నాయని అన్నారు. పులియోజు వెంకటా చారి 8వ అధ్యక్షునిగా 15-8-25న ఎన్నుకోబడ్డారు.ముచ్చటగా 3వ సారీ అధ్యక్ష పదనిని ఎన్నికయ్యారు. అపారమైన అనుభవం, రాజకీయ చతురత అడ్మినిస్ట్రేషన్, నిర్వహణ, ఓపిక, సహనం, సమన్వయ బావం, విద్యావంతుడైన సోషల్ సర్వీస్ మ్యాన్, సమస్యలు పరిష్కరించడంలో దిట్ట తన అనుభవంతో సర్దార్ పటేల్ యువజన సంఘం మరోసారి అభివృద్ధిలో దూసుకుపోతుందనడంలో ఎలాంటి సందేహం లేదు అధ్యక్షుడిగా ఎన్నుకున్న ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## అంతర్రాష్ట్ర దోపిడీ ముఠా సభ్యుల అరెస్టు






ఖజానా జ్యువెలర్స్ దొంగల ముఠాన అరెస్టు చేసిన పోలీసులు

శేరిలింగంపల్లి, ఆగస్ట్ 16 (ప్రజాజ్యోతి) : 12.08.2025న, ముసుగులు ధరించిన ఆరుగురు గుర్తు తెలియని సాయుధ నేరస్థులు చందానగర్‌లోని ఖజానా జ్యువెలర్స్‌లోకి ప్రవేశించారు.వారు డిప్యూటీ మేనేజర్ సతీష్ కుమార్‌పై కాల్పులు జరిపారు, అతని ఎడమ మోకాలికి గాయమైంది. బంగారు పూతతో కూడిన వెండితో సహ దాదాపు 10 కిలోల వెండి వస్తువులను దోచుకున్నారు.గాయపడిన వ్యక్తిని ఆసుపత్రికి తరలించారు.చందానగర్ పోలీస్ స్టేషన్ యు/ఎస్ 11(2), 115(2), 127(2), 324(3), 310(2), 351(3) బిఎన్ఎస్ ఆర్/డబ్లు సెక్షన్ 25(1-బి), 27(1) ఆయుధ చట్టంలో సిఆర్. నంబర్.890/2025లో కేసు నమోదు చేయబడింది. హైదరాబాద్‌లోని చందా నగర్‌లోని ఖజానా జ్యువెలర్స్‌లో దోపిడీ నేరానికి పాల్పడిన ఇద్దరు నిందితులను సైబరాబాద్ పోలీసులు అరెస్టు చేశారు మరియు సుమారు 900 గ్రాముల బరువున్న వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.తదుపరి దర్యాప్తులో (7) మందిని గుర్తించారు.

అరెస్టు చేసిన నిందితుల వివరాలు:1. ఆశిష్ కుమార్ సింగ్, వయస్సు: 22 సంవత్సరాలు, సరణ్ జిల్లా, బీహార్ రాష్ట్రం.2. దీపక్ కుమార్‌సా, వయస్సు 22 సంవత్సరాలు, సరణ్ జిల్లా, బీహార్ రాష్ట్రం. 3.ఇతర నేరస్థులు. బీహార్‌కు చెందిన నిందితులు హైదరాబాద్‌లోని బంగారం, వజ్రాల ఆభరణాల దుకాణాలను తుపాకీలను ఉపయోగించి దోచుకోవాలని ప్లాన్ చేశారు. హైదరాబాద్‌లో వెల్డింగ్ కార్మికుడైన వారి సహచరుడు దీపక్ కుమార్ సా సహాయంతో, వారు 31.07.2025న జీడిమెట్లలోని ఆస్బెస్టాస్ కాలనీలో వసతిని అద్దెకు తీసుకుని, రెండు సెకండ్ హ్యాండ్ బైక్‌లను కొనుగోలు చేసి, చందానగర్‌లోని షోరూమ్‌లను పరిశీలించారు. చివరకు వారు ఖజానా జ్యువెలర్స్‌లో దోపిడీకి పాల్పడ్డారు. తరువాత, నిందితుడు ఆశిష్ కుమార్ సింగ్‌ను మహారాష్ట్రలో అరెస్టు చేశారు,అతని సమాచారం ఆధారంగా, బస, వాహనాలను ఏర్పాటు చేసిన,లక్ష్యాలను గుర్తించడంలో సహాయపడిన దీపక్ కుమార్ సాహ్‌ను కూడా అరెస్టు చేశారు.ఆభరణాల దుకాణాల నిర్వహణ సంస్థలు పని వేళల్లో తగిన భద్రతా వ్యవస్థను కలిగి ఉండాలని, అటువంటి సంఘటనలను నిరోధించడానికి వారి దుకాణాల వద్ద మరియు సమీప పోలీస్ స్టేషన్లలో చొరబాటు హెచ్చరిక ప్యానెల్‌ను కలిగి ఉండాలని సూచించబడింది. పైన పేర్కొన్న అరెస్టులు సైబరాబాద్ పోలీసు కమిషనర్ పర్యవేక్షణలో సైబరాబాద్‌లోని ఎస్ఓటి, సిసిఎస్, ఎల్%ఇ%ఓ సిబ్బంది సంయుక్త ప్రయత్నాలతో వారిని పట్టుకోవడం జరిగాయి. డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ మాధపూర్ జోన్, సైబరాబాద్.

## కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక కుట్రలు

– సబితా ఇంద్రారెడ్డి ఇచ్చిన హామీలలో ఒకటైనా నెరవేర్చారా...?

– ప్రజా సమస్యలు పరిష్కరించడంలో గత ప్రభుత్వ విఫలం కాలేదా – ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి



మహేశ్వరం, ఆగస్టు 16, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేక కుట్రలు చేస్తున్నారని ఏఐసీసీ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేందర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్రం గూడలో సబితా ఇంద్రారెడ్డి పెస్ మీట్‌లో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసే పరిపాలన చూసి ఓర్చుకోలేకపోతున్నారు. ఆనాడు టిఆర్ఎస్ పాలనలో చేయని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలో చేస్తున్నాం దాన్ని ఓర్చుకోలేక కాలనీలలో చిచ్చులు పెడుతున్న సబితా ఇంద్రారెడ్డి ఆనాడు కాలనీ ఆమె మాట్లా డుతూ బంజారా సంఘానికి తీజ్ పండుగ జరుపుకొనుటకు స్థలాన్ని ఇస్తానని ఎన్నికలలో హామీ ఇచ్చింది ఆ హామీ కేవలం ఆమె మంత్రి పదవి కోసమేనని ఈరోజు అర్థమవుతుందని మంత్రి పదవి కొరకై టీఆర్ఎస్ పార్టీలో చేరిన సబితా ఇంద్ర రెడ్డి ఇచ్చిన హామీలన్నీ కల్లబొల్లి మాటలు ప్రజలకు చెప్పి నమ్మించి మోసం చేశారని ఆయన ఆరోపిం చారు. సబితా ఇంద్రా రెడ్డి, అలాగే లైబ్రరీ కట్టిస్తానని ఆరోజు హామీ ఇవ్వడం జరిగింది.కానీ ఒక్క హామీ కూడా టిఆర్ఎస్ ప్రభుత్వంలో సబితా ఇంద్రారెడ్డి నెరవేర్చలేదు సబితా ఇంద్రా రెడ్డి, ఏదైనా ప్రజలకు మంచి చేయడం ఆలోచించండి అంతేకానీ కాలనీలలో చిచ్చులు పెట్ట డం మానేసుకోండి, ఇద్దరం రెండు పార్టీలు కలిసి ప్రజలకు న్యాయం చేయడం కోసమై పోరాడుదాం అంతేకానీ ప్రజల్లో తగాదాలు పెట్టకండి, మీరు ఇలాంటివి చేయవద్దని మనవి, టిఆర్ఎస్ ప్రభుత్వంలో బీసీ బందు అని బీసీలకు ఊసు లేదు దళితులకు దళిత బంధువు అని నమ్మించి గొంతు కోశారు. గ్రీన్ జోన్ అని దొంగ జివో ఇచ్చి ప్రజల్ని నమ్మించి ప్రజల వద్ద నుంచి ఓట్లు స్వీకరించారు, వందకు వందశాతం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రజా పాలన బ్రహ్మాండంగా తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుందని ఈరోజు ఏ కాలనీలో చూసిన గాని అభివృద్ధి ప్రత్యేకంగా మీరు దీని పరిష్కరి స్తానని దీని కొరకై నేను పార్టీ మారుతున్నానని ఆరోజు ప్రజల్ని నమ్మించి గొంతు గొంతు కోశారని కెసిఆర్ ప్రభుత్వంలో ప్రతి ఒక్క పేద కుటుం బానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిచ్చి ఇస్తానని ఆరోజు మీరు హామీ ఇవ్వడం జరిగింది ఇది కాదు మీరు ప్రజల్ని నమ్మించి మోసం చేశారని అనడానికి చూపియండి ఒక్క దగ్గర అయినా డబల్ బెడ్ రూమ్ ఇల్లులు పేద ప్రజలకు అందాయ చూడండి అదే ఈరోజు ఇందిరమ్మ రాజ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రతి ఒక్క పేద కుటుంబానికి పార్టీ బేధాలు లేకుండా ప్రతి ఒక్క పేద కార్యకర్తకు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చిన ఘనత మా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి. ఈరోజు కాలనీవాసులకి ఒక్కటే నేను విన్నపం చేస్తున్నాను ఎవరు కూడా ఆధైర్య పడకండి ప్రతి ఒక్కరికి మేము అండగా నిలిచి మీకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కార్యక్రమాలు చేస్తాము అభివృద్ధి చేస్తాము. మేము ఆ పార్టీ ఈ పార్టీ అని చూడము ప్రతి ఒక్క కార్యకర్త మా నాయకుడే అనుకుని మేము ప్రతి ఒక్కరికి సహాయం చేస్తాము ప్రతి ఒక్క దగ్గర అభివృద్ధిని ముందంజలో ఉంచుతాము మాకు ముఖ్యం ప్రజలే ముఖ్యం సబితా ఇంద్రా రెడ్డి అంటున్నారు కదా గాంధీభవన్లో నుంచి నిధులు ఏమన్నా తెచ్చి ప్రజలకి అభివృద్ధి చేస్తున్నారని మరి ఆనాడు మీరు తెలంగాణ భవన్ నుంచి నిధులు తెచ్చి ఏమైనా ప్రజలకి అభివృద్ధి చేశారా ప్రజలు కట్టే టాక్స్ నుంచి మీరు అభివృద్ధి చేసింది అంతేకానీ కేసీఆర్ సొంత డబ్బుతో ప్రజలకు ఏమాత్రం అభివృద్ధి చేయలేదు కాబట్టి మీది అయితే ఒకర కంగా మాది అయితే ఒకరకంగా మాట్లాడడం చాలా తప్పు అని మేము భావిస్తున్నాను. అల్మాస్గూడ గ్రామానికి తప్పనిసరిగా తీజ్ పండుగను జరుపుకొనుటకు స్థలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి కచ్చితంగా అమలుపరచుతామని కాలనీ ప్రజలకు గ్రామ ప్రజలకు మా యొక్క హామీ ఇవ్వడం జరుగుతుంది. ఇటీవల గత రెండు రోజులుగా భారీ వర్షాలు పడుతున్నాయి సబితా ఇంద్ర రెడ్డి గారు రోడ్లన్నీ చూసి కాంగ్రెస్ ప్రభుత్వం వలన వల నిర్లక్ష్యం వలన ఆ రోడ్లమీద ఎక్కడ నీరు అక్కడనే ఆగిపోయాయని మాటలు మాట్లాడుతున్నారు గత పది సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం పరిపాలించింది ఆరోజు నిర్లక్ష్యం వలన ఈరోజు నీళ్లు ఆగుతున్నాయని ఆ మాత్రం సోయి లేదా మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి రెడ్డి? ప్రజా పాలనలో కచ్చితంగా ప్రతి ఒక్క పేద కుటుంబానికి అభివృద్ధి జరుగుతుంది అందరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు.

## చింతల రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో రెజంగ్లా రాజ్ కలశ యాత్ర





శేరిలింగంపల్లి,ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) : రేజంగ్లా రజ్ కలశ యాత్ర ఏడవ (7వ) రోజు, 2025 ఆగస్టు 15న అఖిలభారత యాదవ్ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు చింతల రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో, హైదరాబాద్ శుభం కన్వెన్షన్ నుండి ప్రారంభమైనది అత్యంత ఉత్సాహభరితంగా, ప్రజల చైతన్యంతో నిండుగా జరిగింది.ఈ యాత్ర భారత సైన్యంలో ఆహిర్ (యాదవ్) రెజిమెంట్” పునరుద్ధరణకు మద్దతుగా,యాదవుల ఐక్యతను, గౌరవాన్ని ప్రతిబింబించే ఉద్యమంగా కొనసాగుతోంది.ఈ కార్యక్రమానికి తెలంగాణ యాదవ ఆఫీసియల్ %ఇ% ప్రొఫెషనల్ అసోసియేషన్ అధ్యక్షులు, మన్నెబోయిన కృష్ణా యాదవ్, ప్రధాన కార్యదర్శి, చోళ ఓంప్రకాశ్ యాదవ్, సహా అధ్యక్షులు,గుండెబోయిన వెంకటేశ్ యాదవ్, అంజన్ యాదవ్, దుబాయ్ శ్రీనివాస్ యాదవ్,సతీష్ యాదవ్ పాల్గొన్నారు.ఈ యాత్రకు ప్రజల నుండి వచ్చిన స్పందన, యువతలో కనిపించిన చైతన్యం,గ్రామాల నుండి, యావత్ హైదరాబాద్ నుండి వచ్చిన యాదవుల, యాదవ ఉద్యోగులు,అధికారులు,యాదవ రిటైర్డ్ అధికారులు, యాదవ శక్తి ఈ కార్యక్రమానికి ప్రత్యేకతను తీసుకొచ్చాయి. ప్రజలు, యువత, మండల స్థాయి నాయకులు పూలమాలలతో స్వాగతం పలికారు.రేజంగ్ లా అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.ఈ యాత్రలో పాల్గొన్న ప్రతి మిత్రునికి, ప్రతి బాధ్యునికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తూ,మీరు చూపిన ఐక్యత, నిబద్ధత, యాదవ గౌరవాన్ని నిలబెట్టే తపన మాకు మరింత ప్రేరణనిచ్చింది. ఈ కలశ యాత్ర కేవలం ఒక కార్యక్రమం కాదు ఇది మన యాదవుల చరిత్రను, గౌరవాన్ని,భవిష్యత్తును ప్రతిబింబించే ఉద్యమం గా వర్ణించిన కృష్ణ యాదవ్.

## హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అన్న వితరణ కార్యక్రమం

ఈ కార్యక్రమంలో 2000 మంది పాల్గొన్నారు



శేరిలింగంపల్లి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) : హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న ప్రసాద భోజన కార్యక్రమం 145 పూర్తి చేసుకుంది. 145వ శనివారం అన్నదాన కార్యక్రమంలో సుమారు 2000 వేల మంది పాల్గొన్నారు. హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మెన్‌కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు.

## బాలానగర్ ఏసీపీ నరేష్ రెడ్డికి ఇండియన్ పోలీస్ మెడల్

– సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా మెడల్ అందుకున్న ఏసీపీ నరేష్ రెడ్డి



బాలానగర్, ఆగస్ట్ 17 (ప్రజాజ్యోతి) : సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ డివిజన్ ఏసిపి పింగిలి నరేష్ రెడ్డికి అరుదైన గౌరవం దక్కింది. జాతీయ స్థాయిలో భారతప్రభుత్వం ఇచ్చే ప్రతిష్టాత్మకమైన ఇండియన్ పోలీస్ మెడల్ కు ఎంపికయ్యారు. విధుల నిర్వహణలో ఉత్తమ సేవలు అందించడం, శాంతిభద్రత పరిరక్షణలో చురుకైన పాత్ర పోషించినందుకు భారత ప్రభుత్వం ఆయనను ఇండియన్ పోలీస్ మెడల్‌కు ఎంపిక చేసింది. అయన గోల్కొండ కోటలో శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఆయన 1991 బ్యాచ్‌కి చెందినవారు. ఖమ్మం జిల్లా లోని కూనిజర్ల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా మొదటి పోస్టింగ్ నిర్వహించారు. అనంతరం ఖమ్మం, ఉమ్మడి వరంగల్, హైదరాబాద్, రాచకొండ, సైబరాబాద్ కమీషనరేట్ ప్రాంతాల్లో వివిధ హోదాల్లో పనిచేశారు. 2017 లో పదోన్నతిపై డీఎస్పీగా విధులు నిర్వహించారు. 1999 లో సేవ పతకం, 2013 లో ఉత్తమ సేవా పతకంతో పాటు 2020 లో మహోన్నత సేవ పతకాన్ని అందుకున్నారు. మే 2025లో ఏసీపీగా పదోన్నతిపై సైబరాబాద్ కమీషనరేట్ పరధిలోని బాలానగర్ కు వచ్చారు. బాలానగర్ ఏసీపీగా భాధ్యతలు చేపట్టిన నాటినుంచి శాంతిభద్రత పరిరక్షణలో ప్రజలతో మమేకమై పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా ఏసీపీ నరేష్ రెడ్డి మాట్లాడుతూ అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. ఈ అవార్డు రావడంతో తనకు మరింత స్ఫూర్తినిచ్చిందన్నారు. తనపై మరింత బాధ్యత పెరిగిందన్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఉన్నతా అధికారుల ఆదేశాలు, సూచనలతో శాంతిభద్రతలను కాపాడేందుకు నిరంతరం పని చేస్తామన్నారు. అవార్డు రావడంపై బాలానగర్ డీసీపీ సురేష్ కుమార్, ఏడీసీపీ సత్యనారాయణ, డివిజన్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది ఏసీపీకి అభినందనలు తెలిపారు.

## ఆల్విన్ కాలనీ పాపమ్మ బస్తీలో ప్రవహిస్తున్న మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు కృషి

– కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్




కూకట్ పల్లి, ఆగస్ట్ 16 (ప్రజాజ్యోతి) : శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్‌లో గల పంచమి కాలనీ హనుమాన్ నగర మధ్య లో డ్రైనేజీ పైపులైన్ పగిలి మురుగు నీరు అల్విన్ కాలనీ ప్రధాన రోడ్డు గుండా పాపమ్మ బస్తి లో ప్రవహిస్తున్న విషయాన్ని స్థానికుల పిర్యాదు మేరకు తెలుసుకొని శేర్లింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే గాంధీ కి కాంగ్రెస్ సీనియర్ నాయకులు జిల్లా గణేష్ వివరించారు. ఆయన ఆదేశాలతో స్థానిక నాయకులు జిల్లా గణేష్ సంబంధిత అధికారులు డిజిఎం నాగప్రియ, ఏఈ జాన్సీ కి సమస్య వివరించి తాత్కాలికంగా పరిష్కరించారు. ఈ సమస్యని త్వరితగతిన కొత్త పైపులైన్ వేసి పూర్తి స్థాయిలో పరిష్కరిస్తామని సంబంధిత అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు పంచమి గణేష్, కేదార్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ బానిసితనాన్ని తగ్గించుకోవడం ముఖ్యం

## సామాజిక కార్యకర్త అనంతుల భూమయ్య

గొల్లపల్లి, ఆగస్ట్ 16,(ప్రజా జ్యోతి)

నేటి సమాజంలో సెల్ ఫోన్ వాడకం అనివార్యమైన జీవన భాగంగా మారింది. పెద్దలు, చిన్నపిల్లలు అందరూ సెల్ ఫోన్ బానిసలై ఉంటున్నారు. ఇది కేవలం సమాచార సాధనం కాకుండా, వినోదం, విద్య, వ్యాపార సంబంధాల కోసం ఉపయోగపడుతుండగా, అంతేకాదు దీర్ఘకాలంలో ఆరోగ్యానికి, మానసిక స్థితికి, కుటుంబ సంబంధాలకు తీవ్ర ప్రతికూల ప్రభావాలు చూపుతోంది. ఈ సమస్యలను గమనించిన గొల్లపెల్లి కి చెందిన సామాజిక కార్యకర్త అనంతుల భూమయ్య మాట్లాడుతూ, సెల్ ఫోన్ అడిక్షన్ తగ్గించుకోవడానికి కొన్ని అవగాహనా సూచనలు మా ప్రతినిధితో పంచుకున్నారు.

"మనం రోజుకు నాలుగైదు గంటలపాటు ఫోన్ వాడుతున్నాము. దీన్ని ఒక్కసారిగా మానడం కష్టం కాబట్టి, రోజురోజుకు కొద్దిగా సమయాన్ని తగ్గిస్తూ రెండు గంటల వరకు పరిమితం చేయాలి. చీటికిమాటికి ఫోన్ లేకుండా సమయం గడపడం, పిల్లలతో క్రీడలు, చదువులు, ఇంట్లో న్యాయమైన ఆటలు, మనకు ఇష్టమైన పనులు చేయడం వంటి మార్గాలు ఉపయోగకరంగా ఉంటాయి. మన మనసును కంట్రోల్ చేయగలిగితే, ఫోన్ అడిక్షన్ తగ్గించుకోవడం సాధ్యమే" అని తెలిపారు.

సెల్ ఫోన్ వాడకం వల్ల వచ్చే సమస్యల గురించి వివరించారు. స్క్రీన్ నుండి వచ్చే నీలి కాంతి మెలటోనిన్ హార్మోన్ విడుదలను ఆలస్యం చేస్తుంది. ఇది నిద్రకు అడ్డుపడుతూ, మన శరీర సైకిల్‌ను దెబ్బతీస్తుంది. పడుకునే ముందు ఫోన్ వాడకం, మెసేజులు, నోటిఫికేషన్లు చూడటం వలన మన మెదడు నిద్రకు సిద్ధమవ్వదు. ఫోన్ లో గేమ్‌లు, సోషల్




మీడియా, ఇంటర్నెట్ బ్రౌజింగ్ నిద్ర సమయాన్ని తగ్గిస్తూ, మానసిక ఉద్రేకం, ఒత్తిడిని పెంచుతాయి. బెడ్‌లో ఫోన్ వాడటం అలవాటు, నిద్రలో అంతరాయం, మెలుకువ, అలసటకు దారితీస్తుంది అని తెలిపారు

"సెల్ ఫోన్ వాడకమే కేవలం నిద్రకు కష్టం చేయడం కాక, శారీరక, మానసిక, భావోద్రేక పరంగా మనిషిని నిర్బలత, అలసట, ఆందోళనలతో ప్రభావితం చేస్తుంది. అందువలన ఫోన్ వాడకం బాధ్యతాయుతంగా ఉండాలి. స్క్రీన్ సమయాన్ని పరిమితం చేయడం, కుటుంబ, సామాజిక సంబంధాలను బలపరచడం, ఆరోగ్యకరమైన పరిమితులను ఏర్పరచుకోవడం అత్యవసరం" అని సూచించారు.

సెల్ ఫోన్ రేడియేషన్ వల్ల కంటి చూపు, మెడ,



నడుము సమస్యలు కూడా రావచ్చని వారు వివరించారు. రాత్రి డిమ్ లైట్ లేదా పూర్తిగా లైట్ లేకుండా ఫోన్ చూడటం కంటిచూపు దెబ్బతీయడమే కాక, స్లీప్ సైకిల్‌ను కూడా అస్థిరం చేస్తుంది. సరైన భంగిమలో కూర్చోకపోతే, మెడ, నడుము నొప్పులు, కంటి శ్రమ, తలనొప్పులు ఏర్పడతాయి. రేడియేషన్ ప్రభావాన్ని తగ్గించడానికి ఫోన్ వెనుక భాగంలో తులసి ఆకులు పెట్టడం ఒక సాధారణ పరిష్కారమని, రాందేవ్ బాబా పరిశీలనల ద్వారా నిర్ధారించబడిందని తెలిపారు

ఫోన్ వాడకం వల్ల వచ్చే శారీరక సమస్యల్లో మెడ, తల నొప్పులు, ఊబకాయం, వినికిడి లోపంబీ మానసిక సమస్యల్లో నిద్రలేమి, ఆందోళన, దిగులు, పిల్లల్లో మాట/భాషలో లోపాలు, ఏకాగ్రత లోపం, పని వాయిదాలు, అలసట వంటి సమస్యలు ఉంటాయని తెలిపారు. ఫోన్ వాడకాన్ని రోజుకు ఒకటి-రెండు గంటలకు పరిమితం చేయడం ద్వారా దీన్ని నివారించవచ్చని చెప్పారు.

"సెల్ ఫోన్ వాడకం వల్ల జీవితం, ఆరోగ్యం, మానసిక శాంతి ప్రతికూల ప్రభావితమవుతున్నాయి. మనం జాగ్రత్తగా, బాధ్యతగా వాడితేనే దీని అనర్థాలను నివారించవచ్చు. హోమియో వైద్య సలహాలతో శరీరంలో ఉన్న సమస్యలను, మనసులోని భయాలను తొలగించుకోవచ్చు. ఫోన్ పరిమితులను పాటించడం ద్వారా జీవితం పట్ల అవగాహన, ఆరోగ్యం పట్ల ప్రాధాన్యత పెరుగుతుంది" అని అన్నారు. ఈ సెల్ ఫోన్ వలన కలిగే అనర్థాలను సూచనలను పాటించినట్లు అయితే ప్రతి వయస్కుడికి, పిల్లలకు, యువతకు అనువైనవి అని సమయాన్ని నియంత్రించడం, ఫోన్ వాడకంలో శ్రద్ధ తీసుకోవడం, కుటుంబ మరియు సామాజిక సంబంధాలను బలపరచడం ద్వారా సమగ్ర ఆరోగ్యాన్ని, మానసిక శాంతిని పొందవచ్చని వారు విశేషంగా తెలిపారు.

# మత్స్య మత్స్యకారులు ఎవరు చేపల వేటకు వెళ్లకూడదు

జగిత్యాల టౌన్, ఆగష్టు 16,(ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లాలోని మత్స్య కారులు అందరికీ తెలియజేయునది ఏమనగా రానున్న 72 గంటలు అత్యధిక వర్షపాతం వచ్చి వరదలు వచ్చే సూచన ఉన్నందున మత్స్యకారులు ఎవరు కూడా చేపలు



పట్టుటకు గాని, వలలు ఇతరాత్ర వస్తువులు తీయడానికి గానీ చెరువులు, కుంటలు మరియు వాగులు, కెనాల్ లు, రిజర్వాయర్ లలోకి వెళ్లకూడదని తెలుపుచున్నాము.వేరే వారు సరదా కోసం వరదలు వాగులు దగ్గరకు వెళ్ళేవారిని ఆపండి.పొరపాటున ఎవరైనా వరదల్లో చిక్కుకుని ఉన్న వారిని కాపాడానికి మన మత్స్య కారులు బాధ్యతగా భావించి వారిని రక్షించ వలసిందిగా కోరుతున్నాము.జిల్లాలో ఎలాంటి వరదలు సంభవించిన మత్స్యకారులు రెస్క్యూ టీమ్ లో భాగం కావడానికి సిద్ధంగా ఉండాలని కోరుతున్నాము అని జగిత్యాల జిల్లా మత్స్యశాఖ అధికారి కుర్ణ సురేష్ బాబు తెలిపారు.

# భారీ వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అత్యవసర సహాయం కోసం 100 నంబర్‌కు కాల్ చేయండి: జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

ధర్మపురి,ఆగస్టు 16, (ప్రజాజ్యోతి)

జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు, స్థానిక పోలీస్ అధికారులు గోదావరి నది పరివాహక ప్రాంతాలు, చెరువులు, వాగులు, వంతెనలు, ప్రధాన రహదారులను సందర్శించి పరిస్థితిని సమీక్షించారు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వివిధ



శాఖలతో సమన్వయం చేసుకుంటూ ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నాము అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు ఎప్పటికప్పుడు సామాజిక మాధ్యమాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాము అని తెలిపారు.అలాగే వివిధ గ్రామాలకు అనుసంధానంగా ఉన్న కల్వర్టు, బ్రిడ్జిలు నీటిమునిగే ప్రమాదం ఉన్నందున, వరద నీటి ఉధృతిని అంచనా వేయకుండా నదులు, వాగులు, కాలువలు, కుంటలు దాటే ప్రయత్నం చేయకూడదు అన్నారు.వర్షాల కారణంగా ప్రజలు అనవసరంగా బయటకు వెళ్లకుండా, జాగ్రత్తలు పాటించాలని సూచించారు.అత్యవసర సహాయం కోసం ప్రజలు 100 నంబర్‌కు కాల్ చేయవచ్చు అని ఎస్పీ అన్నారు.

# అధ్యక్ష.. ఇంత అహంకారమా...

**- జాతీయ జెండాను అవమానపరిచిన మండల అధ్యక్షుడు**

హుజురాబాద్, ఆగస్టు 16, ప్రజా జ్యోతి :

అధ్యక్ష... నీకు ఇంత అహంకారమా... సాక్షాత్తు జాతీయ జెండాకు సెల్యూట్ చేయనంత బిజీగా ఉన్నావా... అంటూ హుజురాబాద్ ప్రజలు విమర్శలు చేస్తున్నారు. స్వతంత్ర దినోత్సవం సందర్భంగా




జాతీయ జెండా ఆవిష్కరణ సమయంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చుట్టుపక్కల ఉన్న నాయకులు, ప్రజాప్రతినిధులు సెల్యూట్ చేస్తుంటే ఆయన మాత్రం ఊరికనే ఉండడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జెండా ఆవిష్కరించిన అధ్యక్షుడే అవమానించడం పట్ల పలు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జాతీయ జెండాను అవమానపరిచిన సదరు నాయకుని పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# మాజీ ఎమ్మెల్యే గుజ్జుల మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవా లి

**కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గూడెం జనార్దన్ రెడ్డి**

కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి ఆగస్టు 16

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బీజేపీ పార్టీ జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మీర్జంపేట్ మాజీ ఎంపీటీసీ గూడెం



జనార్దన్ రెడ్డి అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ఆయన జన్మదిన వేడుకలను శనివారం రోజున ఘనంగా నిర్వహించారు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షురాలు కాసగోని నిర్మల ముల్కోజ్ వెంకటేశ్వర్లు చల్ల చంద్రమౌళి రామగిరి మహేందర్ కుశరాజు శంకరాచారి ముసుగు శివరామకృష్ణ యడ్ల నగేష్, బొమ్మకంటి ఆంజనేయులు మంద రాంరెడ్డి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ముడి తయారీ నుండి వినియోగదారుల వరకు ఫార్మసీ దుకాణ్ణ భద్రతా నియమాలు

- **మందులు, చట్టపరమైన బాధ్యతలు మరియు శిక్షలు**
- **ప్రతి మందుల దుకాణం లో పార్మసీస్ట్ విధులు నిర్వహించాలి**
- **పట్టా పొందిన వైద్యుల మందుల చిట్టి ఉంటే నే ఔషధాలు ఇవ్వాలి**

జగిత్యాల, ఆగస్ట్16, ప్రజా జ్యోతి:

ఫార్మసీ దుకాణాలు ప్రజా ఆరోగ్యం పరిరక్షణలో ముఖ్యమైన పాత్ర వహిస్తున్నాయి. ఏదైనా ఫార్మసీ సరైన నియమాలు, భద్రతా ప్రమాణాలు, చట్టపరమైన విధానాలు పాటించకపోతే ప్రజల ఆరోగ్యానికి తీవ్ర సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుంది. ముడి మందుల తయారీ, రవాణా, నిల్వ, విక్రయం మరియు వినియోగం ప్రతి దశలో కఠిన నియమాలు, భద్రతా చర్యలు పాటించడం తప్పనిసరి.

మందులు మంచి తయారీ పద్ధతుల ప్రకారం తయారు చేయాలి తయారీ సమయంలో పరిశుభ్రత, నాణ్యత నియంత్రణ, సరైన హ్యాండ్లింగ్, ప్యాకేజింగ్, లేబెలింగ్, బ్యాచ్ సంఖ్య, ముగింపు తేది వంటి వివరాలు తప్పనిసరిగా ఉండాలి. షెడ్యూల్ ఏచ్, ఏచ్1, ఎక్స్ మందులకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవడం చాలా అవసరం.

రవాణా సమయంలో మందులను ఉష్ణోగ్రత, తేమ, సూర్యరశ్మి నుంచి రక్షించడం అవసరం. షెడ్యూల్ ఏచ్, ఏచ్1, ఎక్స్ మందులు రవాణా సమయంలో ప్రత్యేక జాగ్రత్తలు అవసరం. వాహనం, ప్యాకేజింగ్ మరియు రవాణా రికార్డులుతప్పని సరిగా నిర్వహించాలిదుకాణంలో షెడ్యూల్ ఏచ్, ఏచ్1, ఎక్స్ మందులను పొడి ప్రదేశంలో, 20%-%25 డిగ్రీల ఉష్ణోగ్రతలో, సూర్యరశ్మి నుంచి రక్షణతో నిల్వ చేయాలి. ఎక్స్ షెడ్యూల్ మందులు ప్రత్యేకంగా 2%-%8 డిగ్రీల శీతలీకరణ గదిలో నిల్వ చేయాలి. నిల్వ సమయంలో నియమిత తనిఖీ తప్పనిసరి. కాలం ముగిసిన మందులు, ధ్వంసమైన ప్యాకేజింగ్ తొలగించాలి.

షెడ్యూల్ మందుల ఉదాహరణలు:
షెడ్యూల్ ఏచ్ %-%
యాంటీబయాటిక్స్, రక్తపోటు నియంత్రక మందులుబీ షెడ్యూల్ ఏచ్1 %-%
కొన్ని కఫ సిరపులు (కోడైన్ కలిగినవి)బీ షెడ్యూల్ ఎక్స్ %-% నార్కోటిక్స్, మానసిక ప్రభావం కలిగించే మందులు.

ఈ మందులను కేవలం వైద్యుని సూచన ఆధారంగా మాత్రమే విక్రయించాలి. వైద్యుని సూచన లేకుండా విక్రయించడం మందులు మరియు అందించు పదార్థాల చట్టం 1940 సెక్షన్లు 18, 23, 27 మరియు భారతీయ న్యాయసంహితా సెక్షన్లు 12, 15, 27 ప్రకారం జరిమానాలు మరియు జైలు శిక్షలకు దారితీస్తుంది.

ప్రతి షెడ్యూల్ మందు విక్రయం సమయంలో బిల్లు, బ్యాచ్ సంఖ్య, ముగింపు తేది, ఫార్మాసిస్టు సంతకం తప్పనిసరి. వినియోగదారులు మోతాదు, ఆహారం, భద్రతా సూచనలు ఖచ్చితంగా పాటించాలి దుకాణ సిబ్బంది పూర్తిగా శిక్షణ పొందిన వారే ఉండాలి ఫార్మసీ బాధ్యతల్లో వినియోగదారులకు మార్గనిర్దేశం, హెచ్చరిక లేబుల్స్, మందుల పరస్పర చర్యల జాగ్రత్తలు అత్యంత ముఖ్యమైనవి.

అదనంగా, ఫార్మసీ నిర్వాహకులు కేవలం చట్టపరమైన విధానాలు పాటించడం మాత్రమే కాకుండా, ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, సరైన లేబెలింగ్, నిల్వ సూచనలు అందించడం, మందుల దుష్ప్రభావాల హెచ్చరికలు తెలియజేయడం, సరైన మోతాదులో మందులు ఇవ్వడం వంటి పనులు కూడా చేయాలి.

వినియోగదారులు డాక్టర్ రాసిన మందుల చిట్టి ఆధారంగా మాత్రమే మందులు కొనుగోలు చేయడం, ముగింపు తేది పరిశీలించడం, మందుల పరస్పర ప్రభావాలను తెలుసుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలి.

చట్టపరంగా, షెడ్యూల్ ఏచ్, ఏచ్1, ఎక్స్ మందులను మందుల చిట్టి లేకుండా విక్రయించడం తీవ్ర ఉల్లంఘన. షెడ్యూల్ ఏచ్ లేదా ఏచ్1 మందులు విక్రయించిన దుకాణానికి కనీసం రూ.10,000 వరకు జరిమానా మరియు గరిష్టం రూ.2,00,000 వరకు జరిమానా విధించవచ్చు ఈ ఉల్లంఘనకు 3%-%7 సంవత్సరాల జైలు శిక్ష కూడా విధించబడుతుంది. షెడ్యూల్ ఎక్స్ మందులు అనధికారికంగా విక్రయిస్తే జరిమానా మరియు జైలు శిక్ష మరింత కఠినంగా ఉంటుంది, 5%-%7 సంవత్సరాల జైలు శిక్ష వర్తిస్తుంది.

చట్ట ఉల్లంఘనల కారణంగా లైసెన్స్ రద్దు, దుకాణ సీజ్, రిజిస్టర్లు, బిల్లింగ్ లో తప్పులు భారతీయ న్యాయసంహితా ప్రకారం తీసుకోవచ్చు.

దుకాణ భద్రత, చట్టపరమైన విధానాలు అమలులో మందుల పరిశీలకులు ప్రధాన బాధ్యత వహిస్తారు. దుకాణం తనిఖీ, బిల్లులు, రిజిస్టర్లు, నిల్వ పరిశీలనను పరిశీలకులు నిర్వహిస్తారు. పౌర పోలీస్ సిబ్బంది మందుల పరిశీలకులకు భద్రత కల్పించి, అనధికారిక విక్రయాలను నివారించడంలో సహకరిస్తారు. ప్రజా అవగాహన సంఘాలు వినియోగదారులకు అవగాహన, భద్రతా సూచనలు, శిక్షణ అందించడంలో కీలక పాత్ర వహిస్తాయి.

ముడి తయారీ నుండి వినియోగదారుల వరకు, ప్రతి దశలో షెడ్యూల్ ఏచ్, ఏచ్1, ఎక్స్ మందుల భద్రత, నిల్వ,మందుల చిట్టి, బిల్లు, సంతకం, రిజిస్టర్ నిర్వహణ అత్యంత కీలకం. అన్ని ఫార్మసీ దుకాణాలు మంచి తయారీ పద్ధతులు, మందులు మరియు అందించు పదార్థాల చట్టం 1940, భారతీయ న్యాయసంహితా ప్రకారం ఉంటే ప్రజా ఆరోగ్యం రక్షించడం, చట్టం పాటించడం సాధ్యమవుతుంది.

# దళితులకు బండి సంజయ్ క్షమాపణ చెప్పాలి

**- టి పి సి సి ఎస్సి డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్**

హుజురాబాద్, ఆగస్టు 16, ప్రజా జ్యోతి :

దళితులపై దాడి చేసిన మార్వాడిలకు మద్దతు పలుకుతున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ క్షమాపణ చెప్పాలని టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... హైదరాబాద్ నగరంలో దళితులపై మార్వాడీలు దాడి చేస్తే రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి ఒక్కరు ఖండిస్తుంటే వారికి మద్దతుగా కేంద్ర సహాయ మంత్రి మాట్లాడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. బాధ్యత గల పదవిలో ఉండి తెలంగాణ రాష్ట్ర ప్రజల పక్షాన పోరడాల్సిన మంత్రి కేవలం ఒక సామాజిక వర్గానికి వత్తాసు పలకడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు. ఇతర రాష్ట్రాల ప్రజలపై ఉన్న ప్రేమ తెలంగాణ ప్రాంతం నుండి కేంద్ర మంత్రిగా ఎన్నికైన బండి సంజయ్ కి ఈ ప్రాంత ప్రజలపై ఇంత వివక్ష చూపడం సరైనది కాదని ఆయన తెలిపారు. నిత్యం మతాలు, కులాల గురించి మాట్లాడే బండి సంజయ్ దళితులపై జరిగిన దాడిని సమర్థించడం పట్ల ఆయనకు దళితుల పట్ల ఎంత ద్వేషం ఉందో అర్థమవుతుందని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా బిజెపి పాలిత ప్రాంతాల్లో దాడులు చేస్తే బిజెపి నాయకులను అడ్డుకునే వారే లేరని ఒక నియంత ధోరణిలో పనిచేస్తున్న బిజెపి నాయకులకు తెలంగాణ ప్రజలు తగిన గుణపాఠం



చెప్తారని ఆయన అన్నారు. వెంటనే కేంద్ర సహాయ మంత్రి తెలంగాణ దళితులకు క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

# వర్షపు నీరు నిల్వకుండా చూడాలి...

**రానున్న 2 రోజులు అప్రమత్తంగా ఉండాఖలి...**
**కలెక్టర్ పమేలా సత్పతి**
**నగరంలో పలు ప్రాంతాలు పరిశీలన**

కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 16,(ప్రజాజ్యోతి)

భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఇబ్బంది పడకుండా రోడ్లపై, ఖాళీ స్థలాల వద్ద వర్షపు నీరు నిలవకుండా చర్యలు తీసుకోవాలని, భారీ వర్షాల సూచన నేపథ్యంలో రానున్న రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పమేలా



సత్పతి.. అధికారులను ఆదేశించారు.

వరద నీరు నిలిచే అవకాశం ఉన్న జిల్లాకేంద్రంలోని కట్టరాంపూర్ పరిధిలోని గౌతమినగర్, అలుగునూర్ చౌరస్తాలను శనివారం నగరపాలిక కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, డీఆర్ఎఫ్(డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) సిబ్బందితో కలిసి పరిశీలించారు.గౌతమినగర్ లో డ్రైనేజీ లేక రోడ్డుపై, ఖాళీ స్థలాల్లో వరద చేరుతుంది. దీంతో భూముల యజమానులు అభ్యంతరం తెలుపగా.. ప్రజలకు , వాహనదారులకు ఇబ్బంది లేకుండా వరద వెళ్లేలా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు.

వర్షాల వేళ నిత్యం అప్రమత్తంగా ఉంటూ.. నాలాలు శుభ్రం చేసి రోడ్లపై చెత్తాచెదారం లేకుండా చూడాలని పేర్కొన్నారు. మునిసిపల్, రెవిన్యూ, పోలీస్, ఆర్ అండ్ బి, విద్యుత్, పంచాయతీరాజ్ ఇరిగేషన్ శాఖ అధికారులు రానున్న రెండు రోజుల్లో మరింత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. సమన్వయంతో వర్షాల వల్ల ఎదురయ్యే సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.

వారి వెంట మున్సిపల్ డీఈ వెంకటేశ్వర్లు, టౌన్ ప్లానింగ్ ఏసీపీ శ్రీధర్, డీఆర్ఎఫ్ సిబ్బంది రెవెన్యూ అధికారులు తదితరులు ఉన్నారు.

# భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండండి

**బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి**

సుల్తానాబాద్ ఆగస్టు 16 (ప్రజా జ్యోతి)

భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలని పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి అన్నారు ఇటీవల కురిసిన వర్షానికి మూడు రోజులుగా వర్ష నమోదు ఉన్నదని వాతావరణ శాఖ హెచ్చరికతో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు వ్యవసాయ పనుల నిమిత్తం కరెంటు బావి వద్ద జాగ్రత్త వహించాలని అలాగే శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో ఉండడం ప్రమాదకరమని మరో చోటులో ఉండాలని తెలిపారు పిల్లలు వృద్ధులు మహిళలు లోతట్టు ప్రాంతాల్లోకి వెళ్లకూడదని జాగ్రత్తలు తీసుకోవాలని తెలియజేశారు

## వాలీబాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన కల్లూరు క్రీడాకారులు

కల్లూరు ఆగస్టు 16 ప్రజా జ్యోతి

స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల కల్లూరు విద్యార్థిని విద్యార్థులు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొనటానికి ఎంపిక కావడం జరిగింది. జిల్లా స్థాయి పోటీలు స్థానిక సర్దార్ పటేల్ స్టేడియం ఖమ్మం నందు



15.08.25.నిర్వహించి రాష్ట్ర జట్టును ప్రకటించడం జరిగినది. రాష్ట్ర జట్టులో 8 మందికి స్థానం కల్పించినారు అందులో ముగ్గురు కల్లూరు కు చెందిన పి .అనూష .బి నాగేశ్వరి. ఎస్ ఉమాలత. బాలికల విభాగము నందు. బాలుర విభాగము నందు కోటా రామ్ ముత్యాలు ఎంపిక కావడం జరిగినది. వేరు ఈనెల 18 19 తారీకుల్లో హైదరాబాద్ ఇబ్రహీంపట్నం నందు జరుగు జాతీయ స్థాయి ఎంపికలు పాల్గొంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్లూరు మండల విద్యాశాఖ అధికారిని పత్తిపాటి నివేదిత. వ్యాయామ దర్శికుడు బోడా భీమా .వ్యాయామ ఉపాధ్యాయుడు పసుపులేటి వీరరాఘవయ్య. పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తోటి విద్యార్థిని విద్యార్థులు అభినందించి ఆశీర్వదించటం జరిగినది.

## లబ్ధిదారుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి ఆగస్టు16(ప్రజా జ్యోతి).

పార్టీతో పనిలేదు, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించే విధంగా తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని, సత్తుపల్లి శాసన సభ్యురాలు, డాక్టర్ మట్టా రాగమయి



దయానంద్ అన్నారు. శనివారం లబ్దిదారుని ఇంటి ముందు వెళ్లి సంక్షేమ పథకాలు అందించారు. పట్టణంలోని 5,17, జవహర్ నగర్,ఎన్టీఆర్ కాలనీ,బైపాస్ రోడ్,మసీదు రోడ్డు, కిన్లే ఫ్యాక్టరీ కాలనీలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారుని ఇంటి వద్దకే వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు. మండలంలోని రుద్రాక్షపల్లి, తాళమడ,పాకలగూడెం గ్రామాలలోకి వెళ్లి నేరుగా లబ్ధిదారుల వద్దకు వెళ్లి ఎలా ఉన్నారు,ఉచిత కరెంటు వస్తుందా, కాలనీ ఇల్లు వచ్చిందా, ఎంతవరకు నిర్మాణం జరిగింది,అని పలకరిస్తూ వాళ్ల చెక్కులను అందించి వాళ్లతోటి సరదాగా గడిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలు ఇష్టపూర్తిగా,మంచి మెజారిటీ ఇచ్చి గెలిపించుకున్నారు కాబట్టి వారి ఇంటి ఆడబిడ్డగా వారి యోగక్షేమాలు చూసే బాధ్యత నాపై ఉందని, నియోజకవర్గంలోని ఏ ఒక్కరికి లోటు రానివ్వనని, నియోజకవర్గ ప్రజలందరికీ అండగా ఉంటానని, అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు అందించటమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే పేదల పార్టీ, నిరుపేదల అభివృద్ధి చెందటమే ముఖ్యమని తెలియజేశారు. ఒక ఎమ్మెల్యే ఇంటికి రావడం పట్ల కుటుంబ సభ్యులు అందరూ ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శివవేణు, గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, చల్లగుండ్ల కృష్ణయ్య, కమల్ పాషా,మానుకోట ప్రసాద్, మట్టా చెన్నారావు,తోట సుజలా రాణి, యూనిస్, గఫార్, గోళ్ళమూడి మధు, ఒగ్గు భూపతిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## మున్నేరు వరద ప్రభావిత ప్రాంతాలను సందర్శించిన మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని మున్నేరు వాగు వరద ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో,మున్సిపల్ కమిషనర్ వరద ప్రభావిత ప్రాంతాలను






సందర్శించి పరిస్థితిని ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ ప్రజల భద్రత కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వరద ముంపు ప్రాంతాల్లో నీటి మట్టం పెరుగుతున్న దృష్ట్యా అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు, అవసరమైన సహాయక చర్యలు చేపట్టేందుకు సంబంధిత విభాగాలు సిద్ధంగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు.మున్సిపల్ కంట్రోల్ రూమ్‌ను 24 గంటలు ప్రజల సేవలో ఉంచి,ఎలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వెంటనే స్పందించేలా ఏర్పాట్లు చేయబడ్డాయి. పౌరులు అప్రమత్తంగా ఉండాలని,అనవసరంగా ముంపు ప్రాంతాల్లో తిరగవద్దని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.అంతేకాకుండా, అధికారులు ఫీల్డ్‌లోనే ఉండి, వరద ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలకు తాగునీరు,విద్యుత్, వైద్య సదుపాయాలు,ఆహారం వంటి అవసరమైన సౌకర్యాలను అందుబాటులో ఉంచాలని సూచించారు.ఖమ్మం ప్రజల భద్రత మా ప్రధాన లక్ష్యం అని, ప్రతి ఒక్కరి సహకారంతో ఈ పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొంటామని కమిషనర్ పేర్కొన్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

### లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన నాయకులు

బోనకల్,ఆగస్టు 16,(ప్రజాజ్యోతి):

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని



గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తినేని తిరుపతయ్య అన్నారు. మండలంలోని నారాయణపురం గ్రామానికి చెందిన లబ్ధిదారులకు శనివారం ఆయన నివాసం వద్ద గ్రామ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.దుడ్డు గంగోత్రి 23వేలు,కొత్త బ్రహ్మరావు 17వేల ఐదువందలు,కోట రమేష్ 12వేలు ఐదువందలు,పొన్నం సరస్వతి 60వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు వైద్య ఖర్చుల కోసం మంజూరయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్‌స్థాయిలో వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ పథకం అమలు చేస్తున్నారని దీనిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,అందుకు కృషి చేసిన పైడిపల్లి కిషోర్ కుమార్,మండల అధ్యక్షులు గాలి దుర్గారావు,ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు,కరివేద సుధాకర్,సూర్యదేవర సుధాకర్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కాకాని హనుమంతరావు,బండి పవన్,కోట యువరాజు కోట శ్రీనివాసరావు,కోట శరాబంది,కుంటముక్కల ప్రభాకర్,కరివేద హరి,కరివేద శ్రీనువాసరావు,కోట చిరంజీవి,పొన్నం రామారావు,అంచ భాస్కరరావు, నరసింశెట్టి నరేష్,కుంటముక్కల వెంకటేశ్వరరావు,చింతల రాధాకృష్ణ,కొంగల ప్రభాకర్,కరివేద వెంకటేశ్వరరావు,బోయపాటి చిన్న బుల్లి ఉన్నారు.

## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు పరిశీలించిన ఎమ్మెల్యే... రాగమయి.

సత్తుపల్లి ఆగస్టు16(ప్రజా జ్యోతి).

నియోజకవర్గ ప్రజలకు సంక్షేమ





పథకాలు అందించడం, అవి అమల్లో ఉన్నాయో లేదో పరిశీలించటం గొప్పతనం అని, లబ్ధిదారుల ఇండ్లకు నేరుగా వెళ్లి నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను స్వయంగా సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ శనివారం పరిశీలించారు. మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న, ఇంటి పనులను స్వయంగా పరిశీలించి బిల్లులు పడుతున్నాయా, లేదా ఎవరైనా లంచం అడుగుతున్నారా,వంటివి ఎంక్వయిరీ చేసి లబ్ధిదారులతోటి మాట మంతి నడిపారు. గ్రామంలోని మన్మధరావు, గిరి అనే వ్యక్తుల కు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడంపై,వారు అత్యంత నిరుపేదలు కావడంతో నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులందరికీ సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు వారి ఆధ్వర్యంలో రాష్ట్ర పరిపాలన సంక్షేమలను అందిస్తూ,ప్రజాపాలన సాగుతుందని ఆనందం వ్యక్తం చేశారు. గత 10 సంవత్సరాల నుంచి ఇండ్లు మంజూరు గాక,నిరుపేదలు ఎంతో ఇబ్బంది పడ్డారని, కాంగ్రెస్ ప్రభుత్వంను, ఇష్ట పూర్తిగా ఎక్కువ మెజారిటీ ఇచ్చి గెలిపించుకున్నందుకు నిరుపేదలను అభివృద్ధి చేయటం ప్రధాన కర్తవ్యం అని అన్నారు. రెండవ, మూడవ విడతలలో మిగిలిన అందరికీ ఇందిరమ్మ ఇల్లు లభిస్తుందని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు గ్రామాల్లో పండుగ వాతావరణాన్ని చూపిస్తుందని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీ పాలన పేద ప్రజలకు అందని ద్రాక్షాల ఉందని, వారి పథకాలు కొంతమందికే లబ్ధి చేకూరుతుందని, అదే కాంగ్రెస్ పాలన అయితే ఇంటింటికి అందించే ఉచిత విద్యుత్ భారతదేశంలోనే తెలంగాణ రాష్ట్రం రోల్ మోడల్ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, గాదె చెన్నారావు, చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు ఉన్నారు.

# ఘనంగా వాజ్ పేయి వర్ధంతి కార్యక్రమం

చర్ల, ఆగష్టు 16:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో శనివారం భారత రత్న అవార్డు గ్రహీత, గౌరవనీయులు దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పేయి వర్ధంతి మండల సీనియర్ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో 70 వ బూత్ గణేశ్ నగర్ లో జరిగాయి.తొలుత చర్ల మండల బిజెపి నాయకులు వాజ్ పేయి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనం గా నివాళ్లు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ అటల్ బీహారి వాజ్ పేయి మంచి వక్త,మంచి కవి , భావుకుడు,మేధో సంపన్నుడు అని,రాజనీతిలో అపర చాణక్యుడని ప్రధానిగా దేశానికి సమర్థమంతమైన నాయకత్వం అందించిన ధీశాలి అని, అవసరం అయితే ప్రతిపక్షంలో కూర్చుంటాం కానీ అధికారం కోసం దిగజారం అని ఒక్క ఓటుతేడా తో ప్రభుత్వాన్ని కోల్పోయి తిరిగి ప్రజా తీర్పు కోరిన ఆదర్శ నాయకుడని పార్టీ లకు అతీతంగా నేటి రాజకీయ నాయకులు వాజ్ పేయిని ఆదర్శం గా తీసుకోవాలని అన్నారు.ప్రపంచ దేశాల ఆంక్షల బెదిరింపులు లెక్క చేయకుండా




ప్రోక్రాన్ లో అణుపరీక్షలు నిర్వహించిన ధైర్య వంతుడు అని కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు దేశం నలుమూలల స్వర్ణ చతుర్భుజ్ జాతీయ రహదారుల రూపకర్త అని గ్రామాలను ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా దేశం లోని అన్ని గ్రామాలను రహదారులు నిర్మించి పట్టణాలకు అనుసంధానం చేసిన మహనీయుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమం లో భారతీయ జనతా ఓబీసీ జిల్లా అధ్యక్షులు బిట్రగుంట క్రాంతి కుమార్ ,సీనియర్ నాయకులు సాధం లొకనాధం,ముత్తారం రతయ్య, బత్తుల వెంకటేశ్వరరావు, పగడాల శ్రీధర రావు , మాజీ ప్రధాన కార్యదర్శులు పుగాకు పూర్ణ చందు,అలెం సమ్మయ్య,,చిడెం గోపి,ఓబీసి జిల్లా కార్యదర్శి గుమ్మల వేణు కుమార్, ఓబీసీ మండల అధ్యక్షుడు కొండేటి చంద్ర శేఖర్,చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారాం ఏచూరి73వ జయంతి

చర్ల, ఆగష్టు 16:(ప్రజా జ్యోతి ):

చర్ల మండలంలో శనివారం బి ఎస్ రామయ్య భవన్ లో సిపిఎం జాతీయ నాయకులు, మాజీ ఎంపీ సీతారాం ఏచూరి 73వ జయంతి సభ మచ్చ రామారావు అధ్యక్షతన జరిగింది, ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు, మండల ఇన్చార్జి రేపాకుల శ్రీనివాస్ లు ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెల్ల దొరల పాలన పోవాలని,మన దేశాన్ని మనమే పరిపాలించాలని,దేశ సంపద ప్రజలందరికీ అందాలని జరిగిన స్వాతంత్ర్యోద్యమంలో అనేక మంది అమరులయ్యారని అన్నారు, కానీ నేడు నల్ల దొరల పాలన లో దేశ సంపద దోచుకుంటున్నారని, ఈ దోపిడీ పాలన వల్ల పేదలు మరింత నిరుపేదలుగా మారుతున్నారని అన్నారు, సీతారాం ఏచూరి సంపన్న కుటుంబంలో జన్మించినా, జీవితాంతం పేద ప్రజల కోసం, దోపిడీ లేని సమాజం కోసం కృషి చేశారన్నారు, ప్రపంచంలోనే అత్యంత మేధావిగా, రాజకీయ కోవిదుడుగా ప్రజలందరి మన్ననలు పొందిన నాయకుడన్నారు, కార్పోరేట్, మతతత్వ ప్రభుత్వం నేడు దేశంలో పాలన సాగిస్తోందని ,ఈ



ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశంలో నిరుద్యోగం, పేదరికం విపరీతంగా పెరిగిపోయిందని విమర్శించారు, బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నాలు ముమ్మరం చేసిందని , రాష్ట్రాల హక్కులను హరిస్తోందని అన్నారు, ఈ విధానాలకు వ్యతిరేకంగా సీతారాం ఏచూరి దేశంలో ఉన్న బిజెపియేతర పక్షాలను మేధావులను ఐక్యం చేసి పెద్ద ఎత్తున పోరాటాలు చేశారని తెలిపారు.ఈ ఐక్య పోరాటాలు మరింత ఉధృతం చేయడమమే నేడు ప్రజలముందున్న కర్తవ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మచ్చ రామారావు,మండల కమిటీ సభ్యులు పి.సమ్మక్క,బందెల చంటి,పామర్ బాలాజీ, నవీన్,వరదల వరలక్ష్మి,షారోని, శ్యామల కాంతయ్య,మల్లారపు నర్సింహారావు,ఇరప నాగమ్మ,మడప ఇందు,సోడి మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ద్రోణవల్లి కుటుంబానికి తుమ్మల యుగంధర్ పరామర్శ.

సత్తుపల్లి ఆగస్టు16(ప్రజా జ్యోతి).

పట్టణంలోని సిద్ధారం రోడ్డు లో గల పాలవాడలో ద్రోణవల్లి రఘు వారి మాతృమూర్తి అన్నపూర్ణమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి



చెందినారు. మరణ వార్త తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వారి తనయుడు తుమ్మల యుగంధర్ వారి స్వగృహానికి వెళ్లి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి,నివాళి అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని,కుటుంబ సభ్యులకు సంతాపం, సానుభూతి వ్యక్తం చేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో మిస్ట్ కళాశాల అధినేత చలసాని సాంబశివరావు,టోపీ శ్రీను, హనుమంతరావు తదితరులు ఉన్నారు.

## ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

సత్తుపల్లి ఆగస్టు16(ప్రజా జ్యోతి)



. శ్రీకృష్ణుడు పుట్టినరోజు కృష్ణాష్టమి పండుగను వాడవాడలా ఘనంగా నిర్వహించారు. కృష్ణాష్టమి సందర్భంగా గ్రామాలు, పట్టణాలు లోని వాడల్లో ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు. తల్లిదండ్రులు చిన్నారులకు కృష్ణుడు,గోపిక వేషధారణలతో అలంకరించి కృష్ణాష్టమి పర్వదినాన్ని అత్యంత శోభాయ మానంగా నిర్వహించారు. దేవాలయాలను పువ్వులతో అలంకరించి,ప్రత్యేక పూజలు చేశారు.నాయనమ్మలు, అమ్మమ్మలు,తాతయ్యలు మనుమలు, మనుమరాళ్లకు కృష్ణుడు, గోపిక అలంకరణలో చూసి వారితో ఫోటోలు దిగి ఆనందోత్సవాల్లో మునిగి తేలారు.

## సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పినపాక, ఆగష్టు 16(ప్రజాజ్యోతి):



పినపాక మండలం ఈ బయ్యారం యాదవ కాలనీలో గల సంతాన వేణుగోపాల స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మహిళలు అధిక సంఖ్యలో హాజరై భక్తిశ్రద్ధలతో పూజలు ఘనంగా నిర్వహించారు.ఆలయంలో ప్రత్యేక పూజలతో పాటు , శ్రీకృష్ణుడి డోలారోహణ వేడుకలు భజన సంకీర్తన మధ్య జరుపుకున్నారు. ఆలయ అర్చకులు, అంబడిపూడి ప్రసాద్ శర్మ, వెంకటేశ్వరరావు ల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

పినపాక, ఆగష్టు 16(ప్రజాజ్యోతి):

పినపాక మండల పరిధిలో గల ఐలాపురం(ఎల్చిరెడ్డిపల్లి) బాలికల





గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు వీర కుమారి ,ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే వేడుక నిర్వహించారు. విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉల్లాసంగా పాల్గొన్నారు. గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారు. విద్యార్థులు ఆటపాటలతో ఆహ్లాదంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు

## అమరులను యాదిచేసుకుని హక్కుల కోసం పోరాటాలు చేస్తాం

ఆలేరు, ఆగస్టు 16(ప్రజా జ్యోతి):
అమరుల పోరాటాలను యాది చేసుకొని, హక్కుల కోసం పోరాటాలు చేస్తామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు దూపాటి వెంకటేష్, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యులు మొరిగాడి చంద్రశేఖర్ లు అన్నారు. శనివారం



ఆలేరు ని గౌడ సంఘం ఆవరణలో కల్లు గీత కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో అమరుల యాదిలో గీతన్నల చైతన్య సభ జరిగింది. ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన సూదగాని ఎట్టయ్య, మొరిగాడి యాదగిరి, బండి బాలరాజులు చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు దూపటి వెంకటేష్, మాజీ రాష్ట్ర కమిటీ సభ్యుడు మోరిగాడి చంద్రశేఖర్ లు మాట్లాడుతూ అమరుల స్ఫూర్తితో గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటం కొనసాగిస్తామన్నారు. ప్రమాదాల్లో మృతి చెందిన 710 మంది గీత కార్మికులకు రావలసిన రూ.12 కోట్లు ఇప్పటికీ ప్రభుత్వం ఇవ్వలేదు. వెంటనే నిధులు కేటాయించాలి అన్నారు. గీత కార్మికులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ పెన్షన్‌ను ఐదు వేలకు పెంచాలి, కాటమయ్య రక్షణ కవచాలు అందించాలని, ప్రతి కార్మికుడికి మోపెడ్ వాహనాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి, కార్యదర్శి మిట్ట శంకరయ్య, సూదగాని సత్యరాజయ్య, నల్లమాస తులసయ్య, బొమ్మకంటి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వ్యక్తులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

### ఎఫ్ఆర్‌వో తేజస్విని

పినపాక, ఆగస్టు 16(ప్రజాజ్యోతి):
తునికి చెట్లను నరికి ఇతర రాష్ట్రాలకు అక్రమ రవాణా చేసే అంతర్ రాష్ట్ర ముఠా పినపాక మండలానికి వచ్చినట్లుగా సమాచారం ఉందని,ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని తెలియజేశారు. శనివారం ఆమె



మాట్లాడుతూ పినపాక ,మణుగూరు మండలాల ఫారెస్ట్ రేంజ్ పరిధిలో గల ప్రజలు నూతన వ్యక్తులు కనిపిస్తే వెంటనే మీ సమీపంలో గల అటవీ శాఖ అధికారులకు తెలియజేయాలని కోరారు. తునికి చెట్లను నరికి ఇతర రాష్ట్రాలకు రవాణా చేస్తున్నారని అంతర్రాష్ట్ర ముఠా పై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని ఆమె తెలిపారు. అనంతరం ఆమె పలు వలస ఆదివాసి గ్రామాల్లో సిబ్బందితో కలిసి పర్యటించారు. వారికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో అంగరంగ వైభవంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

పరిగి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :
శ్రీకృష్ణ అష్టమి కార్యక్రమాన్ని దీప ప్రజ్వలనతో వార్ల అంజనేయులు (






భాజాపా సీనియర్ నాయకులు) రాతి కింది వెంకట్ రాములు, వికారాబాద్ జిల్లా కార్యదర్శి ( శ్రీ సరస్వతి విద్యాపీఠం ) పాఠశాల ప్రధానాచార్యులు కె మల్లేష్ ప్రారంభించారు. అనంతరం వారు పిల్లలందరితో శ్రీకృష్ణాష్టకం ఆలపించడం జరిగింది. వార్ల ఆంజనేయులు ముఖ్యఅతిథి విచ్చేసి కృష్ణాష్టమి సందర్భంగా వారి అమూల్యమైన సందేశం ఇవ్వడం జరిగినది. మన నిత్యజవితంలో, ధర్మం, సత్యం, నిజాయితీ, సత్ప్రవర్తనతో జీవించాలి అని విద్యార్థులకు వారు తెలియజేశారు. రాతి కింది వెంకట్ రాములు చిన్ని కృష్ణుని అందచందాల గురించి వివరించారు. చేత వెన్న ముద్ద పద్యంతో శ్రీకృష్ణుని యొక్క స్నేహితుడు అయినా కుచేలుని గురించి ఎంతో ముద్దుగా వివరించారు. సమాజంలో మనమందరం స్నేహభావంతో కలిసిమెలసి మెలగాలని వివరించాడు. బాలికలు గోపికల వేషధారణలో, బాలురు శ్రీకృష్ణుని వేషధారణలో ఎంతో అందంగా చూడముచ్చటగా అలరించారు. 5 వ, 6వ, 7వ తరగతి విద్యార్థినిలు కోలాట నృత్యాలతో ఆకట్టుకున్నారు. చిన్నికృష్ణులు ఉట్టి కార్యక్రమంలో పాల్గొని సంతోషంతో కూడిన ఉల్లాసంతో ఉట్టిని కొట్టారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 250 మంది తల్లిదండ్రులు పాల్గొని వారి పిల్లలతో కలిసి ఆనందంగా శ్రీకృష్ణ జన్మాష్టమిలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# బహుముఖ ప్రజ్ఞాశాలి: మాజీ మేయర్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్

### ఘనంగా కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 132వ జయంతి

పరిగి, ఆగస్టు 16 (ప్రజాజ్యోతి) :
పరిగి మున్సిపల్ తెలంగాణ రాష్ట్ర ముదిరాజ్ మహాసభ పరిగి మున్సిపల్



కమిటీ ఆధ్వర్యంలో రచయిత జర్నలిస్టు హైదరాబాద్ మాజీ మేయర్ కొరివి కృష్ణ స్వామి ముదిరాజ్ 132వ జయంతి కార్యక్రమాన్ని పరిగి మున్సిపాలిటీ సంఘం అధ్యక్షులు దోమ శ్రీశైలం ముదిరాజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణస్వామి ముదిరాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ముదిరాజ్ నాయకులు, రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్ మాట్లాడుతూ కృష్ణస్వామి ముదిరాజ్ బహుముఖ ప్రజ్ఞశాలి, రచయిత, జర్నలిస్ట్, విద్యావేత్త అలాగే హైదరాబాద్ పై ఒక కళాఖండంగా నిలిచిన 'పిక్టోరియల్ ఆఫ్ హైదరాబాద్' రచయిత అని, అలాగే కొంతకాలం పాటు ఆయన అప్పటి ప్రధానమంత్రి మహారాజ్ కృష్ణ ప్రసాద్ కు ప్రైవేట్ కార్యదర్శిగా పనిచేశారు అని తెలిపారు. కొర్వి కృష్ణ స్వామి 'డెక్కన్ స్టార్' అనే ఇంగ్లీష్ వారపత్రిక తోపాటు 'మసావత్' అనే ఉర్దూ వారపత్రికకు సంపాదకుడిగా పనిచేశారని అన్నారు. ఆయన "న్యూ ఎరా" కు కూడా సంపాదకుడిగా పనిచేశారు, సియాసత్, రాయత్, రహ్నుమా-ఎ-డెక్కన్, ఎమ్రోజ్ వంటి అనేక ఉర్దూ దినపత్రికలలో కాలమ్స్ రాశారని, క్రిష్ణ స్వామి ముదిరాజ్ 25 సంవత్సరాలు కౌన్సిలర్ అలాగే మేయర్‌గా ఉన్న సమయంలోనే హైదరాబాద్ కోసం ఒక మాస్టర్ ప్లాన్‌ను ఖరారు చేశారని తెలిపారు. హైదరాబాద్ మేయర్‌గా ఆయన అప్పటి ప్రధాన మంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూను కలిశారని, యుగోస్లేవియా అధ్యక్షుడు మార్షల్ టిటోకు పౌర స్వాగతం పలికారని తెలిపారు. కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ హైదరాబాద్ లో మాన్యువల్ రిక్షా లాగడం వ్యవస్థను తొలగించడానికి సైకిల్ రిక్షాలను ప్రోత్సహించడానికి బాధ్యత వహించారని తెలియజేశారు. కొర్వి కృష్ణ ముదిరాజ్ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌తో సామాజిక సంక్షేమం గురించి క్రమం తప్పకుండా అభిప్రాయాలను పంచుకున్నారని, కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ 1922లో నిజాం రాజ్య ముదిరాజ్ మహాసభను స్థాపించారని తెలిపారు. తరువాతి 40 సంవత్సరాలు మహాసభకు అధ్యక్షుడి వుండి ముదిరాజ్ సమాజానికి, నగరంలోని ఇతర బలహీన వర్గాలకు విద్యారంగంలో ఎంతో సేవ చేశారర అని అన్నారు. కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ ముదిరాజ్ సంఘం ఏర్పాటు మాత్రమే కాకుండా ఇతర కుల సంఘాల ఏర్పాటు కూడా కృషి చేయడం జరిగిందని, మహిళా



అక్షరాస్యతను ప్రోత్సహించడానికి ఆయన అనేక గ్రంథాలయాలను ఏర్పాటు చేశారు అని, హిందీ కన్యా పాఠశాలను స్థాపించారని తెలిపారు. కొర్వి కృష్ణ స్వామి ముదిరాజ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని, హైదరాబాదులో ఒక యూనివర్సిటీకి కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్ పేరు పెట్టాలనికి ప్రస్తుత ప్రభుత్వం ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా జీవో నంబర్ 15ను అమలు చేసి ముదిరాజులను బిసి-డి నుంచి బీసీ-ఏ లో చేర్చాలని ముదిరాజ్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిగి మున్సిపల్ మాజీ చైర్మన్ ముకుంద అశోక్ కుమార్, సంఘం నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు దోమ రామచంద్రయ్య ముదిరాజ్, నియోజకవర్గ కార్యదర్శి డి. కృష్ణయ్య ముదిరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శి డి. మాణిక్యం ముదిరాజ్, రాష్ట్ర కార్యదర్శి ముకుంద నాగేశ్వర్ ముదిరాజ్, పరిగి నియోజకవర్గం యువత అధ్యక్షులు పర్షమోని బాబు ముదిరాజ్, సంఘం నాయకులు జనార్ధన్ ముదిరాజ్, మహిపాల్ ముదిరాజ్, కృష్ణా ముదిరాజ్, బందయ్య ముదిరాజ్, డి. ప్రవీణ్ ముదిరాజ్, ఆనంద్ ముదిరాజ్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సిసిఐ సిమెంట్ కంపెనీని రక్షించాల్సిందే

### -రూ 70 కోట్ల నిధులతో ఆధునికరించాలి -సిసిఐ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్
### -భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివుడిని కలిసిన కార్మికులు

తాండూర్ ఆగస్టు 16 ప్రజాజ్యోతి:
తాండూరు సిసిఐ సిమెంట్ కర్మాగారాన్ని రక్షించాలని తాండూరు సిసిఐ సిమెంట్ కర్మకారంలో పనిచేస్తున్న కార్మిక సంఘం నాయకులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం శాసనసభ్యులు కూనమినేని సాంబశివరావును కలిసి వినతి పత్రం సమర్పించారు. శనివారం రోజు తాండూరు పట్టణంలోని సమద్ ఫంక్షన్ హాల్లో సిపిఐ పార్టీ జిల్లా మహాసభలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. విషయం తెలుసుకున్న కంపెనీ కార్మికులు తాండూర్ లో జరిగిన సమావేశంలో కొత్తగూడెం శాసనసభ్యులు సాంబశివరావుకు వినతి పత్రం సమర్పించి పలు అంశాలను వినతి పత్రం ద్వారా వివరించారు. వికారాబాద్ జిల్లా, తాండూరు మండలం, కరణ్ కోట్ గ్రామంలో సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, కంపెనీ 1982 సంవత్సరంలో స్థాపించబడిందని చెప్పారు. 1987 సంవత్సరంలో వాణిజ్య ఉత్పత్తిని కూడ ప్రారంభించిందని ఎమ్మెల్యేకు వివరించారు.అప్పట్లో (సీసీఐ) తాండూర్ ఫ్యాక్టరీ ఆసియా ఖండంలోనే సాంకేతిక పరిజ్ఞానాలలో రూపొందించబడిందని చెప్పారు. ప్రస్తుతం అది 44 సంవత్సరాల కాలం పాటు కొనసాగిందని చెప్పారు. ప్రస్తుతం దేశంలోనే ఓల్డ్ టెక్నాలజీస్ సిమెంట్ ఫ్యాక్టరీగా మారిందన్నారు. కంపెనీలో పనిచేస్తున్న కార్మిక ఉద్యోగుల పదవీ విరమణ కారణంగా రోజు రోజుకు కార్మికులు తగ్గిపోతూ వస్తున్నారని చెప్పారు. 100 శాతం మేరకు బొగ్గు ఖర్చు,విద్యుత్ ఖర్చు, పాత టెక్నాలజీకీ కారణంగా సిమెంట్ ఉత్పత్తి ఖర్చు కూడ



బాగా పెరుగుతోందన్నారు. పని చేసే యంత్రాలు కూడా పాత టెక్నాలజీకి అనుకూలంగా ఉన్నాయని వాటిని మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.
ఈ ప్రాంతంలో నెలకొల్పిన ప్రైవేట్ సిమెంట్ కంపెనీలలో 1) అదానీ సిమెంట్స్ ఫ్యాక్టరీ (పెన్నా సిమెంట్స్), 2) అల్ట్రా టెక్ సిమెంట్ ఫ్యాక్టరీ (ఇండియా సిమెంట్స్), 3) కల్బురిగి సిమెంట్ ఫ్యాక్టరీ ప్రైవేట్ లిమిటెడ్, (వికాట్ సాగర్, భారతి), 4) చెట్టినాడ్ సిమెంట్ ఫ్యాక్టరీ, కొత్త టెక్నాలజీతో కొనసాగడంతో సిమెంటు ఉత్పత్తి కూడా బాగా పెరిగింది అన్నారు. కొత్త టెక్నాలజీ ని ఉపయోగించి ఆధునికరించడం కోసం రూ 70 కోట్ల మేరకు నిధులు అవసరం ఉంటుందని గుర్తు చేశారు. ముఖ్యంగా ప్యాకింగ్ ప్లాంట్, సిమెంట్ మిల్లు, బొగ్గు మిల్లు,నిల్వ కోసం క్లింకర్ సిలో ఆధునికీకరణ కోసం సీసీఐ కంపెనీ నిధిలో ఉన్న మొత్తం రూ.70 కోట్ల మేరకు నిధులు మంజూరు చేసి ఆమోదం తెలుపాలని సిమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) తాండూర్ ఉద్యోగుల సంఘం తరపున డిమాండ్ చేస్తున్నట్లు చెప్పారు. కొత్తగూడెం ఎమ్మెల్యేను కలిసిన వారిలో సిసిఐ కంపెనీ ఎంప్లాయిస్ యూనియన్ జనరల్ సెక్రటరీ బాల్ శంకర్,వర్కింగ్ ప్రెజిడెంట్ వంశీ కృష్ణ,ఆర్గనైజషన్ సెక్రటరీ సురేష్ రెడ్డి, రవి కిరణ్ పలువురు కార్మిక సంఘం నాయకులు కరణ్ కోట్ మాజీ ఎంపీటీసీ రాజ్ కుమార్, దస్తప్ప,తహేర్, వెంకటేష్,రాజు ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# మేడిగడ్డను కూల్చే కుట్రలు

మొదటిపేజీ తరువాయి..

కారణాలపై అన్వేషణ జరగాలి కదా?మొత్తం వ్యవహారంపై సీబీఐ లేదా స్వతంత్ర దర్యాప్తు సంస్థతో విచారణ జరపాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారని బీఆర్ఎస్ సీనియర్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కుట్ర వెనుక కాంగ్రెస్, బీజేపీ ఉన్నాయని ఆర్ఎస్పీ ఆరోపించారు. తెంగాణ భవన్‌లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోవడం పట్ల సంచలన ఆధారాలను ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బయటపెట్టారు. 2023వ సంవత్సరం అక్టోబర్ 21వ తేదీన సాయంత్రం 6:20 గంటలకు, మేడిగడ్డ పిల్లర్ల వద్ద భారీ శబ్ధాలు వచ్చాయని మేడిగడ్డ అసిస్టెంట్ ఇంజనీర్ రవికాంత్ పేర్కొన్నారు. ఈ మేరకు 2023 సంవత్సరం అక్టోబర్ 22వ తేదీన మహదేవ్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ ఫిర్యాదు చేశారు. ఇంతవరకు ఆ ఎఫ్ఐఆర్ పట్ల చర్యలు ఎందుకు తీసుకోలేదని ఆర్ఎస్పీ నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టును పేల్చే కుట్ర చేశారు. ప్రాజెక్టు పిల్లర్‌కు పగుళ్లు రావు.. క్రస్ట్ గేట్లకు వస్తే రావొచ్చేమో. ఇంటి నిర్మాణానికి సంబంధించిన పిల్లర్లకు కూడా పగుళ్లు రావు.. ఉష్ణోగ్రత తేడాతో గోడలకు పగుళ్లు వస్తాయి కానీ కాళేశ్వరం ప్రాజెక్టులోని ఒక్కటే 20వ నెంబర్ పిల్లర్‌కి క్రాక్ వచ్చిందంటే, కచ్చితంగా బ్లాస్ట్ జరిగిందనే అనుమానాలు ఉన్నాయని ఆర్ఎస్పీ అనుమానం వ్యక్తం చేశారు. అసలు ఏమాత్రం వరద లేని సమయంలో మేడిగడ్డ బ్యారేజీ ఎలా కుంగిపోయింది.. అది కూడా ఒక్క పిల్లరే ఎలా కుంగిపోతుంది. 2022లో రికార్డు స్థాయిలో వరదలు వచ్చినా మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ళ బ్యారేజీలు తట్టు-కున్నాయి. మేడిగడ్డలో ఒక్క పిల్లర్ మాత్రమే ఎందుకు కుంగిపోయింది. కిషన్ రెడ్డి లేఖ రాయగానే ఎన్‌డీఎస్‌ఏ వచ్చింది. ఉత్తరాఖండ్‌లో మొత్తం డ్యామ్ కొట్టు-కునిపోతే ఎందుకు ఎన్డీఎస్ఏ అక్కడికు వెళ్ళలేదు. మేడిగడ్డ వద్ద పేలుళ్ల శబ్దాలపై ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడటంలేదు. మహదేవ్‌పూర్ పోలీసులు వెంటనే విచారణ చేసి ఉండాలి. అసాంఘిక శక్తులు రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఇంకా ఎవరైనా అనేది తేల్చాలి. ఈ ముగ్గురి మొబైల్ ఫోన్స్ డేటా చెక్ చేస్తే వెంటనే దొరికేవాళ్ళు . భూపాలపల్లి పోలీసులు అప్పుడు వెంటనే పిల్లర్ల శాంపిల్స్, భూమి శాంపిల్, అక్కడ ఉండే మీటర్ రీడింగ్స్, సిస్మిక్ డేటా, కాల్ డీ-టె-యిల్స్ తీసుకొని ఉండాల్సింది అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూచించారు. పిల్లర్లకు ఎక్కడా క్రాక్ రాదని ఇంజనీరింగ్ నిపుణులు చెప్తున్నారు. దీని వెనుక రేవంత్ రెడ్డి, బండి సంజయ్, కిషన్ రెడ్డి ఉన్నారా లేదా అనేది సిట్ ఏర్పాటు- చేసి తేల్చాలి. అసలు అక్కడ చిన్నస్థాయిలో ఏమైనా భూకంపాలు వచ్చాయా లేదా అనేది తేల్చాలి. పేలుళ్ల కోణంలో ఎందుకు విచారణ జరగలేదు. పేలుళ్లపై ఇప్పటివరకు ఎవరి స్టేట్‌మెంట్ రికార్డు చేయలేదు అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గుర్తు చేశారు.

# అలాస్కా వేదికగా అగ్రదేశాల భేటీ

మొదటిపేజీ తరువాయి..

యావత్ ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. ఇద్దరు నేతల వాగ్ధాటి దృష్ట్యా ఈ భేటీ వాడీవేడిగా సాగుతుందని అంతా భావించారు. కానీ, అందుకు భిన్నంగా ట్రంప్-పుతిన్ చాలా ఆత్మీయంగా కన్పించారు. ఈ సందర్భంగా అమెరికా అధ్యక్షుడి 'పవర్ ప్లే' చూసి పుతిన్ ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యారు. అలాస్కాలోని జాయింట్ బేస్ ఎల్మెండార్ఫ్-రిచర్డ్‌సన్ సైనిక స్థావరానికి తొలుత ట్రంప్ చేరుకున్నారు. కాసేపటి తర్వాత పుతిన్ అక్కడకు విచ్చేశారు. రష్యా అధ్యక్షుడికి ట్రంప్ ఆత్మీయంగా స్వాగతం పలికారు. షేక్‌హ్యాండ్ ఇచ్చి చిరునవ్వుతో పలకరించారు. ఈ సందర్భంగా ట్రంప్ తమ సైనిక సామర్థ్యాన్ని ప్రదర్శించడం చర్చ నీయాంశంగా మారింది. వీరిద్దరూ అక్కడ ఏర్పాటు- చేసిన పోడియం వద్దకు వెళుతుండగా.. వారి పైనుంచి బీ-2 బాంబర్లు, పలు రకాల ఫైటర్ జెట్లు- ప్రయాణించాయి. వాటిని చూసి పుతిన్ ఆశ్చర్యపోయారు. ఇక, వీరు ప్రయాణిస్తున్న కాన్వాయ్ వెళ్లే మార్గంలోనూ యుద్ధ విమానాలు వరుసగా పార్క్ చేసి ఉన్నాయి. ఇటీ-వల ఇరాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం సందర్భంగా టెహ్రాన్ అణు స్థావరాలను ధ్వంసం చేసేందుకు అమెరికా ఈ బీ-2 బాంబర్లను వాడిన సంగతి తెలిసిందే. తమ సైనిక సామర్థ్యాలను పరోక్షంగా పుతిన్‌కు చెప్పేందుకే ట్రంప్ ఈ మిలిటరీ విన్యాసాలు చేయించి ఉంటారని తెలుస్తోంది. రష్యా కూడా అణ్వాయుధ సామర్థం కలిగిన దేశమే..! వీరి భేటీ- సందర్భంగా మరో ఆసక్తికర ఘటన చోటు-చేసుకుంది. సాధారణంగా పుతిన్ ఎక్కడకు వెళ్లినా తన సొంత వాహనాలను తీసుకెళ్తుంటారు. అలాస్కాకు కూడా మాస్కో నంబర్‌ప్లేట్ ఉన్న వాహనశ్రేణి చేరుకుంది. అయితే, అందులో కాకుండా.. ట్రంప్‌తో కలిసి అమెరికా అధ్యక్షుడి 'బీస్ట్' వాహనంలో పుతిన్ ప్రయాణించడం ఆశ్చర్యపర్చింది. ఈ రైడ్ ముందస్తు ప్రణాళికలో భాగమో కాదో తెలియనప్పటికీ.. వీరిద్దరూ బీస్ట్‌లో వెనుక సీట్లో కూర్చుని సమావేశ వేదిక వద్దకు వెళ్లారు. 10 నిమిషాల ఈ ప్రయాణంలో ట్రంప్ మాట్లాడుతుండగా పుతిన్ నవ్వుతూ కన్పించారు.

## పాక్ వరద మృతులు 321కి చేరిక

మొదటిపేజీ తరువాయి..

నిర్వహణ విభాగం పేర్కొంది. ఖైబర్‌పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లోని లోయర్ దిర్, బజౌర్, అబోటాబాద్, జబ్రారీతో సహా పలు ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో భారీ విధ్వంసం చోటు-చేసుకుంది. వరదల కారణంగా పదుల సంఖ్యలో భవనాలు, పాఠశాలలు దెబ్బతిన్నాయి. పలు వంతెనలు కూడా కొట్టు-కుపోయాయి. అనేక రహదారులు జలదిగ్బంధమయ్యాయి. వరదల్లో అనేక మంది గల్లంతైనట్లు- అధికారులు వెల్లడించారు. వీరికోసం ముమ్మర గాలింపు చేపట్టారు. శిథిలాల కింద చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు దాదాపు 2వేల మందితో ఆపరేషన్ కొనసాగుతున్నట్లు- అధికారులు వెల్లడించారు. మరోవైపు పాక్‌లోని మరిన్ని ప్రాంతాలకు భారీ వర్ష ముప్పు ఉన్నట్లు- స్థానిక వాతావరణ విభాగం హెచ్చరికలు జారీ చేసింది.



## రేవంత్ తీరుతో నిర్మాణరంగం కుదేలు

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్ క్రియేట్ చేసిందే కేసీఆర్, కేటీ-ఆర్ అని తెలిపారు. నిర్మాణరంగానికి ముఖ్యమంత్రి నమ్మకం కల్పించలేకపోయారని పేర్కొన్నారు. బాధ్యత లేని వ్యక్తి ముఖ్యమంత్రి కుర్చీలో కూర్చుంటే ఎలా ఉంటు-ందో చూస్తున్నామని విమర్శించారు. ఈ మేరకు సీఎం రేవంత్ సర్కార్‌పై ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గోల్కొండలో, క్రెడాయక్ కార్యక్రమంలో సీఎం రేవంత్ సొల్లు పురాణం చెప్పారని విమర్శించారు. రేవంత్ రెడ్డికి విషం ఎక్కువ.. విషయం తక్కువ.. అని ఎద్దేవా చేశారు. మధ్యతరగతి వాడినని చెప్పకునే రేవంత్ రెడ్డి.. తన బూట్లు-, బెల్ట్, టీ- షర్టులు ఎంత విలువనో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇతర వ్యాపారాల మీద ఉన్న యావ రేవంత్‌కు ఇంగ్లీష్ నేర్చుకోవటంలో లేదన్నారు. కుక్కతోక వంకర మాదిరి రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పోలీసులను వాడుకుని రేవంత్.. బీఆర్ఎస్ నేతలను హింసిస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డికి విజన్ లేదు.. విజ్ఞం లేదని శ్రవణ్ ఆరోపించారు. ఎంత సేపు కేసీఆర్‌ను తిట్టడం, చంద్రబాబును పొగడటం తప్ప ఆయనకు ఏదీ చేత కాదని విమర్శించారు. హైదరాబాద్ అనేది రెవెన్యూ ఇంజిన్ అని పేర్కొన్నారు. నిర్మాణ రంగం బాగుంటేనే అన్నీ బాగుంటాయని సూచించారు. కేసీఆర్, కేటీ-ఆర్‌ల చొరవతో హైదరాబాద్ పెట్టు-బడులకు గమ్యస్థానంగా మారిందన్నారు.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria
Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967